Vol. VIII 15th July, 1986.
(Tuesday)
No. 2 24 Ashadh, 1908 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | .. 13 |
| Short Notice Questions and Answers. | .. 33 |
| Unstarred Questions and Answers. | .. 39 |
| Condolence Motion : | |
| re : Demise of Sri Daggupati Chowdary, former member of A. P. Legislative Assembly. | .. 81 |
| Announcement : | |
| re : Panel of Chairmen. | .. 81 |
| Matters Under Rule 304 : | |
| re : Non-starting of Srisailam Left Canal Works. | .. 81 |
| re : Arrest and remand of Sri P. Ramaiah, M.L.A. | .. 88 |
| Calling Attention to Matters of Urgent Public Importance : | |
| re : Victimisation of Teachers who participated in the strike in March, 1986. | .. 97 |
| re : Scare of AIDS (Acquired Immuno Deficiency Syndrome) disease in the State. | .. 103 |
| Papers laid on the Table. | .. 109 |
| Papers placed on the Table. | .. 110 |
| Business of the House. | .. 110 |

[Contd. on 3rd Cover.

Printed by the Director of Printing, Government of Andhra Pradesh at Legislative Assembly Press, Hyderabad.
1986.

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Panel of Chairmen : | .. Sri G. Butchiah Chowdary. |
| | .. Sri C. Ananda Rao. |
| | .. Sri K. Yerran Naidu. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Sri P. Ramachandra Reddy. |
| | .. Sri R. Ravindranath Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries : | .. 1. Sri A.V.G. Krishna Murthy. |
| | .. 2. Sri C. Venkatesan. |
| | .. 3. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries : | .. 1. Sri P. Satyanarayana Sastry. |
| | .. 2. Sri P.V.K.L.N.V. Raghavasarma. |
| | .. 3. Sri V.V. Subrahmanyam. |
| | .. 4. Sri K. R. Gopal. |
| | .. 5. Sri T. Muralidhara Rao. |
| | .. 6. Sri V. V. Bhaskara Rao. |
| | .. 7. Sri S. Suryanarayana Murthy. |
| | .. 8. Sri B. K. Rama Rao. |
| | .. 9. Smt. G. Sumitra Bai. |
| | .. 10. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

## CONTENTS—(Contd.)


PAGES

Statement by the Chief Minister :

re : Report of the Pay Revision Commissioner, 1986. .. 110

Government Bills :

Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986. (Introduced). .. 111

Andhra Pradesh Labour Welfare Fund Bill, 1986. (Introduced). .. 112

Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 (L. A. Bill No. 6 of 1986). —Passed. .. 112

Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1986. —Consideration continued. .. 132

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Second Day of the fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 15th July, 1986

The House met at Half-past Eight of the Clock

( Mr. Speaker in The Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### AMENDMENT TO LAND CEILINGS ACT

11—

*4273-Q—Sarvasri N. Raghava Reddy (Nakrekal), P. Ramaiah (Nidumolu), A. Laxminarayana (Miryalaguda) and P. Venkatapathy (Sattenapalli):—Will the Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal to amend the land Ceilings Act to plug the loopholes; and

(b) if so, the time by which it is likely to be introduced?

రెవిన్యూ శాఖ మంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి):—

(ఎ), (బి) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, అసలు ముఖ్యమంత్రిగారు చెబితే ఎక్కువ ప్రయోజనం వుంటుంది. అది ఏమో పరిశీలనలో వుందని చెప్పారు. 1983 నుండి పదేపదే యీ మాటనే వింటున్నాము. ఎప్పుడు అడిగినా పరిశీలన అంటున్నారు. ఆ పరిశీలన ఎంతకాలము సాగుతుంది? అది పరిశీలనయేనా, యింకేమైనా చేస్తారా? పరిశీలన గాకుండా దానిని ఆచరణలోకి తీసుకురావడానికి ఎంతకాలము పడుతుంది?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—వీలైనంత తొందరగా ఒక నిర్ణయానికి వస్తాము.

శ్రీ పి. వెంకటపతి :—38 సంవత్సరాలనుండి వీలైనంత త్వరగా, పరిశీలన చేయడం అనే పదాలు కొనసాగుతున్నాయి. కనీసం మూడు ఏండ్లనుండి అయినా ఆ పదాల స్థానంలో కొత్త పదాలు వస్తాయనుకున్నాము. కానీ పాత పదాలే వుండిపోతున్నట్లు తేలిపోయింది మరొక విషయం. ఈ ప్రశ్న వేసిన గౌరవసభ్యులు పాటూరి రామయ్యగారు యీ ప్రశ్న అడిగితే జైలుకు వెళ్లారు. ప్రస్తుతం జైలులో వున్నారు అందువల్ల భూసంస్కరణలు చేయాలన్నవారందరినీ జైలులో పుంచాలనేది ప్రభుత్వ నిర్ణయమా లేకపోతే చెప్పే మాటలకు ఆచరణకు ఏమైనా సంబంధం వుందా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రశ్న వేసిన వారందరిని జైలుకు పంపి చే అలవాటు యీ ప్రభుత్వానికి లేదు.

శ్రీ పి. వెంకటపతి :—వేసినవారు ప్రస్తుతం జైలులో వున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—వేరే కారణములో జైలులో వుండవచ్చు. ప్రశ్న వేశారు గాబట్టి అని జైలుకు పంపించే అలవాటు మాకు లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల) :—ప్రధానమైనటువంటి ఆర్థిక సంస్కరణలకు సంబంధించినటువంటి భూసంస్కరణల విషయములో ముఖ్యమంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వంయొక్క విధానం యిదిఅంటూ పదేపదే యీ శాసనసభలో కూడ చట్టాన్ని సవరించి అమలుపరస్తాం. భూమిని బడుగువర్గాలకు, పేదవర్గాలకు పంచుతాము అని చెప్పారుగదా. ఇప్పుడే కాదు, 1978 నుండి వింటున్నాము సంస్కరణలు చేస్తామని. కేబినెటులో కూడ ఒకసారి కాదు అనేక పర్యాయాలు డ్రాఫ్ట్ బిల్లు వచ్చింది ఎందుకో మళ్ళీ వాపసు పోతుంది. అప్పటి ప్రభుత్వం అంటే కాంగ్రెస్ ప్రభుత్వము తెలుగు దేశము ప్రభుత్వము కేబినెటులో కూడ ఒకసారి బిల్లు వచ్చి చర్చించి అమలు పరుస్తామని, ప్రకటిస్తామని టేబులుమీద పెడుతామని చెప్పి వెనక్కుపోతున్నారు. అంటే సహజంగానే భూస్వామ్య వర్గాల వత్తిడికి లొంగి దున్నేవాడికే భూమి యిచ్చే సిద్ధాంతానికి తిలోదకాలు యిచ్చే పద్ధతిలో యీ ప్రభుత్వం కూడ దిగజారిపోతుందని చెప్పడానికి తార్కాణం కాదా? ఈనాడు భూమిని ఆక్రమించినవారిని అరెస్టుచేసి జైళ్ళకు పంపించడం లేదా? అందుకని సమాధానం వారు యిచ్చినా ముఖ్యమంత్రిగారు యిచ్చినా సమిష్టి బాధ్యతతో యిస్తున్నారు. కాబట్టి స్పష్టంగా ప్రకటించాలి. ఏమంటే — యీ భూసంస్కరణల చట్టాన్ని సుప్రీంకోర్టు జడ్జిమెంటు వెలుతురులో

సంపూర్ణంగా సవరించి అమలుపరుస్తామని మీరు చేసిన వాగ్దానానికి ఉల్లంఘన కాదా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సుప్రీంకోర్టు జడ్జిమెంటుకు పరిశీలనలో వుండే ప్రతిపాదనలకు సంబంధం లేదు. సుప్రీంకోర్టు 5-3-82 నాడు ఆత్రవుద్దీన్ కేసులో 'పెండ్' అనే పదానికి డిఫినేషన్ యిచ్చింది. యాక్టుకు అనుగుణంగా యిచ్చింది. ఏమని అంటే – ఓనర్ షిప్ వుండేవారికి పొసెషనులో వుండేవారికి యిద్దరికి కలపాలనే వుద్దేశము యాక్టు ననుసరించి వచ్చింది. కాని సుప్రీంకోర్టు భిన్నంగా యివ్వలేదు. ప్రతిపాదనలు వేరు. పరిశీలనలో వుండే ప్రతిపాదనలకు సుప్రీంకోర్టు జడ్జిమెంటుకు సంబంధం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—మంత్రిగారు జవాబు చెబుతూ సుప్రీంకోర్టు జడ్జిమెంటు యాక్టుకు అనుగుణంగా వుందంటున్నారు. హైకోర్టు యిచ్చిన దానిని సుప్రీంకోర్టు కొట్టివేసింది. దానికి సవరణలు తెస్తామని మంత్రి వర్గం చెప్పింది. 85 బడ్జెటు సమావేశాలలో చెప్పారు, 86 బడ్జెటు సమావేశాలలో పరిశీలిస్తామని చెప్పారు. గౌరవ సభ్యులు పాటూరి రామయ్యగారు అరెస్టు అయిన సందర్భం కూడ – యిది మిగులు భూమి, ప్రభుత్వ రికార్డ్సు ప్రకారము పంచడానికి వీలుందని ఆయన కోర్టుకు వెళ్ళి ఆర్డర్సు తెచ్చుకొని యిది మిగులు భూమి పంచడానికి అనుకూలంగా వుందని కృష్ణారావు వాలెంతో చూపించిన నేరానికి ఆయనను అరెస్టు చేశారు. మంత్రిగారు ప్రశ్న వేసిన నేరానికి అరెస్టు చేయలేదన్నారు. కాని అరెస్టు జరిగింది మిగులు భూమి వుందని చూపించిన కారణానికి. అనేకచోట్ల మిగులు భూమి వుందని ప్రభుత్వం ప్రకటించింది. కాని స్వాధీనం చేసుకోకుండా యీనాటికి భూస్వాముల స్వాధీనములో వుంచడం అంటే ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించే పరిస్థితి వుందా లేదా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అరెస్టుఅయితే చట్టాన్ని ధిక్కరిస్తే అరెస్టు అవుతారుగాని ప్రశ్నలు వేస్తే అరెస్టుకారు. కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. వెట్ అనే పదానికి డిఫినేషన్ యిచ్చేదానిలో-చట్టంలో ఏముందంటే, ఈ చట్టం పుట్టకముందు అంతకుముందు, ఆరు ఫస్లీల యియర్సులో నాలుగు ఫస్లీయియర్సులో రెండు కార్లు పండించుకుంటే డబుల్ క్రాప్ వెట్ ల్యాండుగా పొందుపర్చడం జరిగింది. కాని కోర్టు ఏమిచెప్పింది అంటే వెట్ అనే క్లాసిఫికేషన్ జరిగివుంటే తప్ప లేకపోతే డబుల్ క్రాప్ వెట్ ల్యాండుగా క్లాసిఫై చేయడానికి వీలులేదని. దానిని ఏ విధంగా సవరించాలనేది యిప్పుడు ప్రభుత్వ పరిశీలనలో వుంది. రెండవది, 24-1-71 తరువాత చట్టం అమలులోకి వచ్చేలోపల జరిగినటువంటి ట్రాన్జాక్షనుకు బర్డన్ ఆఫ్ ప్రూఫ్ మనం ల్యాండ్ ఓనర్సుమీద పెడితే కోర్టు అడ్మినిస్ట్రేషను మీద పెట్టింది. దానిని ఏవిధంగా సమస్థించాలనేది కూడ ప్రభుత్వ ఆలోచనలో వుంది. ఇక రీ ఓపెనింగు ఆఫ్ కేసెస్. ఎవరైతే యిగ్నొరెన్సులో గాని లేకపోతే కావాలని గాని ఈ చట్టాన్ని తప్పించుకోవాలని ప్రయత్నించి రాంగ్ డిక్లరేషన్సు యిచ్చివుంటే ఆ కేసెస్ రీ ఓపెన్ చేయాలనేదికూడ ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇక చెట్లు వుంటే ఆ చెట్లకు కాంపన్సేషను యివ్వాలిగాని చెట్లను కొట్టుకు

పోనీయకుండా చేయాలనే ప్రతిపాదన కూడ ప్రభుత్వ పరిశీలనలో వుంది ఎప్పుడైతే కోర్టువల్లగాని, యితర ట్రిబ్యునల్స్ వల్లగాని బెనిఫిషరీస్‌కు యిచ్చింది తిరిగి ల్యాండు ఓనర్సుకు యిచ్చే సందర్భములో బెనిఫిషరీస్ ఉబ్బంది పడుతారు గాబట్టి—మార్కెటు వ్యాల్యూ ల్యాండు ఓనర్సుకు యిచ్చి ఆ బెనిఫిషరీస్‌కు ఆ భూమి సంక్రమించేట్లు చేయాలనే ప్రతిపాదన కూడ ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ యం. గోపాలకృష్ణ (కాకినాడ): – ఈ చట్టం సవరణ గురించి కేంద్ర ప్రభుత్వం యీ మధ్యన రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమైనా సూచనలు యిచ్చిందా? అందులో ముఖ్యమైనది–1978 నుండ మేజర్ సన్స్‌ను కూడ ఫ్యామిలీ యూనిట్‌లో కలపాలని తరువాత యీ యూనిట్ హోల్డింగును తగ్గించాలని సూచనలిచ్చినట్లు తెలుస్తున్నది. ఆ సూచనలను ప్రభుత్వం అంగీకరిస్తున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—మేజర్ సన్సుకు సంబంధించి జలగం వెంగలరావుగారు ముఖ్యమంత్రిగా వుండగా 4 (ఎ) సు యినర్టుచేసి మేజర్ సన్స్‌కు కూడ తండ్రితో సమానంగా సెల్ఫ్ ఎక్వయిర్డు ప్రాపర్టీలో గాని యాన్సెస్ట్రల్ ప్రాపర్టీలో గాని ఒక యూనిట్ దాకా ఎంతవరకు వస్తుందో అంతవరకు వచ్చేట్లు ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి):—ల్యాండు సీలింగు యాక్టుకు ఫ్యాటల్ జడ్జిమెంటు అగ్రిమెంటు ఆఫ్ సేల్—అగ్రిమెంటు ఆఫ్ సేల్‌ను హైకోర్టు కన్ఫర్మ్ చేస్తే సుప్రీంకోర్టు సెట్ ఎసైడ్ చేసిందని నా యిన్ఫర్మేషను. అగ్రిమెంటు ఆఫ్ సేల్ ఒప్పుకోబడదని లెజిస్లేషను చేయడానికి ఏదైనా ప్రతిపాదన వుందా? రెండవ, బినామీ ట్రాన్సాక్షన్స్ చాలా వున్నవి. ఈ సభలో చాలా మంది అపోజిషన్ లీడర్సు రేజ్ చేశారు. వాటిని యిన్వెస్టిగేట్ చేసి క్యాన్సిల్ చేయడానికి యిందులో ఏదైనా క్లాజును యిన్కార్పొరేట్ చేస్తున్నారా? ఈ రెండింటికి స్పెసిఫిక్‌గా చెప్పండి. ప్రత్యేకంగా అగ్రిమెంటు ఆఫ్ సేల్ విషయం మీరు ఏమి చేస్తున్నారు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—నేను అదే మనవి చేశాను. 24–1–71 తరువాత యీ చట్టం పుట్టే లోపల జరిగినటువంటి ట్రాన్సాక్షన్సు కొన్ని వున్నవి. కనుపు కుంటుమ పేరుతో గాని లేకపోతే ఓరల్ సేల్ లేకపోతే అగ్రిమెంటు ఆఫ్ సేల్ గాని లేకపోతే బినామీ ట్రాన్సాక్షన్సు గాని కొన్ని జరిగినవి. వాటి గురించి బర్డన్ అవ్ ప్రూవ్ అడ్మినిస్ట్రేషను మీద పెట్టింది హైకోర్టు. సుప్రీం కోర్టుకు పోయినారో లేదో తెలియదు. తరువాత యిప్పుడు ప్రభుత్వం ఆలోచించేది ఏమంటే—యీ ట్రాన్సాక్షన్స్ అన్ని కూడా ఈ ల్యాండు ఓనరు పేరుతో కలిపితే బాగుంటుందనే పరిశీలన యీ ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

8-40 a. m. శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట్) — గౌరవనీయులైన సభ్యులు 10, 11 రకాల సూచనలు ఇందులో ఉన్నటువంటి లొసుగులు సవరించడానికి చేసారు. అయినా ఇంకాకొన్ని సూచనలు ఉన్నాయి. చాలా లోపాలతో ఈ యాక్టు అమలు

జరిగింది. అందుచేత అసలు జరిగినటువంటి తిరుచెన్నులు పరిశీలించడానికి, సరైన సూచనలు చేయడానికి ఒక హౌస్ కమిటీని వేస్తారా? వేసి 3 మాసాలలో రిపోర్టు ఇచ్చేట్లు చూస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అవినీతి అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉంటే హౌస్ కమిటీ వేస్తారు కాని సూచనలు చేయడానికి హౌస్ కమిటీని వేయమనడం సహజసం కాదు. బిల్లు ప్రతిపాదించేప్పుడు సెలక్టు కమిటీకి పంపించండని అంటే బాగుంటుంది కాని ప్రతీదానికి హౌస్ కమిటీలు వేయమనడం మంచి పద్ధతి కాదు.

Construction of Bridges by Multi National Companies

12—

*5034-Q.—Sri V. Narayana Rao (Sirpur) :—Will the Minister for Roads and Buildings be pleased to state :

(a) whether it is a fact that some multi-national companies have agreed to construct bridges on big rivers ;

(b) if so, the places where they will be constructed ;

(c) the names of the multi-national companies ; and

(d) the expenditure involved in the construction of the said bridges ?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :—(ఎ) లేదండి.

(బి), (సి), (డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ వి. నారాయణరావు :—మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ ప్రశ్నకు తావు లేదని చెప్పారు. మన రాష్ట్రంలో పెద్ద నదులు చాలా ఉన్నాయి. ఆ నదులపై వంతెనలు కట్టాలి. వాటిని మన రాష్ట్ర ప్రభుత్వం కట్టగలిగే పరిస్థితిలో ఉందా ? లేకపోతే మున్ముందు బహుళ జాతీయ కంపెనీలకు వాటిని ఇవ్వడానికి ఆలోచిస్తున్నారా ?

శ్రీ కె. జానారెడ్డి :—నా జవాబులో స్పష్టంగా చెప్పాను. కొన్ని బహుళ జాతీయ కంపెనీలు పెద్ద నదుల మీద వంతెనలు నిర్మించడానికి అంగీకరించిన మాట నిజమేనా అని అడిగారు. దానికి లేదని చెప్పాను. ఎక్కడెక్కడ ఆ వంతెనలు నిర్మిస్తారు ? ఆ కంపెనీల పేర్లు తెలియజేస్తారా అంటే దానికి తావు లేదని చెప్పాను. ఇప్పుడు కట్టబోతున్న ఒక బ్రిడ్జి గురించి, కట్టబోయే నాలుగు బ్రిడ్జీల గురించి గౌరవనీయులైన సభ్యులు అడగాలనుకొంటే వేరొక ప్రశ్న అడగాలి. వారు అడిగిన ప్రశ్నకు జవాబు అంతవరకే.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :-సభ్యులు అడిగినప్పుడు వారికి ఆ విషయం తోచి వుండకపోవచ్చును. బహుళ జాతీయ కంపెనీలు కాకపోయినా జాతీయ కంపెనీలు అయినా ముందుకు వచ్చాయా ? ఇంకొక

ప్రశ్న అడిగి సమాధానానికి కొంత డబ్బు ఖర్చు చేసేదానికన్నా ఇప్పుడు సమాధానం చెప్పడం మంచిది. ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రిగారు తూర్పు గోదావరి జిల్లా మలికిపురంలో మాట్లాడుతూ వశిష్ట నది మీద వంతెన కట్టడానికి సుముఖతను వెల్లడించారు. సంతోషం. దాని విషయం గురించి మంత్రిగారు ఏమీ చెప్పడం లేదు ?

శ్రీ కె. జానారెడ్డి :— వేసిన ప్రశ్నకు నేను సమాధానం చెప్పాను అధ్యక్షులవారు అంగీకరిస్తే గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— ఆంధ్ర ప్రదేశ్‌లో యింతవరకు ఇచ్చిన బ్రిడ్జీలు — ఏఏ కంపెనీలకు ఇచ్చారో చెబుతారా ?

శ్రీ కె. జానారెడ్డి :— ఒక సంవత్సరంగా 5 బ్రిడ్జిల గురించి పరిశీలన జరుగుతున్నది. వశిష్ట, గౌతమి, నాగావళి మొదలైనవి. ఇండియాలో ఉన్నటువంటి కంపెనీలను పిలిచాము, 23 కంపెనీలవారు అప్లయి చేశారు. వారిని సమావేశపరచడానికి మేము పిలిస్తే వారిలో 12 మంది వస్తామని చెప్పి 9 మంది మాత్రమే వచ్చారు. ఆ 9 మందితో రెండుసార్లు డిస్కస్ చేసాము. వారు అనేక విషయాలు చెప్పారు. ఆ విషయాల గురించి అసెంబ్లీలో గౌరవ సభ్యులకు లోగడ చెప్పాను, గ్యారంటీ ఇవ్వాలని, 10 నుంచి 20 శాతం వరకు ఇంట్రెస్టు ఇవ్వాలని కనస్ట్రక్షనులో ఆలస్యం జరిగితే ఎస్కలేషను రేట్సు ఉండాలనే కొన్ని విషయాలు చెప్పారు. వాటిలో కొన్ని ఒప్పుకోనడం జరిగింది. కొన్ని ప్రభుత్వం ముందు ఉన్నాయి. అందులో వాడపల్లి దగ్గర కట్టబోయే బ్రిడ్జికి ఒక ప్రయివేటు సంస్థ $1\frac{1}{2}$ కోట్లు, మన ఆర్.టి.సి. సంస్థ 2 కోట్లు, గవర్నమెంటు $1\frac{1}{2}$ కోట్లు — మొత్తం 5 కోట్లతో టేకప్ చేయడానికి ప్రి క్వాలిఫైడ్ టెండర్సు పిలిచాము. ఈ విధంగా ప్రయివేటు వ్యక్తులను ఇన్‌వాల్వు చేసి ప్రోసెస్ చేసాము. మిగిలిన నాలుగు బ్రిడ్జీలకు కూడా పిలుస్తున్నాము. జూలై 15 వరకు టైము ఇచ్చాము. వారు అప్పటికి సమాధానం ఇవ్వాలి. వారితో చర్చించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## Issue of S. C. Certtficates by Sub-Collector Gadwal

13—

*4587-Q. Sarvasri A. Balakrisnaiah (Wanaparthi) and A. Chitharanjan (Achanta) :— Will the Minister for Scheduled Caste Welfare and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that the Sub-Collector Gadwal refused to issue S.C. certificates to K. Goud, V. Kistaiah, Venugopal. Sreenivasulu and others who belongs to Mochi community ; and

(b) if so, the reasons therefor?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :— (ఎ, బి) అవునండి. అయినప్పటికి 6-6-1986 తేదీ సాంఘిక సంక్షేమ శాఖ ఎం. ఎస్. నెం. 122 జి. ఓ.లో సవరించిన ఉత్తరువులు జారీ అయినందువల్ల దరఖాస్తు దారులకు మోచి కులానికి చెందిన వారుగా షెడ్యూలు కులాల ధృవ పత్రాలు జారీ చేయడం జరిగిందని మహబూబునగర్ కలెక్టరు ఇటీవలనే తెలియ జేశారు.

డా. ఎ. బాలకృష్ణయ్య :— మోచి కులానికి చెందినవాడు అన్‌టచబుల్ కాదని అక్కడి ఆర్.డి.ఓ., గద్వాల సబ్ కలెక్టరు కాస్టు సర్టిఫికేట్ ఇచ్చుటకు నెలల తరబడి త్రిప్పడం జరిగింది, ఇది ఎందుకు చేసారు? వారికి కాస్టు సర్టిఫికేట్సు ఇవ్వక పోవడంలో గల ఉద్దేశం ఏమిటి? ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు ఇచ్చించా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎస్. సి. కులానికి చెందని వారు ఎస్.సి. కులానికి చెందినట్లు సర్టిఫికేట్సు పొంది లాభం పొందుతున్నారనే కంప్లయింట్సు ప్రభుత్వానికి వచ్చాయి. 28-9-1985వ తేదీన 204 వ నెంబరుగల జి. ఓను ఇస్యూ చేయడం జరిగింది. ఆ జి. ఓ. లోని లాస్టు మిస్ అండర్‌స్టాండింగు కలుగ జేసే విధంగా ఉండడంవల్ల కొంత ఆలస్యం జరిగింది. దానిని రిమూవ్ చేసి 6-6-1986వ తేదీన 122వ నెంబరుగల జి. ఓను ఇస్యూ చేయడం జరిగింది. 12-6-1986న వారికి షెడ్యూల్డు కులాల ధృవ పత్రాలు ఇవ్వడం జరిగింది. 8-50 a. m.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— ఇప్పుడు ప్రత్యేకించి ఒక కులానికి చెందిన వారి సర్టిఫికేట్సు గురించి మాత్రమే వింటున్నాము. మండలాలు ఏర్పాటు చేసిన తరువాత అక్కడ స్టాఫ్ లేరు. విద్యార్థులు—ఎస్.సి.లు, ఎస్.టి.లు, ఓ.సిలు బి సిలు-ఎవరైనా కాని మండల ఆఫీసుకుపోతే ఎమ్. ఆర్. ఓలు సర్టిఫికేట్సు ఇవ్వడం లేదు. అక్కడ స్టాఫ్ లేరు. అందువల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాస్టు సర్టిఫికేట్సు ఇచ్చుటకు స్టాఫ్ కావాలి. విద్యార్థుల ఇబ్బందిని నివారించుటకు మంత్రిగారు ఏమి చేస్తారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎస్. సి. కులానికి చెందని వారు కొందరు బోగస్ సర్టిఫికేట్లతో లాభం పొందుతున్నారనే ఆరోపణలు ప్రభుత్వానికి రావడం వల్ల ఈ జి ఓ. జారీ చేశారు. ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ దృష్టికి రాలేదు- మొట్టమొదటి కేసు ఇదే వారికి సర్టిఫికేట్సు కూడా ఇవ్వడం జరిగింది. అటు వంటి సందర్భాలు ఏమన్నా ఉంటే, గౌరవ సభ్యులు తెలిపితే చర్య తీసు కుంటాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :— కాలేజీలు తెరిచారు. లక్షల మంది విద్యార్థులు మండల్ ఆఫీసులకు వెళ్ళి బి.సి., ఎస్.టి., సర్టిఫికేట్సు ఇవ్వమని అడిగితే, వాళ్ళ మీకు ఏమి ఇబ్బంది వస్తుందో అని, ఏమి ఆరోపణ వస్తుందో అని, ఏ గెజిటెడ్ ఆఫీసర్ అయినా ఇవ్వచ్చు, మండల్ ఆఫీసు పైనే ఎందుకు బాధ్యత పెడుతున్నారు అని పంపడం — ఈ విధంగా వారి గతి - కిషన్ చంద్

వ్రాసిన ఉర్దూ కథ గధే కహానీలా ఉంది. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇలా చెపితే ఎలా ? బోగస్ సర్టిఫికేట్సు ఎవరైనా పొందితే అది మంచిది కాదు—అందుకే కొన్ని చర్యలు తీసుకోక తప్పదు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- మీరు అపార్థం చేసుకోకండి. విద్యార్థుల ఇబ్బంది చెప్తున్నాను. ఇబ్బంది దూరం చేయమని చెపుతున్నాను.

శ్రీ డి చిన్నమల్లయ్య (అందుగ్గి): —చేసిన వారు పాపం చేశారు-ఉన్న కులాల వారికి ఎస్.సి. సర్టిఫికేట్సు ఇచ్చినట్లు మీ దృష్టికి వచ్చినట్లు చెప్పారు ఎస్.సి.లకు సర్టిఫికేట్సు ఇవ్వడంలో జాప్యం లేకుండా ఉండడానికి తగు చర్య తీసుకోవాలి ఇబ్బందులు తొలగించడానికి సరియైన అధికార్లను పెట్టి చర్య తీసుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అటువంటి కాలు జరిగినట్లు ఇంతవరకు దృష్టి రాలేదు ఇప్పుడు గౌరవ సభ్యులు ఈ విధంగా ఉందని చెప్పారు కనుక వెంటనే అధికారులకు ఆదేశాలు ఇస్తాము.

శ్రీ వి. శ్రీరాములు —మోచీ కులం ఎస్.సి ల జాబితాలో చేర్చి ఉన్నా మోచీ కులాన్ని ఎస్ సి గా ప్రభుత్వం ధృవీకరించినా కూడా అధికారులు ఎందుకు సర్టిఫికేటు ఇవ్వడానికి నిరాకరించారు ? హరిజనులు హిందువుల ఒకే తెగ రాముడు, లక్ష్మణుడు అన్న పేరు పెట్టుకుంటారు. చార్లెస్, డేవిడ్ అనే ఫారిన్ పేర్లు పెట్టుకుని కూడా సర్టిఫికేటు పొందుతున్నారు టువంటి పేర్లు ఉన్న వారికి సర్టిఫికేట్లు ఇవ్వకూడదనే ప్రతిపాదన ఏమైనా ఉందా ?

మిస్టర్ స్పీకర్ :—పేర్లు ఏవైనా పెట్టుకోవచ్చు కదా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—ఇటువంటి రోజున ఇదివరకు వచ్చింది-ఎంక్వయిరీ చేశాము కొన్ని రిఫరెన్సులు కూడా ఇచ్చారు. ముస్తాన్ అనే వారు హిందువుగా ఉన్నారు. పేరుతో సంబంధం లేదు అని అభిప్రాయానికి రావడం జరిగింది. మోచీలు ఎస్.సి.లోనే ఉన్నారు. మాకు కొన్ని ఆరోపణలు రావడం వల్ల 204 జి.ఓ. ఆరి చేయడం జరిగింది. చివరి పేరులో కొన్ని అనుమానాలు రావడంవల్ల, వారు ఇచ్చిన పోడంవల్ల, ఓరల్ ఆరోపణ రావడంవల్ల, కలెక్టరును సర్టిఫికేట్సు ఇవ్వమని చెప్పడం జరిగింది. 12-6-86 న సర్టిఫికేట్సు ఇవ్వడం జరిగింది.

## SUPPLY OF LEVY PAPER BY GOVT OF INDIA

14—

*1362-C-Q. Sarvasri Baddam Bal Reddy (Karwan), R. Ravindranath Reddy (Alampur), N. Indrasena Reddy (Malakpet) and V. Sreeramulu :—Will the Minister for Education be pleased to state ;

(a) whether it is a fact that the text books and other books are being sold at higher prices due to failure of the Central Government to supply levy paper ;

(b) if so, whether the State Government have made any efforts in this regard ; and

(c) whether there are any other reasons for the increase in the price of books ; if so, what are they ?

విద్యాశాఖా మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు) :-(ఎ) కేంద్ర ప్రభుత్వం అవసరమైన లెవీ కాగితాన్ని రాష్ట్రప్రభుత్వానికి సరఫరా చేయనప్పటికి లెవీ కాగితం ధరను రూ. 6,400 నుండి రూ. 7,200 లకు పెంచినప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల ధరను పెంచలేదు. అయితే, 1986 మార్చిలో కేంద్రం జారీచేసిన ఆదేశాల ప్రకారం 192 పేజీల నోటు పుస్తకం ధర రూ. 2-50 నుండి రూ. 3-00 కు పెంచడం జరిగింది.

(బి) కేంద్రప్రభుత్వం కొన్ని మిల్లులకు లెవీ కాగితం ఇస్తున్నప్పటికీ ఆ మిల్లులు కేంద్ర ప్రభుత్వం విడుదలచేసిన పూర్తి కోటాను సరఫరా చేయడంలేదు. ఈ విషయాన్ని కేంద్ర మానవవనరుల అభివృద్ధి మంత్రాంగశాఖ దృష్టికి తేవడమైనది. అంతేకాకుండా, పరిశ్రమలు, వాణిజ్య ముఖ్య కార్యదర్శి రాష్ట్రములో పేపరు మిల్లుల ప్రతినిధుల సమావేశాలను ఏర్పాటుచేశారు. కేంద్రం విడుదలచేసిన మేరకు సరఫరా చేయవలసిందిగా మిల్లులవారిని కోరడం జరిగింది. 1985 నుండి పరిస్థితి మెరుగుపడుతుంది.

(సి) ఇతర కారణాలేవీ లేవు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు అయినప్పటికీ ప్రభుత్వం సప్లయి చేసే నోటు పుస్తకాలు, టెక్స్టు పుస్తకాలు మాత్రం విద్యార్థులకు అందడం లేదు. నోటు పుస్తకాలలో చాలా మోసం కూడా జరుగుతున్నది. ప్రభుత్వం సప్లయ్ చేసే రేటు మూడు రూపాయలు అంటున్నారు మార్కెట్లో రు. 2-40 కి దొరుకుతున్నది 200 పేజీలది, రు. 1-40 కి దొరుకుతున్నది వంద పేజీలది. మార్కెట్ ధర కంటే ప్రభుత్వం సప్లయ్ చేసే ధర ఎందుకు ఎక్కువ ఉంది ? కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కోటా తగ్గిందా ? ఆ కోటా తెప్పించుకోడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ? లేపాక్షి పేరుమీద మోసం చేసి - లీపాక్షి అని పేరుపెట్టి వ్రాయివేటువారు మోసం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వం సరఫరాచేసే నోట్ బుక్స్ అన్ని దుకాణాలకు, సెంటర్సుకు ఇవ్వడం జరిగింది. మన రాష్ట్రంలో కొన్ని సెంటర్సుకు మాత్రం ఇస్తున్నారు. 2 శాతం నుంచి 8 శాతం వరకు డిస్కవుంట్ ఇస్తున్నారు - కానీ ఇతర రాష్ట్రాలలో 12 శాతం వరకు డిస్కవుంట్ ఇస్తున్నారు. అందువల్ల ఇక్కడ మోసం జరుగుతున్నది. మార్కెట్ లో 200 పేజీలకు 160 పేజీలు, 100 పేజీలకు 80 పేజీలు మాత్రం పెడుతున్నారు. లేపాక్షి పేరును లీపాక్షి పేరుమీద మోసంచేసి

అమ్ముతున్నారు. తక్కువ ధరకు అమ్ముతూ విద్యార్థులను ప్రయివేటువారు మోసం చేస్తున్నారు. ఓపెన్ మార్కెటులో నాణ్యతగల పుస్తకాలు సరఫరా చేస్తారా ?

9-00 a.m.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- టెక్ట్స్ బుక్స్ విషయంలో సరఫరా బాగానే జరుగుతోంది. నోట్ బుక్స్ చాలినన్ని సప్లయి చేయాలంటే వీలుపడడం లేదు. ఎందుచేతనంటే కేంద్రప్రభుత్వం ఆ లెవీ మనము అడిగినంత యివ్వడం లేదు. ఈ మిల్స్ మనకు సరఫరా చేయడం లేదు. నోట్ బుక్స్ విషయంలో కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఫలానా ధరకు అమ్మాలని డైరెక్షన్ యిచ్చింది 20 పాయింట్ ఎకానమిక్ ప్రోగ్రాం క్రింద వేరే ధర నిర్ణయిస్తూ వారు మనకు లెటర్ వ్రాసినారు. వారి ధర ప్రకారం మనము అమ్మకం జరుగుతోంది 100 పేజీలకు 200 పేజీలకు, 300 పేజీలకు యింత ధర ప్రకారం అమ్మాలని వారి ధరలతో మనకు నోట్ పంపించారు. దానిని మనము అమలు చేస్తున్నాము పేపరు సప్లయి పెంచమని అడిగినాము. పేపరు వస్తే మనము నోట్ బుక్స్ యెక్కువగా సప్లయి చేయగలము. ఈ నాడు ఒకటిన్నర కోట్ల నోట్ బుక్స్ సరఫరా చేయగలమని చెబుతున్నాను.

డా. ఆర్ రవీంద్రనాథ్ రెడ్డి :- విద్యా మంత్రి గారు గత అసెంబ్లీలో స్కూల్ ఓపెన్ చేయగానే టెక్ట్స్ బుక్స్ నోట్ బుక్స్ వెంటనే సరఫరా చేస్తామని ఒక అస్యూరెన్స్ యిచ్చినారు. ఇప్పుడు స్కూల్స్ ఓపెన్ అయినా కానీ 4వ క్లాస్, 7వ క్లాస్, 10వ క్లాస్ ఇంగ్లీషు మీడియం టెక్ట్స్ బుక్స్ సప్లయి కాలేదు. వారు యిచ్చిన అస్యూరెన్స్‌కు దీనికి భేదం కనపడుతుంది. గవర్నమెంటు సప్లయి చేసే నోట్ బుక్స్ సబ్‌స్టాండర్డ్‌గా ఉండి యింక్ స్ప్రెడ్ కావడం జరుగుతోంది. మనము యెక్కువ రేటుతో సప్లయి చేస్తున్నారు. అదే విధంగా నోట్ బుక్స్ స్టాండర్డ్‌తో తక్కువ రేటుతో అమ్ముతున్నటు వంటి ప్రయివేటు వారితో పోటీ పడడానికి గవర్నమెంటు కూడా దాని స్టాండర్డ్‌ను పెంచి తక్కువ రేటుకు నోట్‌బుక్స్ సప్లయి చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- టెక్ట్స్ బుక్స్‌కు అన్ని టైటిల్స్ ఉన్నాయి. ఆ ఇబ్బంది లేదు. 1,2 పుస్తకాలలో లేవేమో కాని, అన్నిటిలోనూ ఉన్నాయి సభ్యులేమైనా తెలియజేస్తే వెంటనే రిఫర్ చేస్తాము. గవర్నమెంటు నోట్ బుక్స్ క్వాలిటీ బాగానే వుంది మొత్తంమీద 1,2 పుస్తకాలలో లేకపోతే లేకపోవచ్చును. మనము మంచి క్వాలిటి వుండే బుక్స్ యిస్తున్నాము 192 పేజీలున్న నోట్‌బుక్స్ ఉన్నాయి. ప్రయివేటు వారేమి చేసుకుంటున్నారో మనకు సంబంధం లేదు. వారు రూ. 2-50 పైసలకు యిస్తున్నారని మనము రూ. 3 లకు అమ్ముతున్నామని సభ్యులు చెబుతున్నారు. దాని మీద స్పెసిఫిక్‌గా మా దృష్టికి తెస్తే వెరిఫై చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మనము విద్యార్థులకు నోట్ పుస్తకములు సప్లయి చేయడానికి వాటిని ప్రయివేటు వారి కంటే చీప్ రేటులో, మంచి క్వాలిటీతో యివ్వాలనే ఉద్దేశ్యంతోనే మనము యీ స్కీమును టేకప్ చేసినాము కాని ప్రయివేటు వారు మనకంటే మంచి క్వాలిటీతో తక్కువ రేటుతో పుస్తకాలు

యిస్తే మీరు దీనిని విత్‌డ్రా చేసుకుంటారా ? మన మీద అనవసరమైన ఖర్చు ఎందుకు పెట్టుకుంటున్నారు. ఇక్కడ మనము ఒక పేజీ మీద 1.5 పైసలు వసులు చేస్తున్నాము, ప్రయివేటు వారు అయితే 1.3 పైసలు మాత్రమే వసూలు చేస్తున్నారు. అదేవిధంగా మంచి క్వాలిటీతో తక్కువ ధరకు సప్లయి చేసే ఆలోచన ఉందా ? లేక పోతే యీ పద్ధతిని మానుకొని మొత్తం ప్రయివేటు వారి ద్వారా సప్లయి చేసేటట్లు ఆలోచిస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :—ధరను నిర్ణయించే విషయంలో మనకు సంబంధం లేదు. కేంద్రప్రభుత్వం వారు ప్రతి సంవత్సరం మనకు ధర నిర్ణయించే విషయంలో డైరెక్షన్ యిస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—కేంద్రప్రభుత్వం గవర్నమెంటును యెక్కువ ధరకు అమ్మమని చెప్పదు కదా.

మిస్టర్ స్పీకర్ :—కేంద్రప్రభుత్వం ధర ఫిక్స్ చేసినారు కాబట్టి గవర్నమెంటు ఆ ధరకు అమ్ముతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—ఒకవేళ ప్రయివేటు వారు దానికన్నా తక్కువ రేటుకు అమ్మితే ఆప్రకారం యిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— వారు సబ్‌స్టాండర్డ్ క్వాలిటీతో యిస్తున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— కాదు. క్వాలిటీ కంట్రోలు కమిటీని వేసి ప్రయివేటు వారు యే విధంగా చేస్తున్నారో, గవర్నమెంటు యే విధంగా తయారు చేస్తున్నారో చూస్తారా ?

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : —మన పుస్తకాల క్వాలిటీ బాగానే ఉన్నట్లు బాలరెడ్డిగారు చెప్పినారు. వారు చెప్పిన దానికి మీరు చెప్పిన దానికి తేడా కనపడుతోంది. మన పుస్తకాల క్వాలిటీ బాగానే ఉంది. 192 పేజీలు ఖచ్చితంగా ఉన్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మీరు ఆఫీసర్స్‌ను సమర్థించవచ్చును కాని, యిక్కడ బుక్స్ విషయంలో సమర్థించవలసిన అవసరం లేదు. ఇది సరియైన పద్ధతి కాదు రవీంద్రరెడ్డిగారు యింక్ స్ప్రెడ్ అవుతున్నట్లు చెప్పినారు. కనుక క్వాలిటీ కంట్రోలు కమిటీని వేయడానికి అభ్యంతరం యేమిటి ?

Mr. Speaker :—You have suggested and it is lift to the Government to appoint a Committee. You cannot insist for an Assurance.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—నా ప్రశ్నకు సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—క్వాలిటీ బాగానే ఉందని చెప్పినారు.

శ్రీ వి. శ్రీరాములు :—మన రాష్ట్రంలో 60 లక్షల మంది విద్యార్థులు ఈ పుస్తకాల సరఫరా విషయంలో ఆధారపడి ఉన్నారు. గవర్నమెంటు ప్రయివేటు వారి కంటే యెక్కువ ధరకు అమ్మితే దానిని ప్రభుత్వం మార్చు

కోవలసిన అవసరం ఉందా ? లేదా ? కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్ముతామనడంలో అర్థం కనపడడం లేదు. ఇప్పటికయినా ప్రభుత్వం ఆలోచన చేసి ప్రయివేటు వారు యిచ్చే తక్కువ ధరకు యిచ్చే ఆలోచన చేస్తారా ? కేంద్ర ప్రభుత్వం లెవీ క్రింద యిచ్చేది తక్కువ ఉంది కాబట్టి కొంతవరకు మాత్రమే సప్లయి చేయగల్గుతున్నామని మంత్రిగారు చెబుతున్నారు. అది 1985, 1986లో యెంత తక్కువ యివ్వడం జరిగిందో వివరాలు చెబుతారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— మనము ఒకటిన్నర కోట్లు నోట్ పుస్తకాలు సప్లయి చేయగలమని చెబుతున్నాను. మనకు పేపరు తక్కువ వస్తున్నది కాబట్టి దానిని పెంచలేము. ప్రభుత్వానికి దానిని లాభంతో చేయాలనేది లేదు. మేము 1986–87కు 24,740 మెట్రిక్ టన్నులు అడిగితే, మనకు యిప్పటికి 5,592 మెట్రిక్ టన్నులు వారు యివ్వడం జరిగింది. దీనిని కొంత టెక్ట్స్ బుక్స్‌కు, కొంత నోట్ బుక్స్‌కు వాడుకొని వాటిని సరఫరా చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఒకటిన్నర నోట్ బుక్స్ యివ్వగలమని చెబుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మా సభ్యులు చెప్పలేదు. How can he mis-lead the House.

(జవాబు లేదు)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :—కేంద్ర ప్రభుత్వం లెవీ పేపరు టెక్ట్స్ బుక్స్ కోసం యిచ్చిందా ? నోట్ బుక్స్ కోసం యిచ్చిందా? ఆ రేట్స్ బయట మార్కెట్‌లో ఉన్న రేట్స్ యేమిటి ?

శ్రీ జి ముద్దు కృష్ణమ నాయుడు:—మనకు యింతకు ముందు టన్ను పేపరు రూ. 6,400 లు యిచ్చేది యిప్పుడది రూ. 700 లకు పెంచడం జరిగింది. దీనిని ఈ సంవత్సరం మనకు 9,810 మెట్రిక్ టన్నులు పేపరు కోటా కేటాయించినారు. ఆ విధంగా కేటాయిస్తే దానిని కొంత టెక్ట్స్ బుక్స్‌కు కొంత నోట్ బుక్స్‌కు వాడుకుంటున్నాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :—ఆ టెక్ట్స్ బుక్స్ నోట్ బుక్స్ వివరాలు చెప్పలేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :—ఆ ఎలాట్‌మెంటును కొంత టెక్ట్స్ బుక్స్‌కు, కొంత నోట్ బుక్స్‌కు వాడుకుంటున్నాము. వారు 192 పేజీలది రూ. 3లు ధర నిర్ణయించినారు. అట్లాగే 100 పేజీలు, 200 పేజీలు పుస్తకం ఫలానా ధర ఉండాలని చెప్పినారు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి:— ఓపెన్ మార్కెట్లో ధర యెంతో చెప్పలేదు.

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :— ఓపెన్ మార్కెట్లో టన్ను రూ. 11,000 లు ఉంది.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—ఇంద్రసేనారెడ్డిగారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతూ గవర్నమెంటు నాణ్యత కల్గిన పేపరుతో నోట్ బుక్స్ మెయిన్‌టైన్ చేస్తున్నదని నేను చెప్పినట్లు మంత్రిగారు అంటున్నారు. కాని నాణ్యత

కల్గిన నోట్ పుస్తకాలు చేయాలని అన్నాను కాని, నాణ్యత కల్గిన నోట్ పుస్తకాలు గవర్నమెంటు సప్లయి చేస్తున్నదని అనలేదు. ఇందులో ఇంకొక మోసం కూడా జరుగుతోంది. 192 పేజీలు ఉండవలసిన నోట్ పుస్తకం 140 పేజీలు పుస్తకం మాత్రమే ప్రయివేటులో అమ్ముతున్నారు. దీనిని గవర్నమెంటు అరికట్టాలి. తరువాత కేంద్ర ప్రభుత్వం దీనికి రేటు ఫిక్స్ చేసిందని అంటున్నారు. మిగతా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో 12 పర్సెంటు డిస్కౌంట్ యిస్తూ ఉంటే యిక్కడ 2 పర్సెంటు 3 పర్సెంటు మాత్రమే డిస్కౌంటు యెందుకు యిస్తున్నది ? ఆ విధంగా యిస్తే ఓపెన్ మార్కెట్లో అందరికి సదుపాయం జరుగుతుంది. దీనికి చర్య తీసుకుంటారా ?

శ్రీ జి ముద్దుకృష్ణమ నాయుడు :— సభ్యులు చెప్పిన విషయం 9-10 a.m.
పరిశీలిస్తాను. నెక్స్ట్ ఇయరు రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాను.

Mr. Speaker: — I am going to the next question.

(యింతలో చాలామంది సభ్యులు లేచారు)

శ్రీ యన్. రాఘవరెడ్డి :— నేను చాలా సేపటి నుంచి సప్లిమెంటరీ వేయడానికి మిమ్ముల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. కాని మీరు నాకు చాన్సు యివ్వకుండానే మరొక ప్రశ్న తీసుకుంటున్నారు. ఈ పద్ధతి అయితే లాభం లేదు. ఒక పద్ధతి అవలంభించుకోవాలి. లేకపోతే లాభం లేదు.

Mr. Speaker :— It is not correct to say like that. I am giving chances to the Members. But if the Members put more supplementaries on one question......

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ప్రభుత్వం వైపు నుంచి మొదట అవలంబించండి. నాకు సరియైన సమాధానం ప్రభుత్వం వైపు నుంచి రావడం లేదు. నాకు వారిని సరియైన సమాధానాలు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— క్వశ్చను అవరు ఒక గంటతో ముగుస్తుంది కదా ; అటువంటప్పుడు ఒక ప్రశ్నకు 10 నిమిషాలు తీసుకుంటే ఎట్లాగు ? సీనియర్ మెంబర్సు మీరు ఆ విధంగా చెబితే ఎట్లాగు ? మీకు నేను అవకాశం యిస్తూనే ఉన్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— నా ప్రశ్న అడిగినప్పుడు మొదట్లో అవకాశం యిచ్చారు. దీనికి సప్లిమెంటరీ అడగడానికి అవకాశం యివ్వలేదు.

మిస్టర్ స్పీకరు :— యిదివరకటి రికార్డ్సు చూస్తే మీకు టైము యిచ్చినది లేనిది తెలుస్తుంది. మాగ్జిమమ్ టైము మీకే యిస్తున్నాను.

Expenditure On Nagarjunasagar And Srisailam Projects

15—

* 3290–Q.–Sarvasri K. Yerrannaidu (Harischaadrapuram), G.S.S. Sivaji (Sompet) and T. Bhadriah (Palakonda):— Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

(a) the total amount of expenditure incurred on Srisailam and Nagarjunasagar Projects so far; and

(b) the extent of financial assistance given by Central Government therein?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదలశాఖామంత్రి (శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి):-

(ఎ) 1986 జూన్ నెలాఖరు వరకు అయిన ఖర్చు మొత్తం వివరాలు:-

(1) శ్రీశైలం ప్రాజెక్టు—రూ 340.62 కోట్లు.

(2) నాగార్జున సాగర్ ప్రాజెక్టు—రూ. 569.41 కోట్లు.

(బి) ఈ రెండు ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేంగా ఆర్థిక సహాయం ఏదీ అందజేయ లేదు. కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం ఆమోదం ప్రకారం బడ్జెటులో కేటాయింపులు చేయడం జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:—నాగార్జునసాగరు ప్రాజెక్టు మొదలుపెట్టి నప్పుడు ఎస్టిమేట్ కాస్ట్ ఎంత? యిప్పటివరకు ఆ కాస్ట్ ఎంతకు పెరిగింది? ప్రారంభించినప్పుడు ఎన్ని సంవత్సరాలలో దీనిని పూర్తి చేయాలనుకున్నారు? యిప్పటికైనా అదిపూర్తి చేయడానికి ప్రభుత్వము సిద్ధంగా ఉందా? ఈ ప్రాజెక్టు వలన ఎన్ని యకరాలు లెఫ్ట్ లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్స్ క్రింద సాగులోనికి వస్తుందని మొదట్లో అంచనా వేసారు? యిప్పుడు ఎన్ని యకరాలు సాగులోనికి వచ్చింది? దాని క్రింద నాన్‌లోకలైజ్డ్ అయకట్టుసాగులో ఉన్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:—ఈ ప్రాజెక్టు 1960 సంవత్సరములో మొదలుపెట్టి 91.12 కోట్ల రూపాయలకు ఒరిజినల్ ఎస్టిమేట్ వేయడం జరిగింది....

శ్రీ పి. వెంకటపతి:— ఈ ప్రాజెక్టును 1955 సంవత్సరములో మొదలు పెట్టారు......

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:—... 1960 సంవత్సరములో సి.డబ్ల్యు.సికి పంపించడం జరిగిందని చెబుతున్నాను. లేటెస్ట్ ఎస్టిమేట్ 1983-84 సంవత్సరానికి 600 కోట్ల రూపాయలకు పెరిగింది. యిప్పటివరకు ఈ ప్రాజెక్టు మీద 569.41 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 7వ ప్రణాళికలో 125 కోట్ల రూపాయలు అవసరం ఉంటుంది. 7వ ప్రణాళికలో దీనిని పూర్తిచేయాలని అనుకుంటున్నాము. బోత్ రైట్ అండ్ లెఫ్ట్ కెనాల్స్ క్రింద 30 లక్షల యకరాల భూమికి నీరు అందివ్వడం జరుగుతుంది. 22 లక్షల యకరాల వరకు సాగు చేయడానికి ప్రపోజ్ చేయడం జరిగింది.

శ్రీ జి. యస్. యస్. శివాజీ:—ఈ రెండు ప్రాజెక్టులకు వరల్డ్ బ్యాంకు ఏదైనా ఆర్థిక సహాయం అందచేసిందా? ఆర్థిక సహాయం చేసి ఉంటే ఎంత చేసినది? యింకా ఎంత రావలసి ఉంది? కేంద్ర ప్రభుత్వాన్ని మీరు ఈ ప్రాజెక్టుల గురించి ఆర్థిక సహాయం అందచేయవలసిందిగా కోరడం జరిగిందా? కేంద్ర ప్రభుత్వము మన రాష్ట్రములో యింకా ఏ ప్రాజెక్టులకైనా ఆర్థిక సహాయం అందించడం జరిగిందా? లేదా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఈ ప్రాజెక్టుకు వరల్డ్ బ్యాంకు సహాయం క్రింద 130.50 కోట్లరూపాయలు ఆర్థిక సహాయం అంగీకరించడం జరిగింది. కేవలం 10 కోట్ల రూపాయలు తప్ప మిగతాది రీఇంబర్స్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వమును ఈ ప్రాజెక్టుకు సహాయం చేయమని ఇంతవరకూ అడగడం జరుగలేదు. కేంద్ర ప్రభుత్వము ఒరిస్సాలో హీరాకుడ్ ప్రాజెక్టుకు, పంజాబులో భాక్రానంగల్ కు, వెస్ట్ బెంగాల్ లో ఫరక్కా బ్యారేజ్ కు ఆర్థిక సహాయం అందచేసినవి. తెలుగు గంగ ప్రాజెక్టు గురించి కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం చేయమని కోరడం జరిగింది. కాని యింతవరకు ఏమీ లేదు.

డా. వై యస్. రాజశేఖర్ రెడ్డి (పులివెందల):— మంత్రిగారు సమాధానములో యింతవరకు ఈ ప్రాజెక్టు మీద 569 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినామని చెప్పినారు ? అంటే ఈ 30 సంవత్సరాల నుంచి పెట్టిన మొత్తం ఖర్చు యిది. ప్రజెంట్ రేట్సు ప్రకారం ఈ 569 కోట్ల రూపాయలు అయింది అంటున్నారు. టోటల్ క్వాంటిటీ ఆఫ్ వర్కు మీద యిప్పుడు ఉన్న ప్రజెంట్ రేటు ప్రకారం ఎన్ని వేల కోట్ల రూపాయలు అవుతుంది ? మీరు ప్లాను ప్రకారం ఎంత అయితే ఖర్చు పెట్టారో అందులో రాష్ట్ర ప్రభుత్వం ప్లాను ప్రకారం షేరు ఎంత? కేంద్ర ప్రభుత్వం ప్లాను ప్రకారం షేరు ఎంత? కేంద్ర ప్రభుత్వం దగ్గర నుంచి యిప్పటి వరకు ఎంత వచ్చింది ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—యిప్పటివరకు ఈ ప్రాజెక్టు మీద 569.41 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 1983—84 సంవత్సరానికి సుమారుగా 600 కోట్ల రూపాయలు ఎస్టిమేట్ వేయడం జరిగింది.

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి :— మంత్రిగారు యిప్పటివరకు 569.41 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. అంటే ఈ 569 కోట్ల రూపాయలలో యిన్ని వేల క్యూబిక్ మెట్రిక్ ఫీట్ పని జరిగింది, యిన్ని వేల రూపాయలు అయింది, యింత పనికి యిన్ని వేల రూపాయలు అవుతుందనే అంచనా లెక్కలు మీదగ్గర ఉన్నాయా ? ప్రస్తుతం ఆ వివరాలు లేకపోతే యిప్పుడు కాకపోయినా తరువాతనైనా మంత్రిగారు ఆ వివరాలు అందచేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ప్రస్తుతం నా దగ్గర ఆ వివరాలు లేవు. వారికి ఆ వివరాలు కావలసి ఉంటే సమాధానం లిఖితపూర్వకంగా సభ్యులకు పంపించడం జరుగుతుంది.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :—నా పాయింట్ కు జవాబు రాలేదు. 9-20 a. m.
కేంద్ర ప్రభుత్వము ఒకసారి ప్లాన్ ఎమౌంటు ఈ సంవత్సరము 1200 కోట్లు అప్రూవ్ చేశారనుకోండి. అందులో కేంద్రం షేర్ 30 కోట్లునో, 40 కోట్లునో వుంటుంది అనుకోండి. ఆ విధంగా ప్లాన్ లో 569.41 కోట్లు కేంద్రం అప్రూవ్ చేయగా ఇప్పటికి ఖర్చు అయింది. అలాంటప్పుడు కేంద్రం నుండి కేంద్రం షేర్ ఎంత మనకు వచ్చింది ? ఖర్చు చేసిన ఎమౌంటులో ?

శ్రీ కె.ఇ. కృష్ణ మూర్తి :— ప్లానింగ్ కమిషన్ ముందు మన ఇర్రిగేషన్ సెక్టారు వివిధ ప్రాజెక్టులను కేంద్రానికి మొత్తముగా తీసుకొనివెళ్లి చూపించడం జరుగుతుంది. వాళ్లు మనము ఎలాటే చేసిన ప్రయారిటీస్ ప్రకారం కొన్ని చేంజెస్ చేసి, ప్రయారిటీస్‌ని ఫిక్స్‌చేసి వారి ఆమోదము తెలపడం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం వచ్చినపుడు, కేవలం 7వ ప్లాన్‌లో 125 కోట్ల రూపాయలు మాత్రం స్పిల్ వర్క్సుకు కావాలని కోరడం జరిగింది. వారి ఆమోదం కూడా తెలపడం జరిగింది. బడ్జెటులో ఈ సంవత్సరం 19 కోట్లు కేటాయించడం జరిగింది. వచ్చే 3 సంవత్సరాలలో దాన్ని 165 కోట్లకు సరిపోయేటట్లు చేసి, పని పూర్తిచేయడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :— నేను అడిగింది ఇవుడు ఖర్చు అయిన 569.41 కోట్ల రూపాయలలో కేంద్రం యొక్క షేర్ ఎంతని అడిగాను. దానికి జవాబు లేదు.

మిస్టర్ స్పీకర్ :— పంపిస్తారు.

శ్రీ సి నర్సి రెడ్డి (మక్తల్) :— నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 22 లక్షల ఎకరాలకు సాగుబడి క్రిందకు తీసుకొనిరావలెనని ప్రతిపాదించబడింది. దానికి 20 లక్షల ఎకరాలు మాత్రం సాగులోకి వచ్చిందని మంత్రిగారు అన్నారు. ఇంకా 2 లక్షల ఎకరాలు ఎడమ కాలువ క్రింద డెవలెప్ చేయవలసివుందా ? రైట్ కెనాల్ క్రింద డెవలెప్ కావలసి వుందా ? ఎక్కడ ఎంతెంతచేపట్టారు ? శ్రీశైలం ప్రాజెక్టు ఖర్చు ఎంత?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— ఎక్కువగా ఎడమ కాలువ డెవలెప్ చేయవలసి వుంది. దానికోసము సప్లిమెంటేషన్ మరియు డైవర్షన్ స్కీములు కాకుండా, డెవలెప్‌మెంట్ స్కీములు ఇవికాకుండా, నూజివీడు, గన్నవరం ఈ ప్రాంతాలలో డెవలెప్ చేయవలసిన ఏరియా వుండింది ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత బ్యాన్ తీసివేసి అక్కడ పని చేశాము. ఎడమకాలువ క్రింద ఆయకట్టు డెవలెప్‌మెంట్ చేయవలసివుంది. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి సభ్యులు అడిగిన దానికి అయిన ఖర్చు 446.26 కోట్లు.

శ్రీ పి. వెంకటపతి :— నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద మొదట అనుకొన్న ఏరియాను, ఇవుడు డబ్బు కొరత మూలాన, 675 కోట్ల రూపాయలకు పరిమితి విధించి దానిమీద ఏమయినా కుదించడం జరిగిందా? ఇవుడు తీసుకోవలసిన రిపేర్స్ ఈ ప్రాజెక్టు ఖర్చులో అంటే ఈ 675 కోట్లలో భాగమేనా ? అయితే కుడి కాలువ, ప్రధాన కాలువ రిపేర్స్ కొరకు డబ్బు విడుదలచేసి, బ్రాంచి కాలువలకు డబ్బు విడుదల చేయనందువల్ల, దానియొక్క ఉపయోగం లేకుండా పోయిందా లేదా ? సప్లిమెంటరి స్కీములలో కూడా ఈ ప్రాజెక్టు ఖర్చులో భాగం అయినప్పుడు, రెండు సంవత్సరాలనాడే ప్రభుత్వము ఆ నిర్ణయం

తీసుకొన్నప్పుడు, ఈ రెండు సంవత్సరాలలో ఒక స్కీము కూడా పూర్తి కాకుండా అలాగే కాగితాలమీద కొనసాగించబడడంలో గల ముఖ్య కారణం ఏమి ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—నాగార్జునసాగర్ క్రింద వాటరు రిలీజ్ చేసినప్పటి నుండి కేవలం 3 నెలలు మాత్రమే మనకు వర్కింగ్ సీజన్ దొరుకుతుం . ఈ 3 నెల్లో మనము అనుకొన్న కార్యక్రమాలు పూర్తి చేయటానికి ప్రభుత్వము శతవిధాల ప్రయత్నం చేస్తున్నది దానిలో కొంత జాప్యము జరగడం వాస్తవమే. ఈ సంవత్సరం కాలువల రిపేర్స్‌కు కుడిసైడు కాలువకు కేటాయించడం జరిగింది. మిగతదాన్ని కూడా వచ్చే సంవత్సరంలో కొంత సైపన్ చేసి, వీలైనంతవరకు వల్నరబుల్ పాయింట్స్‌ను రిపేర్స్ చేయడం జరుగుతుంది.

Evasion of Sales Tax in Metpalli and Arutla Market Yards

16—

*4371-Q.—Sri M. V. Mysoora Reddy (Kamalapuram):—Will the Minister for Commercial Taxes be pleased to state :

(a) whether it is a fact that sales tax to the extent of Rs. 95,61,164 in Metpalli Market yard and a sum of Rs. 10,36,642 from Korutla Market yard has been evaded by the traders between 1978-79 to 1983–84.

(b) whether an attempt is also being made to destroy vital records to suppress the evidence ; and

(c) if so, the action taken by the Government in the matter?

Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapathi Raju) –

(a) Evasion of tax noticed in Metpalli Market Yard is Rs. 90.27 lakhs. No evasion of tax was noticed in Korutla Market Yard.

(b) No Sir.

(c) Tax on suppressed turnovers was levied in 41 cases and action is being pursued in the remaining cases.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి:—ఈ మెట్‌పల్లి ప్రెసిడెంటు గారే ఈ అవినీతికి గురైనట్లుగా, అతనే ముఖ్యకారకుడుగా చెబుతున్నారు. ఆయనను సస్పెండు చెసి, ఒక స్పెషల్ ఆఫీసరుచే సమగ్రమైన దర్యాప్తు చెయిస్తారా?

Mr. Speaker:—Are you going to institute an Enquiry with a Special Officer over this affair? That is what the Member is asking.

Sri P. Ashok Gajapathi Raju:—We have already instituted an Enquiry by appointing an Enquiry Officer.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):—ఇందులో 'ఆరుట్ల' అని పడింది. అది తప్పు, 'కోరుట్ల' కరెక్ట్ అది కరీంనగరు జిల్లాలో వుంది. ఇది ఇద్దరి మంత్రులకు సంబంధముంది. మార్కెట్ యార్డ్ మినిస్టరుకు కూడా సంబంధం వుంది. మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎక్కువగా పన్ను ఎగవేత చేస్తున్నారు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభుత్వానికి 2-3 లక్షలు బాకీ వున్నాడు, ఈ ఇర్రెగ్యులారిటీని పరిష్కరించుటకు వెంటనే మార్కెట్ మినిష్టరును సంప్రదించి ప్రయత్నం చేస్తారా ?

Mr. Speaker:—The Member is asking whether are you going to take action against the concerned in consultation with the Marketing Minister?

Sri P. Ashok Gajapathi Raju:—Under the A.P.G.S. Act, whatever he may be the person and at what ever higher stage he may be the Law will take its own course.

## Appointment of Lady Conductors

17—

*4904-Q.—Sarvasri Sajja Chandramouli (Chirala), B. Janardhan (Chennur) :—Will the Minister for Transport be pleased to state:

(a) whether there is any proposal to appoint lady conductors in A.P.S.R.T.C. buses;

(b) if so, the details thereof?

రవాణా శాఖా మంత్రి (శ్రీ డి. సత్యనారాయణ):— (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా. ఎస్. చంద్రమౌళి:—స్త్రీలకు ఉద్యోగాలలో 30 శాతం రిజర్వేషన్ వుంది. స్త్రీలు నర్సెస్‌గాను, టీచర్లగాను, పోలీసులుగానూ పని చేస్తున్నారు. కండక్టర్లను స్త్రీలను నియామకం చేసే పరిస్థితి వున్నప్పుడు వాళ్ళకు ఆ అవకాశం కలుగజేసి సహాయం చేయవలసిన అవసరం వుంది. దానిని పరిశీలన చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. సత్యనారాయణ: - ఆర్.టి.సి సంస్థలో 400 మంది బుకింగ్ క్లార్కులుగా పనిచేస్తున్నారు. కాని కండక్టర్లుగా లేడీస్‌ని నియమిస్తే యిబ్బంది ఏర్పడుతుంది. బస్సులలో రష్ ఎక్కువగా వుంటుంది. స్త్రీలు టికెట్ ఇష్యూ చేయడం కష్టముతో కూడుకొన్నది. తొందరగా వాళ్ళు టికెట్ యివ్వలేరు. వాళ్ళు 8 గంటలు పని చేయవలసి వుంటుంది.

( ఇంటరప్షన్ )

పలువురు సభ్యులు:...ఆడవాళ్ళను అనర్హులుగా ట్రీట్ చేయడం బాగులేదు

మిస్టర్ స్పీకర్:—వాళ్ళకు డిస్‌క్వాలిఫికేషన్ ఎటాచ్ చేయడం లేదు.

శ్రీమతి రజనారమణి (విశాఖపట్టణం-2):— లేడీస్ స్పెషల్ బస్సులున్నాయి. వాటిల్లో లేడీస్‌ని కండక్టర్లుగా వేయవచ్చుకదా ?

శ్రీ డి. సత్యనారాయణ:—లేడీస్ స్పెషల్ బస్సెస్ అంటూ లేవు. రెండు గంటలు మాత్రం లేడీస్ స్పెషల్‌గా జనరల్ బస్సులను నడుపుతున్నారు. బుకింగ్ క్లార్కులుగా మాత్రం 400 మంది లేడీస్ పనిచేస్తున్నారు.

## Houses to Industrial Workers

18—

*5289–Q–Smt. Rajana Ramani and Sri N. Indrasena Reddy:— Will the Minister for Labour be pleased to state :

(a) whether it is a fact that the Government is contemplating to provide house to industrial workers free of cost; and

(b) if so, the details thereof ?

కార్మిక, ముద్రణశాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి):— (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి రజనారమణి:—అగ్రికల్చరల్ లేబర్‌కి పక్కా గృహ నిర్మాణం ఉన్నట్లు పారిశ్రామిక కార్మికులకు కూడా పక్కా గృహ నిర్మాణం చేపడతారా? చేపడుతున్న హౌసింగు స్కీమ్సు ఒక పద్ధతిలో చేసేట్లు చూస్తారా ? 9-30 a. m.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—ఉచితముగా నిర్మాణం చేస్తున్నారా అని ప్రశ్న అడిగారు. చేయడంలేదు. సబ్సిడీ హౌసింగు కార్యక్రమాలలో భాగంగా నగరాలలోను, గ్రామాలలోను చేపట్టడం జరిగింది. పక్కా గృహ నిర్మాణ విషయంలో ప్రభుత్వ పరంగా ఆలోచిస్తాము.

## 'Budha Purnima' Complex

19—

*3459-Q.—Sarvasri P. Janardhan Reddy (Khairatabad) and V. Rambhupal Chowdary (Kurnool):— Will the Minister for Municipal Administration be pleased to state ;

(a) whether it is a fact that foundation stone was laid for a complex named "Budha Purnima" at Hyderabad; if so, when;

(b) the amount sanctioned for the same ;

(c) whether the construction work has been started; and

(d) the amount spent so far and the time by which the work will be completed?

మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :—

(ఎ) అవునండి, 9–9–1981 తేదీన శంకుస్థాపన చేయడం జరిగింది.

(బి) ఆరంభంలో ప్రాజెక్టు కోసం హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థకు ఒక కోటి రూపాయల రుణంగా మంజూరు చేయడం జరిగింది.

(సి) అవునండి.

(డి) 1985, డిసెంబరు ఆఖరు వరకు రూ. 95.54 లక్షలు ఖర్చు చేశారు. ఈ పనిని 1989 ఆఖరు నాటి పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :—1981లో శంకుస్థాపన చేశారు అన్నారు. ఇప్పుడు వెళ్ళి చూస్తే అక్కడ శంఖుస్థాపన రాయి లేదు. తరువాత ఆ పని ఎక్కడ మొదలు అయినదో అర్థం కావడం లేదు ఏమి పని అయింది ? ఎంత పని అయింది ? శంఖుస్థాపన చేసిన రాయి అక్కడ ఉన్నదా ?

శ్రీ కె. కళా వెంకటరావు :—ఇంతవరకు రు. 95 లక్షలు దాకా ఖర్చు చేయడం జరిగిందని మనవి చేశాను. పార్కు కోసం 7.5 ఎకరాలు రిక్లమేషన్ వర్కు జరిగింది. తెలుగు విజ్ఞాన పీఠానికి కూడా రిక్లమేషన్ వర్కు ప్రారంభం చేయడం జరిగింది. కమర్షియల్ ఏరియాకు సంబంధించిన వర్కు కూడా కొంత జరిగింది.

## Construction of Tank at V. N Kothur

20—

* 2472-Q.— Sri N. Rangaswamy Naidu (Kuppam) :— Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that the construction of a tank at V. N. Kothur, Chittoor district was discontinued ;

(b) if so, the reasons therefor ; and

(c) when it is likely to be completed?

మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి (శ్రీ టి. నాగేశ్వర రావు) :— (ఎ) అవునండి.

(బి), (సి) చెరువు లోతు గర్భ భాగం మినహా ప్రధాన చెరువు కట్ట పని పూర్తయింది. ఇరవై మీటర్ల ఎత్తు గల గర్భ భాగానికి ప్రత్యేక డిజైను అవసరం. కాలువ, అలుగు, తూముల పనులు పూర్తయ్యాయి. ప్రధాన కాలువ, ఉప కాలువల పని కొంతమేరకు అయింది. కలుపు రోడ్లు, వివిధ ఇతర పనులు ఇటీవలే పూర్తయ్యాయి. అనావృష్టి పీడిత ప్రాంతాల కార్యక్రమ నిధులలో 1983 మార్చి వరకు రూ. 18.531 లక్షలు వినియోగించడం జరిగింది. డిజైన్లను ఖరారు చేసిన తరువాత 1986–87లో పనులు తిరిగి ప్రారంభించి 1987 సెప్టెంబరు నాటికి పూర్తి చేయడం జరుగుతుంది

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### TRANSFER OF SUGAR FACTORIES TO SUGAR FEDERATION

20-A—

S·N.Q. No. 5933-F:-Sarvasri A. Narasima Reddy (Janagon), B. Hanumanthu (Palair), Kunja Bujji (Bhadrachalam), and M. Ramakrishna Rao (Khammam):- Will the Minister for Sugar & Wakfs be pleased to state:

(a) whether there is any proposal to transfer the Cooperative Sugar Factories and other sick units to the Sugar Federation; if so, when;

(b) whether the Sugar Federation will take care of the dues of the factories to the farmers for the cane supplied previously;

(c) whether there is any proposal to transfer the closed sugar Factories like that of Challapalli to the said Federation ; and

(d) the manner in which the finances are proposed to be provided to the Federation?

చక్కెర, వక్ఫుల శాఖ మంత్రి (శ్రీ ఎస్. ఫరూఖ్):— (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) లేదండి,

(డి) ఈ ప్రశ్నకు తావులేదు. ఆర్థిక సహాయం చేసే ప్రసక్తి లేదు.

శ్రీ ఎం. రామకృష్ణరావు :— లేదు అంటున్నారు. అయితే సిక్ యూనిట్లను అన్నిటిని ఏమి చేస్తారు? సుగర్ ఫ్యాక్టరీ సిక్ యూనిట్లన్నిటిని ఏమి చేస్తారు? చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీనుండి రైతుల బకాయిలు ఉన్నాయి. రైతుల బాకీలను ప్రభుత్వం ఏమి చేయదలచుకున్నది?

శ్రీ ఎస్. ఫరూక్ :— సిక్ యూనిట్సును ప్రస్తుతానికి తీసుకునే ప్రసక్తి లేదు.

శ్రీ బి. హనుమంతు :— రైతులకు ఉన్న బకాయీలను ఎట్లా రద్దు చేయగలుగుతారు? దీనికి అజమాయిషి ఎవరు? బకాయీలను చెల్లించడానికి సమాఖ్యకు అధికారం ఇస్తుందా?

శ్రీ ఎస్. ఫరూక్ :— బకాయీలు గురించి అది దాదాపు 20, 30 కోట్లకు సంబంధించిన విషయము కాబట్టి ప్రభుత్వ పరంగా నిర్ణయం తీసుకున్న తరువాత తెలియ జేయడం జరుగుతుంది. ఆగష్టు 15వ తేదీలోపల నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. నిర్ణయం తీసుకున్న తరువాత ప్రత్యక్షంగానే ఎన్నికలు జరపడం జరుగుతుంది,

## PRINTING OF TEXT BOOKS BY PRIVATE PRESSES

20-B—

S.N.Q. No. 5933-T:—Sarvasri M. Omkar, N. Indrasena Reddy, V. Rambhupal Choudary and A. Narendra (Himayathnagar):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the Vigilance officials have recently raided on a private firm in Kachiguda area, Hyderabad City where Government Text Books are being printed illegally;

(b) if so, the details thereof; and

(c) the action taken against the persons responsible for the said printing?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు):— (ఎ) అవునండి.

(బి) 5-7-1986న హైదరాబాదు నగరం టాస్క్ ఫోర్సు ఇన్‌స్పెక్టరు అతని బృందంతో వెళ్ళి లింగంపల్లి లోని బసంత్ టాకీసు ఎదురుగా ఉన్న విద్యార్థి ముద్రణాలయానికి చెందిన కోశిక రామచంద్రయ్య నుండి ఆరు, ఏడు తరగతులకు చెందిన సుమారు 25 వేల తెలుగు వాచకాలు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉపవాచకాలు కూడా ఉన్నాయి.

(సి) నిందితుడు శ్రీ రామచంద్రయ్యను అరెస్టు చేసి అతని నుండి పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :— పట్టుకున్నది ఒక్క ప్రదేశంలోనేనా ఇంకా ఇతర ప్రదేశాలలో కూడా ఇట్లా జరుగుతున్నదని ప్రభుత్వానికి సమాచారం ఉన్నదా? వారు అసలు దొంగతనంగా ప్రింటు చేస్తున్నారా లేక గవర్నమెంటు ప్రెస్ వారు ప్రింటుచేసినవే వారి ద్వారా దొంగ తనంగా అమ్ముతున్నారా? ఎందుకంటే ఆ రేటులో ప్రయివేటు వారు ప్రింటు చేయడం చాల కష్టం. ఎందులో ఉంది కుంభకోణం?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అవి ప్రభుత్వ ప్రెస్‌లో ప్రింటు చేసినవి కావు దొంగతనంగా ప్రింటు చేస్తున్నారు. అన్ ఆథరైజుడుగా టెక్స్టు బుక్సు ప్రింట్ చేస్తే అటువంటి వారిమీద చర్య తీసుకోమని పోలీసు వారికి మేము వ్రాయడం జరిగింది.

40 a.m. శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇపుడు శ్రీ ఓంకార్ గారు అడిగిన దానికి సరైన సమాధానం రాలేదు. మనం విద్యార్థులకు చౌకధరలో పాఠ్యపుస్తకాలు అమ్మడానికి గవర్నమెంటు ప్రెస్‌లో ఏర్పాట్లు ఉన్నాయి. అటువంటి ప్రయివేటు ప్రెస్‌లో ప్రింట్ చేస్తే చాలా ఎక్కువ ఖర్చు అవుతుంది. అటువంటిది పరిస్థితులలో ప్రయివేటు వ్యక్తి రిస్కు తీసుకొని యీ పాఠ్యపుస్తకాలు ప్రింటు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది? ప్రయివేటు ప్రెస్‌లో ప్రింటు అయిన పుస్తకాలకు,

గవర్నమెంటు ప్రెస్‌లో ప్రింటు అయిన పుస్తకాలకు డిఫరెన్సు ఏమీ లేదన్న విషయం మంత్రిగారు కనుగొన్నారా? ప్రయివేటు ప్రెస్‌లో యీ గవర్నమెంటు పుస్తకాలు ప్రింటు చేసినపుడు ఆ వ్యక్తిని అరెస్టు చేసినా తరువాత బెయిల్ మీద విడుదల చేసారు. అతను బయట తిరుగుతున్నాడు. కాబట్టి యిపుడు మంత్రిగారు దీనిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ప్రయివేటు వ్యక్తి ప్రెస్‌లో గవర్నమెంటు పుస్తకాలు ప్రింట్ చేసిన మాట నిజమే. మా డిపార్టుమెంటు వారే ఆ విషయం కనుక్కొని అతనిమీద కేసుపెట్టి అరెస్టు చేయించారు. ఆ పుస్తకాలకు కొంత డబ్బు వస్తుందని ఆ వ్యక్తి ఆ విధంగా చేసారు. దానిమీద యిపుడు ప్రభుత్వం తగిన చర్య తీసుకుంటున్నది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఎంత తక్కువ క్వాలిటీ పేపరును వాడినా గవర్నమెంటు పుస్తకం వెలకు ప్రయివేటు ప్రెస్‌లో ప్రింట్ చేసి ఆ పుస్తకాన్ని గవర్నమెంటు ఫిక్స్ చేసిన రేటుకు అమ్మలేరు. అటువంటపుడు ప్రయివేటు ప్రెస్‌కు పేపరు ఎవరు సప్లయి చేసారు? గవర్నమెంటు పుస్తకాలకు వాడిన పేపరుకు, ప్రయివేటు వ్యక్తి వాడిన పేపరుకు ఏమైనా డిఫరెన్సు ఉన్నట్లు ఎక్స్‌పర్ట్సు చెప్పారా? ఈ కేసును మంత్రిగారు సి.బి.సి.ఐ.డి.కి రిఫర్ చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ఈ పట్టుబడిన పుస్తకాలు గవర్నమెంటు ప్రెస్‌లో ప్రింట్ కాలేదు. మా డిపార్టుమెంటు వారు వెళ్లి ప్రయివేటు ప్రెస్‌లో ప్రింట్ అవుతున్న వాటిని పట్టుకొని కేసు బుక్ చేసారు. దీనిమీద తగిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర :— ఈ పాఠ్యపుస్తకాలను యిల్లీగల్‌గా ప్రయివేటు వ్యక్తి ప్రింటు చేసారు. ఈ విధంగా ఎంతకాలంనుంచి సాగుతున్నది? ఈ విధంగా ప్రభుత్వ దృష్టికి మొదటి సారిగా యిది వచ్చిందా? లేక యిదివరకు కూడా యీ విధంగా జరిగిందా? మొదలు వచ్చిన వాటిమీద ఆ వ్యక్తులను ఎవరినీ అరెస్టు చేయడం జరగలేదు. ఈ విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరుఅయితే ఉన్నారో వారు కూడా యీ ప్రయివేటు ప్రెస్‌లో ప్రింట్ కావడానికి ప్రయివేటు వ్యక్తులను ఎంకరేజ్ చేసినట్లు మాకు ఇన్‌ఫర్మేషన్ ఉంది. కాబట్టి మొత్తం యీ విషయాన్నంతా పరిశీలించడానికి గాను సి. బి. సి.ఐ.డి. ఎంక్వయిరీ మంత్రిగారు చేయించడానికి అంగీకరిస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— మేము పోలీసువారికి యీ విషయం మీద ఇంటిమేషన్ యిచ్చాము. ఈ కేసు అంతాకూడా పోలీసు వారికే ఎంటరెస్టు చేసాము. పోలీసువారు ఎంక్వయిరీ చేస్తున్నారు. దీనిమీద సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయించడానికి కూడా మాకు ఏమీ యిబ్బంది లేదు.

శ్రీ ఏ. నరేంద్ర :— ఈ ప్రయివేటు ప్రెస్ వారు యీ పాఠ్యపుస్తకాలను ప్రింట్ చేస్తూ కొన్ని లక్షల రూపాయలతో కూడుకున్న బిజినెస్ చేస్తున్నారు. ఈ కేసు పోలీసులకు అప్పగించడం అనేది యిక్కడ సమస్య కాదు. ఇపుడు ప్రింట్ అయిన పుస్తకాలను సీజ్ చేసారా? దీనిమీద పెట్టిన కేసు ఏ విధంగా

నడుస్తున్నదో తెలియదు. అరెస్టు అయిన ప్రయివేటు ప్రెస్ ఓనర్ బెయిల్ మీద విడుదల అయినారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకో బోతున్నది? ఇటువంటివి యికముందు జరక్కుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :—తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము ఈ పాఠ్యపుస్తకాల బోగస్ ప్రింటింగ్ పని గవర్నమెంటు టెక్స్టు బుక్ ప్రెస్‌లో జరగలేదు ప్రయివేటు ప్రెస్‌లో యీ పని జరిగితే మా డిపార్టుమెంటు వారే దానిమీద యాక్షన్ తీసుకున్నారు. ఇకముందు ఇటువంటివి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— ఇంతకుముందు ప్రైవేటు ప్రెస్ వారికి యీ పాఠ్యపుస్తకాల ప్రింటింగు టెక్స్టుబుక్ ప్రెస్ డైరెక్టరుగారు యిచ్చేవారు. వారికి కొంత పేపరు కూడా యిచ్చేవారు. బ్లాకులు కూడా సప్లయిచేశారు. కాని యిపుడు గవర్నమెంటు ప్రెస్‌లోనే అన్ని పుస్తకాలు ప్రింటు జరుగుతున్నా యిదివరకు యిచ్చిన పేపరు, బ్లాకులు ప్రయివేటు ప్రెస్ వారిదగ్గరే ఉన్నట్లు మాకు సమాచారం అందింది. ఆ పేపరును, బ్లాకులను ప్రింటింగు ప్రెస్ డైరెక్టరు గారు తెప్పించుకున్నారా? నెగిటివ్స్, బ్లాకులు, పేపరు ప్రయివేటు ప్రెస్‌వారి వద్ద ఉండడంవల్లనే యీ విధంగా జరుగుతున్న మాట వాస్తవమా?

మిస్టర్ స్పీకర్ :—దీనికి సెపరేటు ప్రశ్న వేయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— 1985-86 సంవత్సరానికి ముందు 6, 7 తరగతుల పాఠ్య పుస్తకాలు ప్రయివేటు ప్రెస్‌లలో ప్రింటింగు జరిగేది. అపుడు బ్లాక్స్, నెగిటివ్‌లు ప్రయివేటు ప్రెస్‌వారికి యిచ్చారు. ఈ బ్లాకులను ప్రయివేటు ప్రెస్ వారు తయారు చేయలేరు. అటువంటపుడు ప్రయివేటు ప్రెస్‌లో వారికి యీ నెగిటివ్స్ ఏ విధంగా వచ్చాయి? ఈ గవర్నమెంటు పుస్తకాలు ప్రయివేటు ప్రెస్‌లలో ఏ విధంగా ప్రింటింగు జరిగిందనేది ఎంక్వయిరీ చేయించాలి దీనిమీద విద్యాశాఖాధికారులకు కూడ సంబంధం ఉంది కాబట్టి దీనిమీద సి. బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ వేస్తే అధికారులకు సంబంధం ఉందో లేదో బయటపడుతుంది. దీని మీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— గట్టు వేయడానికి, ఆక్రమించడానికి చూశారు. కృష్ణాజిల్లాలోని చల్లపల్లిలో "తెలుగు మాగాణి సమారాధన" క్రింద ఏకొండూరు, మైలవరం విస్సన్న పేట మొదలైనచోట్ల భూమిని పంచిన విషయం అందరికీ తెలిసినదే. ఆ కార్యక్రమాలు అమలు చేయడం లేదనేది సహేతుకం కాదు. హార్టికల్చర్ శాఖవారు చెట్లు పెంచే కార్యక్రమంకోసం వ్రాసారు. దానికి ఇవ్వాలా, పేదలకు పంచాలా అన్నది కలెక్టరుగారు చూస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు 'తెలుగు మాగాణి సమారాధన' విషయం కలెక్టరుగారికి వ్రాసారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాన్ని వ్యక్తులు చేస్తే చూస్తూ ఊరుకోవడము సమంజసం కాదు.

మిస్టర్ స్పీకర్ :— ప్రభుత్వ దృష్టికి మొదటిసారిగా తెచ్చారు. మిగులు భూమిని కౌలుకి ఇవ్వడానికి, ప్రభుత్వం కూడా వేయడానికి వీలు లేదు......

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ ప్రభుత్వం మళ్ళీ లీజ్ కి ఇవ్వడం లేదు. లీజ్ పీరియడ్ ఎక్స్పైర్ అయింది. "తెలుగు మాగాణి" క్రింద పంచడమా, లేక చెట్లు పెంచే కార్యక్రమం కోసం హార్టికల్చర్ రిక్వెస్ట్ చేసింది, దానిని కన్సిడర్ చేయాలా అనేది ఆలోచనలో ఉంది. ప్రభుత్వ పరిశీలనలో ఉంది, కానీ ఈ లోపలే ఆక్రమిస్తూ ఉంటే చర్య తీసుకోవడం తప్పు ఎట్లా అవుతుంది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—తోట పెంచదలచుకొంది ప్రభుత్వం అన్నారు. మొదటే మామిడి చెట్లున్నాయి. ఇంకా పెంచేదేమిటి? ఉన్నవి నరికి పెంచుతారా? అవి ఒ పేదలకు ఇస్తే ఒకటో, రెండో చెట్లు ఉంటే వారికి జీవనభృతి కలుగుతుంది కదా? స్వంత యజమాని అనుభవిస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వ భూమిని పేదలకు పంచకుండా, అతడే అనుభవించేట్లు చేయడమేమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు:—రాజేశ్వరరావు గారు, అమరనాథ రెడ్డి గారు ప్రభుత్వ భూములను సర్‌ప్లస్‌గా ఉన్నవాటిని కొందరికు ఇచ్చేదానికి లేదు. అన్నారు ఏ అధికారి ఇచ్చారో, ఎవరు దీనికి బాధ్యులో అన్నదానిపై ఎంక్వయిరి చేయిస్తాను అని చెప్పాను. ఈ 84 ఎకరాలను ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా చేయడం కోసం ప్రభుత్వం ఆలోచనలో ఉంది. దానిపైన తప్పకుండా మేము చర్య తీసుకొంటాము. ఈ పరిస్థితిలో ప్రజలు కొంత మంది అక్కడికి పోయి దానిని మేము ఆక్రమించుకొంటాము అంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేదు. 10-30 a. m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అయ్యా. అది కేవలం ఆక్రమించుకోవడం కాదు. పంచమని చెప్పారు. పంచమని చెప్పడం నేరం కాదు. ఆక్రమించుకోవడం అంటే అక్కడికి పోయి భూములను దున్నడం, చెట్లు కొట్టడం అవుతుంది శాసన సభ్యుడు తన విధులను నిర్వహించనివ్వకుండా భూమిని ఆక్రమించారనే నేరం పెట్టి క్రిమినల్ ప్రొసీజర్ కింద అరెస్టు చేయడం సమంజసం కాదు. కనుక అధ్యక్షా తమరు వారిని పిలిపించి ఈ సభలో పాల్గొనే విధంగా చేయండి. ఆ విధంగా చేయడంవల్ల ప్రయోజనంగా ఉంటుంది. సభ్యుల హక్కులను కాపాడవలసిన బాధ్యత మీపైన ఉంది. అదే విధంగా మంత్రిగారు కూడా ఇక్కడ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మంత్రిగారు చట్ట విరుద్ధంగా పోయారు. ప్రభుత్వమే చట్టవిరుద్ధంగా పోవడంవల్ల ప్రజలు కొంత మంది చట్ట విరుద్ధంగా పోవడానికి అవకాశం కలుగుతున్నది. దానిని చక్కదిద్దవలసిన అవసరం ప్రభుత్వం పైననే ఉన్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అసలు ఆయనకు బెయిలు ఇస్తాము అన్నప్పుడు ఆయన రెఫ్యూజ్ చేసారు.

మిస్టర్ స్పీకర్ :— రాఘవరెడ్డి గారూ మనం కూడా టెక్నికాలిటీస్ మీద డిపెండు కాకుండా అసలు వాస్తవాలు వాస్తవాలు ఏమిటి ? ప్రభుత్వం ఏ పరిస్థితులలో ....

శ్రీ వసంత నాగేశ్వర రావు:—అధ్యక్షా, ప్రజలకు మొత్తంగా ఉపయోగపడడం కోసం ప్రభుత్వం సీరియస్‌గా కన్సిడర్ చేస్తున్నది. పేద ప్రజలకు బాధ పెట్టడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎవరికో తక్షణం దానం చేయడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎవరో కొంతమంది పోయి ఆక్రమించు కుంటాము అంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, ఇందులో ఆయన అరెస్టు ఒకటి, భూమి సమస్య ఒకటి, ఈ రెండూ ఇన్‌వాల్వ్ అయి ఉన్నాయి. భూములను పంచమని సోషలిజాన్ని తేము కాని చెప్పేవాళ్ళు ఎవరు కనిపించడంలేదు. ఆ ఉద్దేశం......

శ్రీ వసంత నాగేశ్వరరావు:—ఈ సంవత్సరంలో వేలాది ఎకరాలు కృష్ణా జిల్లాలో పంచి పెట్టాము.

శ్రీ వెంకటపతి:—పంచి పెట్టలేదని మేము అనడం లేదు. ఈ సంభావనలు, సమారాధనలు పేదలకు వస్తుందా అనేది ప్రశ్న? ఒకవేళ ఇచ్చినా, అది కూడా సంభావన ద్వారా ఇచ్చేది కాదు. సంభావన అనేది జరిగి ఉంటే ఈ 81½ ఎకరాల కోసం ఇంత గోల జరిగేది కాదు. తప్పుని సరి అయితే, ఏ ప్రభుత్వం అయినా, అఖరికి మా ప్రభుత్వం అయినా ప్రజలు చైతన్యవంతులయ్యి వ్యతిరేకంగా చేస్తే తప్పే....

శ్రీ వసంత నాగేశ్వరరావు :—కృష్ణా జిల్లా కమిటీ సభ్యులు మమ్ములను అభినందించారు.

శ్రీ పి. వెంకటపతి:—ఇక్కడ అభినందించారా లేదా అనేది కాదు సమస్య. అభినందించవలసి వస్తే ఎవరయినా అభినందిస్తారు. సమస్య ఏమిటి అంటే—84 ఎకరాల మిగులు భూమి ఉంది. 4 సంవత్సరాలుగా పంచలేదు అన్నారు. నాలుగు సంవత్సరాలుగా పంచనందుకుగానూ ప్రజలు విసుగు చెందుతారు, ప్రజలను విసిగించ వద్దు అని వారు, వారి పార్టీ వారే అనేక సందర్భాలలో చెబుతూ వస్తున్నారు. ఆ విషయాన్ని వారు కూడా తెలుసుకోవాలని కోరుతున్నాను. నాలుగు సంవత్సరాల పాటు మిగిలి ఉన్న భూమిని పేద ప్రజలకు పంచకుండా తిరిగి భూస్వాములు ఉపయోగించుకోవడం, లేదా వారిప్రక్కన ఉన్న వారు ఉపయోగించుకోవడానికో ప్రభుత్వం సహాయ పడుతున్నప్పుడు, వారు అక్కడికి వెళ్లడం న్యాయం, అని చెబుతున్నాను. భూములను పంచమని కోరడం న్యాయం. మిగులు భూమిని పంచవలసిందే. 'గాట్లో గడ్డి మీద కుక్క పడుకుని ఉన్నట్లు' అది తినదు దానికి పనికి రాదు ఆవును తిన నివ్వదు అన్న చందంగా ఉంచేదానికి అధికారం ఎవరు ఇచ్చారు? భూములను పంచకుండా తాత్సారం చేయడమే కాకుండా ఈ మూడు సంవత్సరాలుగా తమరు ఏమీ చేయకపోగా ఈ భూములను పంచుతారా లేదా అని అడగడానికి వెళ్లినదానికి కేసు పెట్టడం జరిగింది. నాగలి లేదు దున్నడానికి, ఇంకా 400 మంది పోయినా వాళ్ల మీద కేసు పెట్టడం జరిగేది కాదు. కేసు ఎందుకు పెట్టారు? భూమిని పంచమన్నందుకు మీరు కేసు పెట్టారు. ఎం. ఆర్. ఓ. ఆఫీసు ముందుకు వెళ్ల వచ్చు అంటున్నారు. హోం మినిష్టరు గారి దగ్గరకు వెళ్లవచ్చు అంటున్నారు. ఈ ఆఫీసుల ముందుకు వెళ్లితే అరెస్టు చేయరా? ఈ సందర్భంలో నేను మనవి చేసేది అక్కడ భూమి పంచమని కోరారు తప్ప, రామయ్య గారు దొంగతనం చేయడానికి గానీ, రామయ్య గారి స్వంతానికి గానీ ఆ భూమి స్వాధీనం చేసుకోవడానికి పోలేదు. మంత్రిగారు చెప్పిన దానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వం మరింత చురుకుగా వ్యవహరించి సంభావన

ఇళ్ళు దలచుకుంటే దానికి ముహూర్తం పెట్టమని అడగడానికి వెళ్లిన దానికి ఈ ముహూర్తం పెడుతున్నారు మంత్రిగారు. ఇది చాలా అన్యాయం. తక్షణమే తమరు డైవర్ట్ చేయవచ్చు హత్యలు, హత్య కేసులు ఉన్నటువంటి వారినే శాసన సభలో పాల్గొనడానికి బెయిలు మీద కాకుండా, స్పీకరుగారి ఆదేశం ప్రకారం సభకు హాజరయ్యే హక్కును రక్షించడం ఇదివరకు జరిగింది. నేను మనవి చేసేది ఏమంటే వారు ఉపసంహరించుకొంటారో లేదో వారికే వదిలిపెడదాము. కనుక సభ్యుని ఈ సభకు హాజరయ్యే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఆదేశించాలని తమరిని కోరుతున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు:— అధ్యక్షా, భూమిని ఆక్రమించుకోవడానికి వెళ్లారు అనేది మంత్రిగారి ఆరోపణ. ఆక్రమించుకోవడం అంటే ఏమిటి? అక్కడికి పోయిన వారు ఆ భూములను ఆక్రమించుకోవడానికి పోలేదు. 34 ఎకరాల భూమి పంచడానికి వీలయినది అని చూపించడానికి, ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి మాత్రమే వెళ్లారు. ఎం.ఆర్.ఓ. ఆఫీసు ముందుకు కలెక్టరు ఆఫీసు ముందు కూర్చుంటే అభ్యంతరం లేదు అంటున్నారు. అక్కడికి పోయి కూర్చున్నారు కనుక అభ్యంతరం లేదు అంటున్నారు అప్పుడు సి.పి.ఎం. వారు కలెక్టరు ఆఫీసు ముందు కూర్చుంటే వందలాది మందిని అరెస్టు చేయించింది ఈ మంత్రిగారే. మార్క్సిస్టు పార్టీ వారు భూమి మీద పోయి కూర్చుంటే తప్పు, ఎం. ఆర్. ఓ. ఆఫీసు ముందు కూర్చుంటే ఫర్వాలేదు అంటున్నారు. అసలు ఆ భూమి ఆక్రమించుకోవడానికి కాదు వారు వచ్చింది. ఈ భూమి లీజ్‌కి ఇచ్చింది ఇల్లీగల్ అనేది వాస్తవం అయినప్పుడు, ఇల్లీగల్‌గా 3 సంవత్సరాల పాటు లీజ్‌కు ఇవ్వడం అనేది ఇల్లీగల్ పని అని ప్రభుత్వ దృష్టికి మూడు సంవత్సరాలుగా రాని దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడానికి, కౌలుకు ఇవ్వడం తప్పు అని చెప్పడం కోసం వెళ్లారు. ప్రజలకు పంచవలసిందిగా కోరడం కోసం వెళ్లారు. ఇది ఆక్రమణ కాదు. లీజ్‌కు ఇవ్వడం ఇల్లీగల్ కనుక దానిని అనుభవించే హక్కు అతనికి లేదు. ప్రభుత్వానిది తప్పు, రామయ్యగారిది తప్పు కాదు. ఇల్లీగల్‌గా ఇంకొకరు అనుభవించడానికి వీలు లేదని కోర్టు ప్రకటించిన తరువాత ప్రభుత్వం జోక్యం కలుగ జేసుకోకుండా ఈ మూడు సంవత్సరాలుగా ఎందుకు ఊరుకొంది? ప్రభుత్వమే ఆలోచించాలి రామయ్యగారు ఏ తప్పు చేయలేదు కనుక వారిని ఈ సభలో పాల్గొనడానికి పిలిపించవలసిందిగానూ, స్పీకరుగారు జోక్యం చేసుకోకుండా ప్రభుత్వమే ముందుకు వచ్చి ఆ విధంగా చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి — అధ్యక్షా, భూ సంస్కరణల చట్టం ప్రకారం, ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసిన ఏ వ్యక్తి గానీ, అధికారి గానీ అతడు శిక్షకు అర్హుడు. ప్రభుత్వంలో బాధ్యత కలిగిన మనిషిగా ఏ ప్రభుత్వం కానీ, ఇప్పటి ప్రభుత్వం ఉన్నా, అంతకు ముందు ప్రభుత్వం ఉన్నా కానీ, ఎక్సెస్ ల్యాండును కౌలుకు, చట్టానికి వ్యతిరేకంగా, చట్టానికి సంబంధం లేకుండా ఇవ్వడం చట్టవ్యతిరేకమయిన చర్య దీనిని ఈ శాసనసభ ముగింపు అయ్యేలోగా, దానికి బాధ్యులయిన వారిమీద, వారు అధికారులయినా అనధికారులయినా వారిగురించి ఈ శాసనసభలో

చెప్పవలసిన బాధ్యత తమరి పైన ఉంది. బాధ్యులయి వారిని ఎవరినయినా సరే శిక్షించవలసిన అవసరం ఉంది ఇది కాకుండా తమరు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరములయిన తరువాత కూడా ఇంతకు మునుపు ప్రభుత్వం ఒకవేళ పొరపాటున అధికార దుర్వినియోగం చేసి ఉంటే దానిని సర్దుబాటు చేసి, చట్ట వ్యతిరేకమయినది ఇంతకు ముందు ప్రభుత్వం చేసి ఉంటే చట్టానికి అనుకూలంగా తీర్చి దిద్దవలసిన అవసరం ఈ ప్రభుత్వం పైన ఉంది ఈ మూడు సంవత్సరాలుగా చూసీ చూడనట్లు ఉండవలసిన అవసరం ఏమి వచ్చింది? ఈ
10-40 a.m. సభకు వివరించవలసినదిగా కోరుతున్నాను. ఇది గాకుండా ఏ శాసన సభ్యుడు అయినా కానీ అంటే కమ్యూనిస్ట్ శాసన సభ్యులు కానీ, తెలుగుదేశం శాసన సభ్యులు కానీ లేదా కాంగ్రెస్ శాసన సభ్యులు కానీ ఆ భూమిని కేవలం పేదలకు ఎక్సెస్ ల్యాండ్ అని చూపించేదానికి పోయినంత మాత్రాన అతనిని నిరంకుశ చర్యగా అరెస్ట్ చేసి శాసనసభకు వచ్చే అవకాశం లేకుండా చేసి తనకు వున్న అధికారాలను, ప్రజలు తనకు యిచ్చిన అధికారాలను అతడు సద్వినియోగపరచుకోకుండా, వినియోగపరచకోకుండా చేసిన ఆ అవినీతి పరమైన అధికారిని ప్రభుత్వం ఏమి శిక్షిస్తుందని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు రెండు ప్రశ్నలు వున్నాయి మెయిన్ కన్సిడరేషన్ అరెస్టు గురించి వేరే లీగల్ యాక్సెప్ట్ బైటపడినవి, అసలు చట్ట విరుద్ధంగా జరిగింది. కౌనెన్సీ యాక్ట్ క్రింద లీజు యివ్వడానికి వీలులేదు కాబట్టి వీటిని ఆలోచించాలి. రెవిన్యూ మంత్రిగారు ఆలోచించాలి. ఇది ఇల్లీగల్ అరెస్ట్ అన్నది సబబుకాదు అక్కడ మిస్‌చీఫ్ ఏమి జరగలేదు నాగలితో దున్నడం కానీ చెట్లు కొట్టడం కాని జరగలేదు

శ్రీ వసంత నాగేశ్వరరావు :— చిత్తం. తమరు అన్నట్లు రెండు పాయింట్లు వున్నాయి. ఇప్పుడు అక్కడ వున్న దానిలో మూడవ తారీఖునసే మార్కిస్టు, కమ్యూనిస్టు పార్టీవారు ఆందోళన ప్రారంభించారు.

మిస్టర్ స్పీకర్ :— దీని యింపార్టెన్స్ ఏమిటంటే ఒక శాసన సభ్యుడిని సెషన్‌లో వున్నప్పుడు కూడా రిమైన్ చేయడం జరిగింది. చాలా ఆందోళనగా వున్నది. దానిని గురించి ఏమయినా చెప్పాలి

శ్రీ వసంత నాగేశ్వరరావు:—మూడవ తారీఖున నుంచి ఆ ప్రాంతంలో ఆందోళన ప్రారంభించారు ఎనిమిదవ తారీఖున ఆ భూమిని ఆక్రమిస్తున్నామని స్పష్టంగా చెప్పారు. దానిలోకి ఎంటర్ అయ్యారు. అప్పుడు పోలీసులు దానిలో ఇంటర్‌ఫియర్ అయినారు. ఇంతకుముందు అమరనాథ్ రెడ్డిగారు ఒక ప్రశ్న వేశారు ఈ లీజు ఎక్స్‌పైర్ అయినతరువాత మరో లీజు క్రింద మనం చర్య తీసుకున్నాము. అది ప్రజలకు ఏ రకంగా వుపయోగ పడాలి అనేది ప్రభుత్వం ఆ రకంగా పంచడం కోసమే. ఇందుకోసం లీజుకు యివ్వాలనో....

శ్రీ ఎం. రామకృష్ణారావు :—లీజు ఎక్స్‌పైర్ అయ్యేదాకా ఎందుకు వున్నారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మధ్యలో ఇంటర్ ఫియర్ కాకూడదు గదా ?

( ఇంటరప్షన్ )

శ్రీ పి. వెంకటపతి :—చర్చకు తమరు పర్మిషన్ యివ్వండి. మేమంతా కూడా సమగ్రంగా చర్చలో పాల్గొంటాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—మేము బెయిల్ యిచ్చాము. ఆయన బెయిల్ కు నిరాకరించారు.

( ఇంటరప్షన్ )

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— బెయిల్ అక్కరలేదు. నేరము చేయనప్పుడు బెయిల్ ఎందుకు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—దానిని అక్రమించడానికి పోయారు కాబట్టి.

మిష్టర్ స్పీకర్ :—ఇప్పుడు యిది పొలిటికల్ ప్రాబ్లెం, క్రిమినల్ యాక్టివిటీ కాదు. మీరు అంతా టూ టెక్నికల్ గా పోవడానికన్నా ఏదయినా ఆలోచించాలి. ఐ యామ్ నాట్ కంపైలింగ్, ఆర్ సజెష్టింగ్ ఎనీ థింగ్. ఇది రొటేషన్ యాక్టివిటీ కాబట్టి సభ్యులు ఏదో ఐ.పి.సి. అనో....

( ఇంటరప్షన్ )

శ్రీ వసంత నాగేశ్వరరావు :—హౌజ్ లో వున్నప్పుడు అరెస్టు చేయడం కాదు అధ్యక్షా. 7, 8 తారీఖులలో అది జరిగింది. ఆ రోజున ఆయన భూమిని అక్రమించడానికి 400 మందితో సహా లోపలకు వెళ్ళాడు. వీరితో సహా....

మిష్టర్ స్పీకర్ :—రిపోర్ట్ యిచ్చిన దానిలో యిది రొటీన్ గా చేసిన పని. గవర్నమెంట్ చేసినది కాదు. గవర్నమెంట్ డైరక్షన్ తో చేసిన పని కాదు. ఆయనను రిమాండ్ లో పంపడం కానీ, జుడీషియరీ కస్టడీలో పంపడం కానీ ఏదయితేనేమీ నోటీసుకు వచ్చింది కాబట్టి దీనిని ఆలోచించి చర్య తీసుకోవాలి తప్పితే ఏదో పోలీసు సబ్ ఇనస్పెక్టర్ చేసినది కాబట్టి అపెక్స్ అయిందని ఆలోచించకుండా....

శ్రీ వసంత నాగేశ్వరరావు :—వారు అడిగేది కేసు విత్ డ్రా చేసుకోమని.

శ్రీ పి. వెంకటపతి:— ఒకడు ఏమో మీ అమ్మను ఎప్పటి నుంచి కొట్టడం మానివేసావు అని అంటే వాడు పొరపాటున చాలా రోజులనుంచి కొట్టడం మాని వేసానన్నాడు. అంటే కొంత కాలం కొట్టినట్లుగా భావన వచ్చేసిందన్నమాట. ఇలా వుంది. లేకుంటే ఆయన నేరము చేయలేదు అని అంటే బెయిల్ తీసు కోమంటే ఏమిటి అర్థం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— సమస్య ఏమిటంటే మూడవ తేదీ అని చెప్పారు ఇంతవరకు ఇచ్చిన లీజు ఇల్లీగల్. ఇప్పుడు ప్రభుత్వం మరల ఇంకో పద్ధతిలో చక్కజేయబోతున్నారు. ప్రభుత్వాని చెప్పినా కూడా పట్టించుకోకుండా చేయకుండా వూరుకుంటే ఆ భూమి మీదికిపోయి అక్కడ నిలబడి చెప్పడం తప్ప ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం తప్ప; యింకొకటి రాదు. దానిని ఈ విధంగా ఇంటర్‌ప్రిట్ చేయడం సరైనది కాదు గవర్నమెంట్ ల్యాండ్‌లోకి శాసన సభ్యుడు ఎంటర్ అయితే, ట్రెస్‌పాస్ అని ఆ ఎంటర్ అయిన దానిపై ఏదయితే కేసు పెట్టిన తప్పు. దయచేసి దానిని విత్‌డ్రా చేసుకొని ఆయనను వదిలి వేయాలి. లేదా కనీసం స్పీకర్ గారు శాసన సభ జరిగే రోజులలో అయినా వారు శాసన సభలో హాజరు అయ్యేటట్లు చూడాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, నేను రాఘవరెడ్డిగారితో, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకొంటానని మనవిచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— ఇది పార్టీకి సంబంధించినది కాదు

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, మీ అనుమతితో మాట్లాడుతున్నాను. ఇది ఒక ప్రధానమైన, రాష్ట్ర వ్యాప్తమైన సమస్య కాబట్టి ఈ పాతూరి రామయ్య గారిని తక్షణం ఎలాంటి షరతు లేకుండా విడుదలచేసి, శాసన సభ ప్రారంభములోనే ఇక్కడ కూర్చోబెట్టవలసిన నైతిక బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద వుండినది. అది ప్రభుత్వం నిర్వహించలేదు నేను ప్రభుత్వానికి ఒకటి మనవిచేస్తున్నాను. ఒకనాడు వుప్పు తయారు చేసినందుకు వుప్పు సత్యాగ్రహంలో నేరస్థుడిగా చిత్రీకరించిన దేశం. ఒకనాడు విదేశీ వస్త్రాలను కాల్చిపారవేస్తూ వుంటే దేశద్రోహులని లేకపోతే దుర్మార్గము చేసినారని ఐ.పి.సి. క్రింద శిక్ష వేసిన ప్రభుత్వాన్ని చూసినాము. ఈనాడు సంఘం, సమాజం కోరుతున్నట్లు పరిశుభ్రమైన దేశభక్తియుతమైన భూ సంస్కరణ కార్యక్రమాన్ని నిర్వహించమని మీతో చెప్పడానికి మేము సత్యాగ్రహం చేస్తే నేరస్తుడిగా శిక్ష వేస్తే ఎట్లా? కౌంటులలో వేస్తామంటే అది అభినందించలేదా? ప్రకాశం జిల్లా అనగానిపల్లిలో భూమిని ఆక్రమించలేదా? కృష్ణా జిల్లాలో ఆక్రమించలేదా? మీరే సమారాధన చేయలేదా? మీరు అంగీకరించినా, ఆమోదించినా, దేశం అంతా కోరుతున్న భూసంస్కరణలో తక్షణం నిర్వహించడానికి. ఎత్తి చూపించడానికి ఈనాడు శాసన సభ్యులు, భారత కమ్యూనిస్ట్ పార్టీ వారు, మార్క్సిస్టు పార్టీ వారు, ఇంక ఇతర దేశ భక్తులు ఒక ధర్మముగా నిర్వహిస్తూ వున్నప్పుడు ప్రభుత్వం ఆ దృష్టితో చూచి వారికి ఈ రోజు సంప్రదించి పంపండి. ప్రభుత్వ చట్టప్రకారం, నిర్ణయం ప్రకారం వారిని అర్హులుగా చేయాలి. అలా చేసివుంటే వీరు ఆక్రమించే వారు కాదు. వారు దున్నుకోడానికి పోలేదు ఇండ్లు కట్టుకోడానికి పోలేదు. ఆ సమస్యను ఎత్తి చూపించేదానికి పోయారు కాబట్టి దానిని రాజకీయ ప్రాధాన్యతతో గమనించవలసిన అవసరముందని కోరుతున్నాము కాబట్టి మీ వైపు

మార్పు తీసుకోనివచ్చి సిద్ధాంతరీత్యా ప్రభుత్వం ఒప్పుకొని భూ సంస్కరణలను ఆచరణలో అమలు పరచాలని సవినయంగా మీ దృష్టికి తీసుకవస్తూ తక్షణం రామయ్యగారిని శాసన సభలో కూర్చోబెట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— నేను ఎగ్జామిన్ చేసి చర్య తీసుకొంటాను.

## Calling Attention to Matters of Urgent Public Importance

re : Victimisation of Teachers who Participated in the Strike in March, 1986.

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, పాఠశాల ఉపాధ్యాయులు 6-3-1986 నుండి సమ్మె ప్రారంభించారు, ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకొని 25-3-1986 ఉదయం నుండి సమ్మెను ఉపసంహరించుకొన్నారు. కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం సమ్మెకాలంలో ఉపాధ్యాయుల 19 రోజుల గైరుహాజరు కాలాన్ని క్రమబద్ధం చేయడమయింది. అందులో నిబంధన వున్న చోటల్లా అర్హత మేరకు 7 రోజుల గరిష్ఠ పరిమితికి లోబడి ప్రత్యేక ఆకస్మిక సెలవునూ మిగతా 12 రోజుల కాలాన్ని ఆర్జిత సెలవుగానూ వారు వినియోగించుకోవడానికి అనుమతిస్తూ ఆ విధంగా క్రమబద్ధం చేయడమయింది. ఆర్జిత సెలవు లేని పక్షంలో సమ్మెకాలాన్ని వేతన నష్టంపై అసాధారణ సెలవుగా పరిగణించడమవుతుంది. పై వాస్తవ విషయాల దృష్ట్యా ఆ విధంగా సెలవు వేతనాన్ని డ్రా చేయడానికి వీలులేదు ఆ విధంగా డ్రా చేయాలంటే వ్యక్తిగతంగా ఉపాధ్యాయులకు పైన సూచించిన విధంగా సెలవును మంజూరు చేస్తూ ఉత్తరువు వుండాలి. అలా చేయలంటే కొంత వ్యవధి కావాలి. అంతేకాకుండా, వేతనాల విడుదలకు ఉపాధ్యాయుల సంస్థలు చేసిన విన్నపాల దృష్ట్యా ఈ క్రింది విధంగా సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వేతనాలను క్లెయించేసి పంపిణీ చేయడానికి వీలుగా ఆదేశాలు జారీ అయ్యాయి.

(i) 1986 మార్చి నెలలో 19 రోజుల వేతనం (విధి నిర్వహణకాలం + అనుమతించిన ప్రత్యేక ఆకస్మిక సెలవు) మామూలుగా డ్రా చేయాలి. ఎప్పటి మొత్తరుగానే బకాయిలను వసూలు చేస్తూ నికర వేతనాన్ని మాత్రమే పంపిణీ చేయాలి.

(ii) 1986-మార్చిలో మిగతా 12 రోజుల సమ్మెకాలానికి సంకీర్ణ బిల్లుపై అడ్వాన్సుగా 12 రోజులకు వచ్చే వేతనాన్ని డ్రా చేయాలి సమ్మెకు పూర్వం చెల్లించిన రేట్లు అంటే 1986-ఫిబ్రవరి మాసంలోని వేతన రేట్ల ప్రకారం ఆ విధంగా డ్రా చేయాలి. ఉపాధ్యాయులకు తగు విధంగా సెలవు మంజూరు అయిన తరువాత ఈ అడ్వాన్సును సవివరమయిన బిల్లుతో సర్దుబాటు చేయాల్సి వున్నందున అలా డ్రా చేయాలి.

(iii) సంబంధిత అధికార్లు 1986 ఏప్రిల్‌లో తప్పనిసరిగా ఉపాధ్యాయులకు సెలవు మంజూరు చేయాలి. సంకీర్ణ బిల్లుపై రెగ్యులరు సర్దుబాటు బిల్లును డ్రా చేయడం ద్వారా అవసరమయిన సర్దుబాటులను చేపట్టాలి.

(iv) ఉపాధ్యాయులలో ఎవరయినా 12 రోజుల సమ్మె కాలానికి సెలవు (ఆర్జిత సెలవు) కు అర్హులు కాని పక్షంలో దానిని అసాధారణ సెలవుగా పరిగణించాలి. ఈ విషయంలో ఆ కాలానికి చెల్లించిన అడ్వాన్సును 1986 ఏప్రిల్ మాసానికి చెల్లించదగు వేతనం నుండి వసూలు చేయాలి.

(v) ఎట్టి పరిస్థితులలోనయినా సర్దుబాటు బిల్లును 1986 ఏప్రిల్‌కు మించి జాప్యం చేయరాదు.

ఆ ప్రకారంగానే, వెంటనే అవసరమయిన చర్య తీసుకొని పై విధంగా వేతనాలను పంపిణీ చేయవలసిందిగా డ్రాయింగు, పంపిణీ అధికార్లను కోరడమయింది.

పై ఆదేశాల తరువాయిగా, సంకీర్ణ బిల్లుపై అడ్వాన్సుగా డ్రా చేసి సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు చెల్లించిన వేతనాన్ని 1986 మే, జూన్, జూలై మాసాల నిమిత్తం సంబంధిత ఉపాధ్యాయుల వేతన బిల్లుల నుండి మూడు నెలసరి వాయిదాలలో వసూలు చేయాలన్న మేరకు తదుపరి ఆదేశాలు జారీ అయ్యాయి. ఎట్టి పరిస్థితులలోను సర్దుబాటు బిల్లులు 1986 జూలైకు మించి జాప్యం చేయరాదు.

ఉపాధ్యాయ సంస్థలు చేసిన పెక్కు విన్నపాలను పురస్కరించుకొని 10-7-1986 న విద్యాశాఖ కార్యదర్శి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మిగతా 12 రోజుల సమ్మెకాలాన్ని 'ఖాతాలో లేని సెలవు'గా పరిగణించవలసిందిగా ఉపాధ్యాయ ప్రతినిధులు కోరారు. ఈ విన్నపం ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఆంధ్రప్రదేశ్ కళాశాల ఉపాధ్యాయుల సంస్థల సమాఖ్య బ్యానరు క్రింద ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల ఉపాధ్యాయులు 20-2-1986 నుండి సమ్మె ప్రారంభించారు. వారు 24-3-1986 వరకు తమ ఉద్యమాన్ని కొనసాగించారు. వేసవి సెలవుల కోసం 27-3-1936 నుండి కళాశాలలను మూసి వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లోగా ఫ్యాక్టా కార్యవర్గ సభ్యులు, వారివారి కళాశాలల్లో చివరి పని రోజున అంటే 25-3-86 న చేరిపోయి కళాశాలకు హాజరైనట్లుగా హాజరుపట్టీలో సంతకం చేయవలసిందిగా పిలుపు ఇచ్చారు. 25-3-86 న వారు కళాశాలల్లో చేరిపోయినప్పటికి ఆందోళన కొనసాగుతుందని కూడా వారు ప్రకటించారు. సమ్మెను విరమింపజేసే చివరి ఒప్పందం 4-4-1986 ప్రభుత్వం, ఫ్యాక్టా సభ్యుల మధ్య కుదిరింది. ఫ్యాక్టా కార్యవర్గ సభ్యులు ఆందోళనను, సహాయ నిరాకరణను కొనసాగించినందున 25-3-86 నుండి 4-4-86 వరకు గల కాలాన్ని ప్రభుత్వం సమ్మె కాలంగా పరిగణించింది.

ఈ క్రింది విధంగా సమ్మె కాలానికి సెలవును మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరుకు ఆదేశాలు జారీ చేసింది.

(ఎ) 7 రోజులకు ప్రత్యేక అవసర సెలవు.

(బి) మిగిలిన కాలాన్ని ఆర్జిత సెలవు, ఎవరి ఖాతాలో నైనా ఆర్జిత సెలవు లేనట్లయితే, ఆ కాలాన్ని వేతన నష్టంపై అసాధారణ సెలవు.

బదిలీల విషయంలో, ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయుల సాధారణ బదిలీలు మామూలు క్రమంలో జరిగాయని నేను తెలియజేస్తున్నాను. ఈ సాధారణ బదిలీల్లో కొందరు కార్యవర్గ సభ్యులు కూడ ఉండి ఉండవచ్చు. ఏమైనప్పటికీ, విజ్ఞాపన చేసుకుని వారు కొత్త ప్రదేశంలో రిపోర్టు చేయనట్లయితే వారిని అంతకు ముందు పనిచేసే ప్రదేశానికి తిరిగి బదిలీ చేయడం అయింది. ఇతర విషయాల్లో ఉత్తర్వుల కై ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు దానిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. బదిలీ చేసిన భార్యా/భర్తలలో ఒకరినుండి, వికలాంగులనుండి విజ్ఞపులు అందాయి. వాటిని పరిశీలించి వారిని వారి పాత ప్రదేశాలకు లేదా వారికి వీలుగా ఉన్న ప్రదేశాలకు పోస్టింగు ఇవ్వడం జరిగింది.

వరుసగా 25-3-1986, 4-4-1986 తేదీలలో ఉపాధ్యాయులు, లెక్చరర్లతో కుదిరిన ఒప్పందాలను పూర్తిగా అమలు చేయడం జరుగుతుందని, ఏ విషయంలోను ప్రభుత్వం ఒప్పందాలను అమలు పరచకపోవడం జరగదని నేను తెలియజేస్తున్నాను. ఉద్యోగుల సహేతుకమైన కోర్కెలను తీర్చడానికి ప్రభుత్వం సానుభూతితో తన శాయిశక్తులా ప్రయత్నిస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఇదివరకు సమ్మె సందర్భంలో కూడా 10-50 a.m
మన శాసనసభ ముందు యీ విషయాలు చాలా వచ్చాయి. సమ్మె విషయంలో మంత్రిగారికి ఒక దురవగాహన ఉంది. సమ్మె చేస్తే-ఒక భూస్వామి నాకు వీళ్ళు ఎదురు తిరుగుతారా అని ఆలోచించినట్లు-కక్షతో ఆలోచిస్తునట్టుగా కనబడు తున్నది. మంత్రిగారు టీచర్సు విషయంలో యిదే విధంగా ఆలోచిస్తున్నారు. ఇది పూర్తిగా తప్పు అని నేను చెబుతున్నాను. ఈ దేశంలోనేకాదు, యీ ప్రపంచంలో వున్న ప్రతి మనిషికి సమ్మె హక్కు అన్నది ఒక గుర్తింపబడిన హక్కు అన్నది బహుశా మంత్రిగారికి యీ ప్రజాస్వామ్యయుతమైన పరిపాలనా విషయం తెలియదని అనుకోవాలా; లేక ఏమనుకోవాలో నాకు అర్థం కావడం లేదు. సమ్మె చేసిన నాటి నుంచి యీనాటి వరకూ సమ్మె చేసినవారిపై కక్ష సాధించే వైఖరి మంత్రిగారికి వుండడం చాలా దురదృష్టకరమైన విషయం. పిల్లి కూడా మూలకు నెట్టి కట్టెతో కొడితే విధిలేక పైన పడుతుందనేది సామెత. మంత్రిగారు ఎందువలన యీ విధమైన వైఖరి తీసుకున్నారో అర్థంకావడంలేదు.

అధ్యక్షా, సమ్మె విరమించిన నాడు ఒక ఎగ్రిమెంటు అయింది. ఆ ఎగ్రిమెంటుకు సంబంధించి ఒక్క కాగితమైనా యివాళ్టికికూడా కదిలిందో, లేదో మంత్రిగారిని ఆ డిపార్టుమెంటు వైపు చూడమనండి. ఒక్క కాగితం కూడా లేదు. ఎగ్రిమెంటుకు సంబంధించి ఒక్క కాగితం కూడా కదలకపోగా, దానికి ప్రత్యామ్నాయంగా మరొకవైపున ఎదురు దాడి జరుగుతున్నది. ఇప్పుడు మంత్రిగారు చెబుతున్నారు-మేము ట్యూషన్సు అరికట్టడం కోసం చర్యలు తీసుకుంటున్నాము, అని. అది హర్షించవలసిందే, అయితే యీ ట్యూషన్సు అరికట్టడానికి గాను గత రెండు మూడు సంవత్సరాల నుంచీ చర్యలు తీసుకుంటే మేము సంతోషించే వారం. కాని, సమ్మె జరిగిన తెల్లవారి నుండీ దొంగవాడి యింటో సోదా చేసినట్టు చేస్తుంటే దీనిని అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలంటారా; లేక వారిని హ్యూమిలియేట్ చెయ్యడమంటారా? ప్రజలేమనుకుంటారో ఆలోచించమని నేను చెబుతున్నాను. నిజంగా, మీకు ఆ కోర్కె వుంటే, నిజాయితీగా, సమ్మెతో సంబంధం లేకుండా యికముందు నుండీ యిటువంటి చర్యలు తీసుకుంటే మేము దానిని బలపరచేవారమని చెబుతున్నాను. కానీ, ఇప్పుడు యిటువంటి చర్యల ద్వారా వారిని అవమానపరచే పద్ధతులలో వ్యవహరించడం మాత్రం సరి కాదు. ఆ తరువాత, ఒక్కసారిగా 1760 మందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. కారణమేమిటి? గత రెండు మూడు సంవత్సరాలుగా లేని ఆలోచన ఒక్కసారికి ఎందుకు వచ్చింది? అందులోను భార్యాభర్తలు వుంటే యీ భార్యను తీసికెళ్లి అక్కడ వేశారు, ఆ భర్తను మరొకచోట వేశారు. భర్తను అక్కడ వేసి, భార్యను యిక్కడ వేసిన-యిటువంటి ట్రాన్స్‌ఫర్స్ కేసులు ఒకటి కాదు, ఎన్నో వున్నాయి, కావాలంటే పేర్లతో సహా నేను చెబుతాను. భార్యాభర్తలను విడదీసి, ఆ సూత్రానికే విరుద్ధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. యివన్నీ మంత్రిగారికి కీర్తి తెచ్చే విషయాలు కావున నేను చెబుతున్నాను. 25వ తేదీన, వారు జాయిన్ అయితే, ఏప్రిల్ 4 దాకా పనిలో వున్నట్లు వారు జాయిన్ అయితే శాలరీ యివ్వమంటారు. ఇది కోఆపరేషన్ అంటారా, నాన్-కోఆపరేషన్ అంటారా? ఇది కక్ష సాధించే వైపు పోవడం కాదా? అని నేను అడుగుతున్నాను.

అలాగే, యూనియన్ ఆఫీస్ బేరర్స్‌ని కొంతమందిని ట్రాన్స్‌ఫర్ చేశారు. చెప్పినప్పుడు సరిదిద్దారు, కొంతమంది విషయంలో సరిదిద్దకుండా, నిన్న మొన్న కూడా ట్రాన్స్‌ఫర్ చేసిన వుదాహరణలున్నాయి. గుంటూరులో తులశమ్మగారిని నిన్నో మొన్నో ట్రాన్స్‌ఫర్ చేశారు, అక్కడ కన్వీనర్‌గా వున్న వారిని. ఒకచోట ఒక సూత్రం, మరొకచోట మరొక సూత్రం-యీ పద్ధతులు ఎందువలన అనుసరించబడుతున్నాయి? ఆఫీస్ బేరర్సును యీ విధంగా అక్కడ నుంచి యిక్కడికి, యిక్కడి నుంచి అక్కడికి మార్చడం కక్షతాయుతమైన చర్య కాదా? ఈ పద్ధతులు అవలంబిస్తూ మీరు సరియైన చదువు చెప్పించగలరా? వారి సహృదయతను చూరగొనడం ద్వారా మీరు చదువు చక్కగా చెప్పించగలరు తప్ప, యిటువంటి పద్ధతులు అవలంబించి చెప్పించలేరు. దీనివల్ల పిల్లలకు హాని

జరుగుతుంది. మీకు కూడా అప్రతిష్ఠ వస్తుంది. ఈ విధంగా చేస్తూ-చేసు బ్రహ్మాండంగా చేస్తున్నాననే ఆత్మ సంతృప్తి మీకు ఎట్లా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. నేను అప్పటి నుండి యిప్పటివరకు చూస్తుకుంటున్నాను. ఇది పొలిటికల్‌గా ఏ మాత్రం విజ్ఞత చూపించినట్లు కాదు. మీరు రాజకీయంగా యిక్కడ మంత్రిగా కూర్చున్నారు కాబట్టి మీరు యీ పద్ధతిలో ఆలోచించడం మంచిది కాదు. మీరు ఒక రాజకీయవాదిగా ఒక దగ్గర కూర్చున్నారు. రాజకీయంగానే ఆలోచించవలసి వుంటుంది. వారి హక్కులను ప్రొటెక్ట్ 11·00 a.m. చేయవలసి వుంటుంది. సమ్మె చేసారా అని కక్షసాధింపు పద్ధతి సరియైనది కాదు. సమ్మె కాలానికి లీవ్ పెట్టుకోవాలన్నారు ఎరన్డ్ లీవ్ ముందు యివ్వాలనేది పరిశీలనలో వుందని చెప్పారు. ఎంత కాలం పరిశీలనలో వుంటుంది ?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— దీనిలో కక్ష సాధింపు అనేది ఏమీ లేదు మనమంతా నిమిత్తమాత్రులం. ఈ ఉద్యోగంలో ఎంత కాలము వుంటామో! నేను ఎల్లకాలము విద్యా మంత్రిగా వుంటానా ? ఏదో మంచి చేయాలనే ఉద్దేశ్యముతో చేస్తున్నాం. ఎవరినో యిబ్బంది, బాధ పెట్టాలని చేయడం లేదు. సమాజానికి మంచి విద్యను యివ్వాలనే ఉద్దేశ్యముతో చేస్తున్నాం. నేను కూడా 10 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా పని చేశాను. వారిపైన కక్ష సాధింపు జరపాలనే ఉద్దేశ్యము ఏమీ లేదు. వారు పొరపాటు అర్థము చేసుకొన్నారు. 10వ తేదీన వారిని పిలిచి మాట్లాడాను. 11వ తేదీన సెక్రటరీ మాట్లాడారు. న్యాయమైన కోర్కెలు ఆమోదించడం లేదనేది వట్టి ఊహా మాత్రమే. సహేతుకమైన కోర్కెల గురించి ఆలోచిస్తున్నాం. ట్రాన్సఫర్స్‌కి సంబంధించి 1, 2 లోటుపాట్లు జరిగి వుంటే రెక్టిఫై చేయాలని డైరెక్టరును కోరడం జరిగింది. వారు చూస్తున్నారు. ఒకేచోట 6 సంవత్సరాలు పైనవున్న వారిని బదిలీ చేశాము. తక్కువ వున్నవారిని చేయలేదు. ఒక ప్రిన్సిపుల్ పైన చేశామే కాని వారు ఇక్కడ వుండాలి, వీరు అక్కడ వుండకూడదనేది ఏమీ లేదు. సమ్మె చేసిన వారిని, సమ్మె చేయని వారిని ట్రాన్సఫర్ చేయడం జరిగింది. అది రూటిన్‌గా జరిగింది. కక్ష సాధింపు చర్య ఏమీ కాదు. వారితో సంప్రదింపులు జరిగాయి న్యాయమైన కోర్కెలను ఆమోదించడానికి ప్రభుత్వం వెనుకాడదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఒక నెల జీతం అడ్వాన్స్‌గా యివ్వడానికి ఫైనాన్స్ డిపార్టుమెంటు ఒప్పుకొన్న తరువాత దానిని మంత్రిగారు ఆపిన విషయం వాస్తవమా ? స్త్రీల కళాశాలల్లో మగవారిని వేసేటప్పుడు 40 సంవత్సరాలు దాటిన వారిని వేయాలని వుంది. అది కూడా 40 శాతం కంటె ఎక్కువ వేయకూడదని వుంది. ఆ రూలును అతిక్రమించి వేసిన విషయం వాస్తవమా ? ట్రాన్సఫర్స్ విషయంలో ఏమైనా నారమ్స్ పెట్టుకొన్నారా ? 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలు అని కాకుండా 1 సంవత్సరమైనా లీడర్‌గా వుంటే ట్రాన్సఫర్ చేస్తామనే పద్ధతి పెట్టుకొన్నారా ? నారమ్స్ పెట్టుకొంటే విశాఖపట్నంలో ఒక

ఎం. పి. గారి కూతురు 16 సంవత్సరాలుగా ఒకే స్థలములో వుంటే ట్రాన్సఫర్ చేయలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? ఉపాధ్యాయులకు తాత్కాలిక భృతి రెండవ విడత యిస్తామని చెప్పారు. వేతన సంఘం రిపోర్టు ఇచ్చింది ఇప్పుడు యిస్తారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ట్రాన్సఫర్స్ అంతా ఒక నిబంధన ప్రకారం చేయడం జరిగింది. ఏమైనా 1, 2 లోటుపాట్లు వుంటే రిపోర్టు యిస్తే ఎంక్వయిరీ చేసి చర్య తీసుకొంటాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఆ నిబంధనలు సభకు సప్లయి చేయాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— 6 సంవత్సరాలు పైన వున్నవారిని ట్రాన్సఫర్ చేయాలనేది ఒకటి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వ్రాతపూర్వకముగా యిచ్చిన నిబంధనలను సభకు యివ్వమనండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— సొంత జిల్లా కాకుండా ప్రక్క జిల్లాకు వేయాలనేది ఒకటి. భర్త, భార్యను ఒకేచోట వేయడం, 2 సంవత్సరాలలో రిటైర్ అయ్యేవారిని ట్రాన్సఫర్ చేయకూడదు అను నిబంధనలు పెట్టుకొని చేయడం జరిగింది. స్త్రీల కళాశాలల్లో మగవారిని వేసేటప్పుడు 45 సంవత్సరాలు దాటిన వారినే వేస్తున్నాం. ఏదైనా 1, 2 సబ్జెక్ట్సులో కాండిడేట్స్ దొరకక పోతే వేసి వుంటారేమో. ఫైనాన్స్ డిపార్టుమెంటు నుంచి వచ్చినది ఆపాను అనేది ఏమీ కాదు. అగ్రిమెంటు వుంది. దాని ప్రకారం చేశాం.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అగ్రిమెంటు ప్రకారం ఫైనాన్స్ డిపార్టుమెంటు ఒప్పుకొన్నదానిని మంత్రిగారు ఆపారా ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— అగ్రిమెంటు ప్రకారం మేము ఒప్పుకొన్నది చేశాము. అది ఆపారు, ఇది ఆపారని చెప్పడం న్యాయం కాదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— వేతన సంఘం రిపోర్టు వచ్చిన తరువాత రెండవ విడత డి. ఎ. యిస్తామని చెప్పారు. ఇప్పుడు రిపోర్టు వచ్చింది ఎప్పుడు ఆ డి. ఎ. యిస్తారు ?

శ్రీ జి ముద్దుకృష్ణమ నాయుడు :— యిస్తామని చెప్పలేదు.

శ్రీ ఎం. రామకృష్ణారావు:—కక్ష సాధింపు చర్య కాకపోతే సమ్మె అయిన తరువాత వారి యిండ్లపైన దాడి చేయడాన్ని ఏమి అంటారు ? 1700 ట్రాన్సఫర్స్ ఏ సంవత్సరంలో అయినా ఒకేసారి జరిగినవి వున్నాయా ? ఈ సంవత్సరమే జరిగితే సమ్మె జరిగిన తరువాత జరిగినదా ? 1700 మందిని ట్రాన్సఫర్ చేయడమంటే కక్ష సాధింపు చర్య కాక మరి ఏమిటి ?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ట్యూషన్స్ చెప్పేవారిపైన దాడి కథ సాధింపు చర్య అని గౌరవ సభ్యులు అంటూ వుంటే ఏ విధంగా జవాబు చెప్పాలో మీరే చెప్పాలి. ప్రైవేటు ట్యూషన్స్‌ని అరికట్టాలని ప్రభుత్వం అనుకోంటోంది. పేద విద్యార్థులు చదువుకొనడానికి అవకాశం వుంటుంది. ప్రైవేటు టుటోరియల్స్‌లో ట్యూషన్స్ చెబుతున్నారు. దానిమీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. 6 సంవత్సరాలు పైన వున్నవారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— 16 సంవత్సరాల సంగతి చెప్పాను. ట్రాన్స్‌ఫర్ చేయలేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:— 1, 2 విషయాలుంటే ఎంక్వయిరీ చేయిస్తామని చెప్పాను.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—యూనిఫారమ్‌గా ఒక యార్డ్ స్టిక్ పెట్టిన తరువాత ఒకటి రెండు ఎలా మిస్ అవుతాయి? 11-10 a. m.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— భార్యాభర్తలను వేరు చేశారు. ఆఫీస్ బేరర్స్‌ను మార్చారు. దానిని విత్‌డ్రా చేసుకుంటారా అని అడిగాము. దానికి సమాధానం చెప్పాలి కదా.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:—స్పెసిఫిక్‌గా చెబితే రెక్టిఫై చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— గుంటూరులో తులసమ్మ అనే ఆఫీసు బేరర్‌ను మార్చారని చెప్పాను . . . .

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :— ఇప్పటికిప్పుడే అడిగితే ఎలా చెప్పగలను?

re: Scare of AIDS (Acquired Immuno Deficiency Syndrome) disease in the State,

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు) :— ఎయిడ్స్ వ్యాధి ఇటీవలి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం పొందింది. తమిళనాడులో ఎయిడ్స్ వ్యాధికి గురయిన ఆరు కేసులను కనుగొనడమయింది. ఇది మన రాష్ట్రంలో కూడ ఆందోళన కలిగించింది. హైదరాబాదు, విశాఖపట్నంలలో రెండు ఎయిడ్స్ వ్యాధి నిఘా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిని వరుసగా ఉస్మానియా వైద్య కళాశాల, ఆంధ్ర వైద్య కళాశాలలలోని మైక్రో బయోలజీ శాఖలకు అనుబంధించారు. ఎయిడ్స్ వ్యాధి తీవ్రంగా వున్నదని గ్రహించిన గ్రూపుల నుండి సేకరించిన సీరం మచ్చులకు 'ఇలిసా' పరీక్ష జరుపుతారు. హోమోసెక్సువల్స్, వ్యభిచారులు, సుఖవ్యాధుల చికిత్సకు క్లినిక్కులకు హాజరయ్యే రోగులు వృత్తిపరంగా రక్తదానం చేసేవారు, మత్తుమందులకు అలవాటు పడ్డవారిని అధిక ప్రమాదం గ్రూపులుగా గుర్తించారు. ఎయిడ్స్

వ్యాధి సోకింది, లేనిది తెలుసుకోవడానికి 'ఇలిసా' పరీక్షను రూపొందించారు. ఈ పరీక్ష కొన్ని తప్పుడు లక్షణాలను తెలియజేసే అవకాశం వుంది అందుచేత "ఇలిసా" పరీక్షలో పాజిటివ్‌గా ఫలితం వచ్చిన కేసుల సిరం మచ్చులను ధృవీకరణ నిమిత్తం "వెస్ట్రన్ బ్లాట్ టెస్ట్"-అనే మరో పరీక్ష కోసం యునైటెడ్ స్టేట్‌కు పంపించవలసి వుంటుంది. వ్యాధి నిఘా కేంద్రాలు పని చేయడానికి ముందే ఆంధ్రప్రదేశ్‌లోని వ్యాధి నిఘా కార్యక్రమం ప్రారంభమయింది. ఇప్పటి రకు విశాఖపట్నం నుండి 150 సిరం మచ్చులను, హైదరాబాదు నుండి 100 మచ్చులను వెల్లూరులోని క్రిస్టియన్ వైద్య కళాశాలకు. పూనాలోని నేషనల్ వైరాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు పంపించడమయింది వాటి ఫలితాలు అందవలసి వున్నాయి. మరో 100 మచ్చులను ఒకటి రెండు రోజులలో హైదరాబాదు నుండి పంపిస్తారు. ఇలిసా రీడర్లతోపాటు ఇలిసా పరికరం అందిన వెంటనే హైదరాబాదు, విశాఖ పట్నంలలోని రెండు వ్యాధి నిఘా కేంద్రాలు పని ప్రారంభిస్తాయి

ఎయిడ్స్ లేదా "ఎక్వయిర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సి సిండ్రోమ్" వైరస్ వల్ల వస్తుంది. ఈ వ్యాధి లైంగిక సంపర్కం మూలంగా, చెడు రక్తం మార్పిడి ద్వారా లేదా రక్తానికి చెందిన ఉత్పత్తుల ద్వారా సంక్రమిస్తుంది అంతేకాకుండా, నరాల ద్వారా మత్తుమందు ఎక్కించిన సిరంజిలను, సూదులను సక్రమంగా శుద్ధి చేయనందువలన కూడ ఈ వ్యాధి సోకుతుంది

వ్యాధి లక్షణాలు ఈ క్రింది విధంగా వుంటాయి. గణనీయంగాను, చెప్పలేని విధంగాను బరువు తగ్గిపోవడం, దీర్ఘ కాలిక అతి విరోచనాలు దీర్ఘ కాల జ్వరం, గ్రంధులు వాయడం, ఎడతగని దగ్గు, నోరు, గొంతు ఫంగల్ అంటు వ్యాధికి గురి కావడం, దేహం దురదకు గురికావడం మున్నగునవి.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు ఎయిడ్స్ వ్యాధి ఒకరికి సోకినట్లు అనుమానించడమయింది, ఈ రోగికి అమెరికాలో ఈ వ్యాధి సోకినట్లుగా శాఖకు తెలియవచ్చింది. ఇంతవరకు ఏ ఇతర కేసు కూడ మన రాష్ట్రంలో వున్నట్లు తెలియరాలేదు. ఈ రోగి 24-6-1986 తేదీన హైదరాబాదు వచ్చి తన తల్లి దండ్రుల వద్ద వుంటున్నాడు. ప్రస్తుతం ఆయనకు వ్యాధి లక్షణాలు ఏమీ లేవు. వైద్య, ఆరోగ్య శాఖలోని అదనపు డైరెక్టరు ఆయనను పరీక్షిస్తున్నారు. ఆయన అవివాహితుడు, లైంగికపరంగా అస్థిరచలనం లేనివాడు. ఆయన రక్తదానం చేసే అవకాశం లేదు. మామూలు స్పర్శ మూలంగా ఈ వ్యాధి సోకడానికి వీలులేదు అనుమానమున్న కేసులన్నింటిని పరీక్షించవలసిందిగా ఆసుపత్రుల సూపరింటెండెంట్లకు, వైద్య, ఆరోగ్య సర్వీసుల శాఖ డైరెక్టరుకు ఆదేశాలు జారీ చేయడమయింది. వ్యాధి లక్షణాలు గల ఏదైనా కేసును కనుగొని, రక్తపు పరీక్షకోసం సిరమ్ సేకరించేందుకు సమీపంలోని తగిన ఆసుపత్రికి ఆ కేసును పంపవలసిందిగా ఆ శాఖ డైరెక్టరు ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికార్లను, ఆరోగ్య కార్యకర్తలను ఆదేశించడమయింది. అనవసరమయిన ప్రజాందోళన తొలగించడానికిగాను ఎయిడ్స వ్యాధి

సోకే విధానం గురించి ప్రజలకు తెలియపరచడం జరుగుతున్నది. ప్రజలకు తెలియపరచేందుకు టెలివిజను, రేడియో, వార్తాపత్రిక రంగాలను ఉపయోగిస్తున్నారు.

ఎయిడ్స్ వ్యాధి నివారణ, నియంత్రణ పద్ధతుల గురించి సమాచారాన్ని ఆరోగ్య కార్యకర్తలకు అందచేయడమయింది. వృత్తిరీత్యా రక్తదానం చేసే వ్యక్తులను పరీక్షించడమే కాకుండా, ఒక రక్తదాత నుండి మరొక రక్తదాతకు వ్యాధి సంక్రమించే అవకాశాన్ని నివారించడానికి ఒకసారి వాడిన తర్వాత పారవేసే సిరంజీలను మాత్రమే ఉపయోగించవలసిందిగా బ్లడ్ బ్యాంకులను ఆదేశించడమయింది.

విచ్చలవిడిగా లైంగిక సంపర్కానికి లేదా తరచుగా రక్తపు మార్పిడిలకు పాల్పడని పెక్కుమంది వ్యక్తులకు ఎట్టి ప్రమాదం లేదు. వ్యాధి సోకే అవకాశమున్న వర్గాల వారిని పరీక్షించడానికి చర్య తీసుకుంటున్నారు. వ్యాధి సోకిన కేసులు ఏవైనా ఉన్నట్లయితే, ఆ కేసులకు చెందిన వ్యక్తులను వేరేగా వుంచి ఇతర అంటువ్యాధులకుగాను చికిత్స చేయడం జరుగుతుంది. ఆ వ్యాధికి ఎటువంటి చికిత్సగాని, వాక్సిన్ గాని లేనందున, వ్యాధి సోకే అవకాశమున్న వర్గాల వారు తమ జీవన విధానాన్ని మార్చుకోవడం ద్వారా ఆ వ్యాధి సంక్రమించే అవకాశాలను తగ్గించడానికి వారిని విద్యావంతులను చేయడం జరుగుతుంది. అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకునే వారు ఎయిడ్స్ వ్యాధి గురించి ఆందోళచెందవలసిన అవసరం లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—మన రాష్ట్రంలోని ప్రజలు ఈ ఎయిడ్స్ వ్యాది గురించి చాలా భయభ్రాంతులవుతున్నారు. దీనిపై మంత్రిగారు కూడా అనేకసార్లు ప్రకటనలు చేయడం జరిగింది. ఒక ప్రక్క ఈ ఎయిడ్స్ వ్యాది లేదని చెబుతూ మరోప్రక్క ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనటిక్స్ ప్రారంభిస్తామని చెప్పడం కాంట్రిడిక్టరిగా వుంది. మన రాష్ట్రంలో ఒక కేసు వున్నదనే అనుమానం వున్నదని చెప్పినందుకు సంతోషం. రక్త మార్పిడివల్ల ఈ వ్యాధి వస్తుందని చెప్పారు. మన రాష్ట్రం నుండి విదేశాలకు వెళ్ళేవారు, విదేశాల నుండి మన రాష్ట్రానికి వచ్చేవారు చాలామంది వున్నారు. అలా వెళ్ళివచ్చిన ప్రముఖులు చాలా మంది మనరాష్ట్రంలో వున్నారు. మంత్రులు రాజగోపాల రెడ్డి గారు, మహిపాల్ రెడ్డిగారు, ముఖ్యమంత్రి రామారావు గారు విదేశాలకు వెళ్ళి వచ్చారు. డబ్బుకోసం కొందరు అనారోగ్యులు కూడా రక్తం ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రక్తం సేకరించడంలో శ్రద్ధ చూపాలి. ఆలిండియా రెడ్ క్రాస్ సంస్థ ద్వారానో, లేదా మరొక సంస్థ ద్వారానో సర్టిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా రక్త సేకరణ జరగాలి. ప్రజలలో భయం తొలగించటానికి ఒకవేళ ఎయిడ్స్ వ్యాధివుంటే నిర్మూలిస్తామని, ఇక్కడకు రాకపోతే ఇక రాదని మంత్రిగారు చెప్పటానికి సిద్ధంగా వున్నారా అని అడుగుతున్నాను.

డా. ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావు:—నేను ఆ వివరాలన్నీ నా స్టేటుమెంటులో తెలియచేశాను. మన పొరుగు రాష్ట్రంలో ఇటువంటి కేసులు ఆరు వున్నట్లు తెలుసుకోవడం జరిగింది. గౌరవసభ్యులు చెప్పినట్లు మన రాష్ట్రం నుండి విదేశాలకు వెళ్ళినవారు, అక్కడ నుండి వచ్చినవారు వున్నారు కాబట్టి అటువంటి వ్యాధి వుందేమో డిటెక్టుచేయటానికి క్యాంప్స్ పెడుతున్నాము. ఉస్మానియా మెడికల్ కాలేజిలో, ఆంధ్రా మెడికల్ కాలేజిలో రీడర్స్‌తో డిటెక్టు చేయించటానికి సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నాము. కేవలం కన్ఫర్మేటరి టెస్టు కాకుండా వెస్టర్న్ బ్లాడ్ టెస్టు ద్వారా కూడా కన్‌ఫరమ్ చేసుకోవలసి వుంది. అందుకు కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఎయిడ్స్ వ్యాధి ప్రమాధమైనదేకానీ అంతమాత్రాన సైకలాజీ మాదిరి ప్రజలు ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఆ రకమైన యినస్ట్రక్షన్సు, ఆ రకమైన ప్రచార దళాల ద్వారా ప్రజలను ఎడ్యుకేట్ చేసేదానికి అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. మనకు వున్నటువంటి ప్రచార సాధనాలను కూడా వినియోగించుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

11-20 a.m.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—అధ్యక్షా, ఈ ఏడ్స్ వ్యాధి విదేశాలనుండి పుట్టిన వ్యాధిగా మంత్రిగారు చెబుతున్నారు. అది మన తెలుగు దేశంలో పుట్టిన వ్యాధి కాదని మనందరికి తెలుసు. ఈ వ్యాధి చాలా భయంకరమైనటువంటిది. వ్యాధిగా గుర్తించినప్పటికి కూడా ఒక వైపు కేంద్ర ప్రభుత్వం యీ వ్యాధి వ్యాపించకుండా రాష్ట్రాలలో దానికి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశాలు యిచ్చినప్పటికి కూడా యీనాడు తెలుగు దేశము ప్రభుత్వము హైదరాబాదు విశాఖపట్టణములకే పరిమితం చేస్తున్నది. అది మంచిది కాదు. అన్ని జిల్లా స్థాయిల్లో ఏడ్స్ వ్యాధి రాకుండా, సోకకుండా తగుచర్య తీసుకోవలసిన బాధ్యత వుంది. ఒక వ్యక్తి నుండి రక్తదానం చేసినప్పుడు కూడా యీ వ్యాధి వ్యాపిస్తుందనే అనుమానం కన్పిస్తున్నది. అందువల్ల రక్తదానానికి యికముందు వచ్చే యువకులు ప్రజలు ముందుకు రాలేక పోతారేమో, యిబ్బంది కలుగు తుందేమో. పోతే టూరిస్టు కేంద్రాలలో యీ వ్యాధి వ్యాపించకుండా ఏడ్స్ పరిక్ష చేయడానికి ప్రభుత్వం ఏదైనా విధానం తలపెట్టిందా ? ఒక వేళ తలపెట్టవట్లయితే యీ వ్యాధిని అరికట్టడానికి మనకు అవకాశం వుందా ? మూడవది, వ్యభిచారం వల్ల యీ వ్యాధి వస్తున్నట్లు పుకార్లు వున్నవి. మన రాష్ట్రంలో వ్యభిచారాన్ని అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందా వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు :—ముందే మనవిచేశాను. ఈ ఏడ్స్ వ్యాధి ఏదో గాలి వల్ల బట్టల వల్ల వ్యాపిస్తుందని కాదు, లేకపోతే మనిషిని తాకితే వచ్చేది కాదు. సంఘములో ఒకరకమైనటువంటి అలవాట్లు వున్నవారికి ఎక్కువగా యీ వ్యాధి సోకుతుంది మొత్తం ప్రపంచములో 24 వేల మందికి యిటువంటి రోగాలు వున్నట్లు గుర్తించడం జరిగింది.

వారందరు కూడ హూమోసెక్సువల్స్ లేదా ప్రాస్టిట్యూట్స్ యిటువంటి బాబతు అంతా దీనిలో వున్నారు. అటువంటి సెల్ఫ్ డిసిప్లిన్ గురించి మన ప్రజలకు ప్రికాషనరీ మెజర్సు తెలియజేస్తే వేరే వారికి యి వ్యాధి సోకే అవకాశం లేదు. అయితే బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజ్ చేసేప్పుడు ఆ డోనార్ బ్లడ్‌లో ముందుగానే ఏడ్స్ వ్యాధికి సంబంధించిన యాంటిబయటిక్స్ వున్నవా లేదా అని ఎలిసా టెస్ట్ ద్వారా తెలుసుకొని ఎలిసా టెస్టులో నెగిటివ్‌గా వస్తేనే అతని నుండి బ్లడ్ తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా డిస్పోజబుల్ సిరెంజ్‌ను కూడ బ్లడ్ బ్యాంకుల్లో వుపయోగించుమని యినస్ట్రక్షన్సు యివ్వడం జరిగింది. హైదరాబాదులో వున్న రెడ్‌లైట్ ఏరియాలో వున్నటువంటి వంద మంది నుండి సీరమ్స్ కూడ తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఇది కేవలం సంఘములో వున్న దురలవాట్లవల్ల దురాచారాలవల్ల వస్తుంది తప్ప డిసిప్లిన్డ్ పీపుల్‌కు ఎవరి కార్యక్రమాలు వారు నిర్వహించుకునేవారికి యిది రాదు. అయితే మామూలు ప్రజానీకానికి ఒక బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ ద్వారా వచ్చే అవకాశం వుంది. అటువంటి బ్లడ్‌ను డోనార్స్ నుండి తీసుకోకుండా నిరోధించ వచ్చు.

శ్రీ బద్ధం బాల్‌రెడ్డి :—దురాచారాల గురించి మంత్రిగారు చెబితే మంచిది.

మిస్టరు స్పీకరు :—దురాచారాల గురించి యీ మంత్రిగారు చెప్పడం కాదు, హోం మినిస్టరుగారు చెప్పాలి.

శ్రీ బద్ధం బాల్‌రెడ్డి :—టి. విలో రేడియోలో నిరోధ్ లాగా ప్రచారం చేస్తున్నారు. దురాచారాలు ఏమటో ప్రజలకు తెలియవలసిన అవసరం వుందా లేదా? ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వుందా లేదా?

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు :—వ్యభిచారం అని చెప్పాను, దానిని ఎక్స్‌ప్లైన్ చేసి ఏమి చెప్పాలి. రోజూ రేడియోలో టి.వి. లో వస్తున్నది.

డా. ఆర్. రవీందర్‌నాథ్ రెడ్డి:—ఏడ్స్ వ్యాధి ఒకప్పుడు వెస్టరన్ కంట్రీస్‌లో స్పొరాడిక్‌గా వుండి అది ఎపిడమిక్‌గా మారినది. రిచ్ పీపుల్‌లో అబ్నార్మల్ సెక్స్ వున్నవారికి పరిమితంగా వుండినది. ఇప్పుడు యిండియాకు కూడా వ్యాపిస్తున్నదని మన పత్రికలలో చదువుతున్నాము. రోజూ భయంకరమైన వార్తలు ప్రచారం చేస్తున్నారు. ఈ వ్యాధి వ్యాపించకుండా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పాలి. కామన్ మ్యాన్‌కు తెలియవలసిన అవసరం వుంది. ఈనాడు స్మాల్‌పాక్స్ కేసు వుందని నిరూపిస్తే వేయి రూపాయల బహుమతి యిస్తామని గోడలమీద కాగితాలు అంటిస్తున్నారు, ప్రచారం చేస్తున్నారు. అదే విధంగా ఏడ్స్ విషయములో తగినంత ప్రచారం యిస్తే కామన్‌మ్యాన్ తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటాడు. ఇప్పుడు స్పొరాడిక్‌గా వుండి భవిష్యత్తులో ఎపిడమిక్‌గా మారితే ఎంత ప్రాణనష్టం జరుగుతుందో ఆ తీవ్రతను గుర్తించవలసిన అవసరం

ఎంతైనా వుంది. రెండవది, ప్రతిరోజు ఎంతోమంది విదేశాలనుండి గల్ఫ్ కంట్రీస్ నుండి వస్తున్నారు. బేసిక్‌గా యీ ఎడ్స్ వ్యాధి వారినుండి మన దేశానికి సంప్రాప్తిస్తుందని తెలుస్తున్నది. వారిని కంట్రోలు చేయడానికి చెక్ చేయడానికి, వారిలో ఆ డిసీజ్ వుందో లేదో డిటెక్ట్ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఎల్లో ఫీవరు వుందో లేదో తెలుసుకోడానికి ప్లేన్ దిగగానే, షిప్ దిగగానే క్వారంటీన్ అనేది ఏర్పాటుచేసి 10, 15 రోజులు వచ్చినటువంటి టూరిస్టును అక్కడ పెట్టడం జరుగుతుంది. ఆ విధంగా క్వారంటీన్ ఏర్పాటుచేసి యీ డిసీజ్ వుందో లేదో తెలుసుకొని తరువాత మాత్రమే ఆంధ్ర దేశములో వారిని తిరగడానికి అవకాశం యిచ్చే ఏర్పాటు చేస్తారా?

డా. యం. యస్. యస్. కోటేశ్వరరావు :—ఏర్‌పోర్ట్సులోగాని సీ పోర్ట్సులోగాని క్వారంటీన్ వుంచే పద్ధతి గవర్నమెంటు ఆఫ్ యిండియా తీసుకునే చర్య. ఐ.సి.యం.ఆర్. వారు కూడ యీ విషయమై శ్రద్ధగా చర్యలు తీసుకుంటున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకునేటటువంటి చర్య అని మనవిచేస్తున్నాను. ఇది ఏదో అనుకుంటే గాలివల్ల వచ్చే జబ్బు కాదు, కేవలం బ్లడ్ తాకినందువల్ల వచ్చే జబ్బు అని చెప్పాను. అవసరం అయితే క్వారంటీన్ చేయవలసివస్తే కేంద్ర ప్రభుత్వం చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. శ్రీరాములు :—ఇది ఫారిన్ కంట్రీస్‌లో 1978లో స్టార్టు అయితే 81లో దానిని తెలుసుకోవడం జరిగింది. మన దేశానికి కూడ అది వచ్చినట్లు బొంబాయిలో ఒకరు చనిపోయినట్లు – బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్‌వల్ల తెలుస్తున్నది. మన రాష్ట్రములో అనుమానాస్పదంగా ఒక కేసు వున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. దీనివల్ల ఎంతమంది ఎఫెక్టు అయినారని ఎంత పర్సంటేజ్ అంటే 52 పర్సెంట్ పర్ ఎఫెక్ట్స్ విత్ దిస్ డిసీజ్ అండ్ దే ఆర్ డైయింగ్ – ఈ వ్యాధి పెద్దవారికి సోకడానికి 29 నెలలు పడుతుంది, పిల్లలకు 12 నెలలు పడుతుంది అని తెలుపడం జరిగింది. దానికి కారణాలు మంత్రిగారు చెప్పాలి. వాటిని నిరోధించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? దురాచారాలను నిరోధించడానికి అనేక యాక్టులు చేశారు, అవి ఏ విధంగా నిరోధిస్తున్నవనేది రోజూ మనం చూస్తున్నాం. మంత్రిగారి పరిధిలో వున్నది మాత్రము – యింజక్షన్సు సిరంజెస్ విషయములో కేర్ తీసుకొని వాటిని మళ్ళీ యూజ్ చేయకుండా వుండే పద్ధతిని ఆంధ్రదేశము లోని అన్ని ఆసుపత్రులలో ప్రవేశ పెట్టాలి. ఇంతవరకు ఏదైనా పర్‌ఫెక్ట్ మెడిసిన్ ఎడ్స్ వ్యాధి నిరోధించడానికి వచ్చిందా అనే విషయము కూడ మంత్రిగారు చెప్పాలి.

డాక్టర్ యం. యస్ యస్ కోటేశ్వరరావు :— పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం వుంది. అది అప్పుడే మొదలైంది. దానికి కావలసినటువంటి లిటరేచర్ గాని కరపత్రాలు

గాని అవి అన్ని వైద్య ఆరోగ్య శాఖలో వుడే కార్యకర్తల ద్వారా పంపిణీ చేయడం జరుగుతోంది. బ్లడ్ బ్యాంక్స్‌లో తీసుకోవలసిన ప్రికాషన్స్ తీసుకున్నాము. సాంఘిక దురాచారుల విషయంలో కూడ ప్రికాషన్స్ తీసుకోవాలి. వారి బ్లడ్‌ను కూడ డిటెక్టు చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు అడిగిన డిస్పోజబుల్ సిరెంజెస్ విషయము—ఒక్కొక్క డిస్పోజబుల్ సిరెంజి మూడున్నర రూపాయలు అవుతుంది. మనం యిచ్చే మందు కంటే కూడ సిరెంజి కాస్ట్ రెండింతలు అవుతుంది, అటువంటి పరిస్థితిలో మన ఆర్థిక పరిస్థితిని ఆలోచించి మనకున్న ఆర్థికపరమైన యిబ్బందుల దృష్ట్యా బ్లడ్ బ్యాంక్స్‌లో మాత్రము వాటిని ప్రవేశపెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. డిటెక్షను క్యాంప్స్ రెండు చోట్ల పెట్టినప్పటికి రాష్ట్రం అంతటా కూడ కావలసిన కిట్స్‌ను పంపిచడం జరుగుతుంది. అన్ని హాస్పిటల్స్‌కు, కాలేజీలకు పంపిచడం జరుగుతుంది. అక్కడ సీరం కలెక్ట్ చేసి హై రిస్కుల్ గ్రూప్‌గా ఎవరైతే వున్నారో వారికి అక్కడ ఎలిసా టెస్టు చేయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రామ్‌భూపాల్ చౌదరి :— అధ్యక్షా, రీసెంట్‌గా తమరు కూడ విదేశాలకు వెళ్లి వచ్చారు. మంత్రులు వెళ్లి వచ్చారు, టెస్టుకు ఏదైనా . .

(నవ్వులు)

Mr. Speaker:- Now the House stands adjourned for 15 Minutes for Tea-break. 11-30 a.m

The House reassembled at 11-45 a. m.

(Mr. Speaker in the Chair)

## PAPERS LAID ON THE TABLE

Mr. Speaker:—All the papers included in the agenda is deemed to have been laid.

1. re: Report of the backward Classes Commission, 1982.

A copy of the Report of the Backward Classes Commission, 1982, together with a memorandum of the action taken thereon, as required under sub-section (4) of Section 3 of the Commission of Inquiry Act, 1952.

2. re: A. P. Gram Panchayats (Amendment) Ordinance, 1986.

A copy of the Andhra Pradesh Gram Panchayats (Amendment) Ordinance, 1986 (Andhra Pradesh Ordinance No. 2 of 1986) as required under sub-clause (a) of Clause (2) of Art. 213 of the Constitution of India.

3 re: Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Ordinance, 1986.

A copy of the Bobbili and Seethanagaram (Acquisition and Transfer of Sugar Undertakings) Ordinance, 1986 (Andhra Pradesh

Ordinance No. 3 of 1986) as required under sub-clause (a) of clause (2) of Art. 213 of the constitution of India.

## PAPER PLACED ON THE TABLE

re: Report of the decision of the BAC meeting dt. 14-7-1986.

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 14th July, 1986.

(See Appendix)

## BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర —నిన్న నేను ఎడ్జర్నమెంటు మోషను ఇచ్చాను.

11-45 a.m. మిస్టరు స్పీకరు :—అది డిస్ఎలౌ చేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :—విషయం యొక్క ప్రాముఖ్యత చూడకుండా డిస్ఎలౌ చేస్తే ఎలాగ? What are the reasons.

Mr. Speaker :—I need not assign reasons. The office will communicate it to you.

Sri A. Narendra :—It is an important issue.

Mr. Speaker :—You please discuss it with me. If there is anything special, I will reconsider it.

## STATEMENT BY THE CHIEF MINISTER

re: Report of the Pay Revision Commissioner, 1986.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, ప్రభుత్వం 10-5-1985 తేదీ నాటి ప్రధాన పరిపాలన (స్పెషల్-ఎ) శాఖ ఎం.ఎస్.నెం. 218 జి.ఓ. లో వేతన సవరణ సంఘాన్ని నియమించింది.

రూ. 410-625 జీతపు స్కేలు అంతకు తక్కువ స్కేళ్లలో జీతం తీసుకొంటున్న ఉద్యోగులకు నెలకు రూ. 85 ల వంతున, రూ. 410-625 స్కేలుకు పైబడిన జీతపు స్కేళ్లలో జీతం తీసుకొంటున్న ఉద్యోగులకు నెలకు 75 రు. ల వంతున 1985, ఫిబ్రవరి 1వ తేదీ నుండి తాత్కాలిక సహాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఉత్తరవులు ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థలు మున్నగు సంస్థల ఉద్యోగులందరికి వర్తిస్తాయి అయితే 17-12-1982 తేదీ నాటి విద్యా శాఖ ఎం.ఎస్. నెం. 1000 జి.ఓ. లోనూ 5-11-1982 తేదీ నాటి విద్యా శాఖ ఎం.ఎస్.నెం. 888 జి.ఓ. లోనూ మంజూరు చేసిన రివైజ్డు జీతపు స్కేళ్ల ప్రయోజనం పొందినట్టి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు ఇవి వర్తించవు.

వేతన సవరణ సంఘం 13-7-1986 తేదీన తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదిక నాలుగు సంపుటాలుగా ముద్రితమవుతున్నది. త్వరలో దానిని సభాసమక్షంలో ఉంచడం జరుగుతుంది

మంత్రిమండలి 14-7-1986 తేదీన వేతన సవరణ సంఘం కమీషనరు సిఫార్సులను పరిశీలించి వాటిని యథాతథంగా పూర్తిగా ఆమోదించింది. వేతన సవరణ సంఘం సిఫార్సుల్లోని ముఖ్యాంశాలను అనుబంధంలో పొందుపరచడమయింది. ఈ సిఫార్సులు 1-7-1986 తేదీనుండి అమల్లోకి వస్తాయి.

వేతన సవరణ సంఘం కమీషనరు చేసిన సిఫార్సులను ఆమోదించడంవల్ల ప్రభుత్వ ఖజానానుండి ఏడాదికి సుమారుగా రూ. 188 కోట్లు అదనంగా ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

సవరించిన జీతపు స్కేళ్లు దేశంలోని ఏ రాష్ట్ర జీతపు స్కేళ్లతో పోల్చిచూసినా దాదాపు సమతుల్యంగా వుండడమే కాకుండా అనేక కేటగిరీల విషయంలో దక్షిణాది రాష్ట్రాల్లో కెల్లా అత్యధికంగా వున్నాయి.

లోగడ తాత్కాలిక సహాయం పొందనట్టి ఉపాధ్యాయులకు రూ. 12 కోట్ల మేరకు తాత్కాలిక చెల్లింపు చేసేందుకు కూడా మంత్రిమండలి ఆమోదించింది.

ప్రభుత్వం మీద అత్యధిక ఆర్థిక భారం పడుతున్నప్పటికి ప్రభుత్వోద్యోగులందరూ ప్రజా సంక్షేమంకోసం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికోసం అంకిత భావంతో, ఉకుంఠిత దీక్షాదక్షతలతో మరింతగా శ్రమించి పని చేయగలరనే విశ్వాసంతో అచంచలమైన నమ్మకంతో వేతన సవరణ సంఘం కమీషనరు సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందని మీ అందరికి సవినయంగా మనవిచేస్తున్నాము.

## GOVERNMENT BILLS:

1. The Andhra Pradesh Gram Panchayats (Second Amrdment) Bill, 1986

Sri K. Ramachandra Rao:–Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986."

Mr. Speaker:- Motion moved.

(pause)

Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986."

The motion was adopted and the Bill was introduced.

2. THE ANDHRA PRADESH LABOUR WELFARE FUND BILL, 1986

Sri P. Indra Reddy:–Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh Labour Welfare Fund Bill, 1936."

Mr. Speaker:-Motion moved.

(pause)

Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Labour Welfare Fund Bill, 1986."

The motion was adopted and the Bill was introduced.

3. The Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 (L. A. Bill No. 6 of 1986)

Minister for Minor Irrigation (Sri T. Nageshwar Rao) —Sir, I beg to move:

"That the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 be taken into consideration."

Mr. Speaker :—Motion moved.

శ్రీ టి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, గతంలో 1958, 1962, 1964
11-55 a.m. సంవత్సరాలలో వచ్చిన విపరీతమైన వరదలవల్ల డెల్టా ప్రాంతంలో ఉన్న పంట పొలాలకు, ఆస్తులకు నష్టం జరిగిన విషయం దృష్టిలో పెట్టుకుని, బుడమేరు ఇంకా అటువంటి నదులమీద ఆ వరదలను అరికట్టేందుకు తద్వారా అక్కడి రైతులను ఆదుకునేందుకు, ప్రభుత్వం మిత్రా కమిటీని 1964లో ఏర్పాటు చేయడం జరిగింది నిపుణుల సూచనల ఫలితంగా వాటిపై తీసుకోవలసిన చర్యలను ప్రభుత్వం అమలు పరిచేందుకు వరద నిరోధక కార్యక్రమాలు చేపట్టేందుకు, తద్వారా ఆ ప్రాంతంలో ఉన్న మురుగు కాల్వలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ మూడు కాల్వల అభివృద్ధి కోసం అనేక పథకాలు అమలుచేయడం జరిగింది. తద్వారా ఆ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి ఆ ప్రాంతంలో ఈ డ్రయినేజి సెస్సు ద్వారా వసూలు చేసిన సొమ్ముతో ఆ ప్రాంతం మెరుగుపరిచేందుకు, ఆ మురుగు కాల్వలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. దానికోసం ఈ ప్రభుత్వం ఈ డ్రయినేజి సెస్సు బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. దానికి అనుగుణంగా డెల్టా ఏరియాలోనే కాకుండా నాన్—డెల్టా ప్రాంతాల రైతులు ఈ సౌకర్యం మాకు కూడా కల్పించాలని, మేము ఖర్చులు భరిస్తామని చెప్పడంవల్ల ఈ చట్టాన్ని

The Andhra Pradesh Non-Delta Area Drainage Cess Bill, 1986 (L. A. Bill No. 6 of 1986)— Passed.

ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగింది. దాని ద్వారా నాన్-డెల్టా ఏరియా రైతులకు సహాయం చేయవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఆ ప్రాంతాల్లో ఈ డ్రయినేజి సెస్సు ద్వారా వారికి సౌకర్యాలను కల్పించడంకోసం ఈ బిల్లు మీ ముందు పెట్టడం జరిగింది.

శ్రీ ఏ. ధర్మారావు (దుగ్గిరాల) :—అధ్యక్షా, ఈనాడు రైతాంగం మీద భారం పడేటువంటి ఏ చట్టం పెట్టినా అది క్రూయల్ అని చెప్పక తప్పదు. ఇటీవలి కాలంలో ప్రధానమైనటువంటి పంటలు దెబ్బతినడమే కాక చాలా ప్రాంతాలలో డ్రవుట్ ఏర్పడడమే కాకుండా ప్రత్తి, పసుపు, మిర్చి మొదలైన పంటలు తెగుళ్ళవల్ల, వర్షాలు లేక పాడైపోవడము, పండించిన పంటను కూడా కొనే వారు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితులలో ఒకే సంవత్సరంలో డ్రయినేజి చట్టం, డ్రయినేజి సెస్సు హెచ్చింపు చట్టం తీసుకు వచ్చాము. ఏ ప్రాంతం అభివృద్ధి చేస్తే అక్కడి ప్రజల మీదకే డబ్బుకోసం వెళ్ళాలి అనే సిద్ధాంతంతో ఈ చట్టం తీసుకురావడం విచారకరం. వ్యవసాయ దారులు పండించే ప్రతి పంట మీద ప్రభుత్వానికి ఆదాయం ఉంది—సేల్స్ టాక్స్ ద్వారా గానీ, ఎక్సయిజ్ పన్ను ద్వారా గానీ, సేల్స్ టాక్స్ రూ. 800 కోట్లు

(Mr. Deputy Speaker in the Chair.)

వస్తున్నదంటే అది పంటల ద్వారానే వస్తున్నది. సెంట్రల్ ఎక్సయిజ్ కూడా వస్తున్నది. ఎక్కడ డ్రయినేజి పనులు చేయవలసివచ్చినా, కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి ఖర్చు పెట్టకుండా, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుంచి ఖర్చుపెట్టకుండా రైతులమీదకు వెళ్ళడం విచారకరం. నల్లమడ ఏరియాలో ప్రస్తుతం అమలు చేస్తున్నాం, పదివేల ఎకరాలు ఉంటుంది అంటున్నారు. నాన్-డెల్టా ఏరియా లకు ఎప్పటికప్పుడు విస్తరింపజేయడానికి దీనివల్ల ప్రభుత్వానికి హక్కు వస్తుంది. ఏ ఏ తరగతులకు పైరులకు, ఏరియాలకు వర్తింప చేస్తారు బిల్లులో ఉండాలి. మొత్తం రాష్ట్రం అంతా విస్తరింపజేసినా ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. అందువల్ల నేను ఈ బిల్లు అపోజ్ చేస్తున్నాను. నాన్-డెల్టా ఏరియా డెఫినిషన్‌లో ఏ రకమైన ఇరిగేషన్ క్రిందకు వస్తున్నా నాన్-డెల్టా అన్నారు. నల్లమడ ఏరియా తీసుకుంటే-అప్పాపురం కాల్వ వరకు ఈ డ్రయినేజి నీరు ఉపయోగించు కోవడం లేదు. డ్రయినేజి నీరు ఉపయోగించుకునే చోట ఈ సెస్సు పడుతుంది అంటున్నారు. అదే టైములో ఈ పన్ను వర్తింపజేస్తున్నారు. మురిగిపోతున్న పొలాలపైన ఈ టేక్స్ వేయడం సరిగా లేదు. వెనుకబడిన ప్రాంతాలను అభి వృద్ధి చేయాలనుకొంటున్నాము. వాటిపైన కూడా ఈ పన్ను వేసే అవకాశం ఉంది. ఇది రైతాంగానికి హాని కలిగించే బిల్లు. ఈ బిల్లువల్ల ఎంత ఆదాయం వస్తుంది, అది చేసే పనుల ఎస్టిమేటు ఎంత మొదలైన వివరాలుకూడా ఈ బిల్లులో లేవు మొత్తగా ఉన్నవారి నుంచి వసూలు చేసే పద్ధతిగా ఉంది. ఉరితీసి చంపమంటావా శాఖిలో త్రోసి చంపమంటావా అన్నట్లు. రైతులు ఓ త్తిగా చెల్లించే పరిస్థితిలో లేరు — అదనంగా శిస్తులు భరించే స్థితిలో లేరు. ఈ బిల్లును ఉపసంహరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య (ప్రత్తిపాడు) : – అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ శాఖామంత్రి ప్రవేశపెట్టిన ఈ నాన్-డెల్టా సెస్సు బిల్లును సమర్థిస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. హెక్టారుకు రూ. 50 ఈ సెస్సు విధించడం జరిగింది. ఇది రైతుకు భారం అనుకుంటే – వరదలవల్ల ఆ హెక్టారులో వచ్చే పంట ఎంత నష్టం అవుతుంది ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఏ పని టేకప్ చేయడానికి డెల్టా క్రింద లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనడం జరుగుతున్నది. అలాంటివి కవర్ చేయడానికి ఈ బిల్లు తీసుకురాబడింది. ఈ నల్లమడ డ్రెయిన్ మా ప్రాంతంలో ఉంది గత కొన్ని శతాబ్దాలుగా అక్కడి రైతులు నష్టపోవడం జరుగుతున్నది. ఈనాడు ఈ డ్రయినేజి సెస్సు విధించడం వల్ల వారికి అంత భారం అని చెప్పడానికి వీలులేదు రైతులు ఉత్సాహంగా ఈ సెస్సు ఇవ్వడానికి పనులు జరిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. డెల్టా కాని ప్రాంతాలలో కూడా కొన్ని వాగులవల్ల పై నుంచి నీరు రావడం, ఈ దిగువ ప్రాంతాలలో వరదలు రావడం, దానివల్ల కొన్ని గ్రామాలు నష్టపోవడం జరుగుతున్నది.

12-05 p.m. ఇటువంటివన్నీ సరిచేయాలంటే యీ బిల్లు అవసరం యెంతైనా ఉంది. ఇకపోతే యీ నల్లమడ డ్రైన్ యిందులో యిచ్చిన విధంగా పెదనందిపాడు బ్రిడ్జి నుంచి కొమ్మమూరు కాలువ వరకు అన్నారు. ఈ పని కొంత టేకప్ చేయడం జరిగింది. అప్పర్ నల్లమడ వర్క్ యింతవరకు టేకప్ చేయలేదు. ఇక్కడ దాదాపు రూ. 5,6 కోట్లు విలువ గల పని చేయవలసి ఉంది. దీనిని కూడా యిందులో యిన్క్లూడ్ చేయాలని కోరుతూ యీ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఎం. బాలక్రిష్ణారావు:—అధ్యక్షా, మైనర్ యిరిగేషన్ శాఖామంత్రి గారు ప్రవేశపెట్టిన డెల్టాయేతర భూమిమీదకూడా డ్రయినేజ్ సెస్ వసూలు చేయాలనే ప్రతిపాదనను బలపరుస్తున్నాను. ఎందుచేతనంటే ముఖ్యంగా డెల్టాయేతర ప్రాంతాలలో, వరదవల్ల సారవంతమైన భూమి ఎరోడ్ అయిపోయి కొంతభూమి హరణం జరుగుతుంది. ముఖ్యంగా యీ నల్లమడ డ్రైన్ నుంచి పెదనందిపాడు రోడ్డు దగ్గర ఉన్న బ్రిడ్జు దగ్గర నుంచి కూడా అది కొమ్మమూరు కాల్వలో కలిసేవరకు కట్టలు ఉన్నాయి, ఆ తర్వాత కొమ్మమూరు కాలువలో కలిసిన తర్వాత యీ డ్రెయిన్ కట్టలన్నీ తెగిపోవడంవల్ల దాదాపు 1564 చదరపు కిలోమీటర్ల ప్రాంతం కేచ్ మెంట్ యేరియా ముంపుకు గురి అయి వాటిలో ఉన్న పంటనష్టం అయి యిట్లా ఆ డెల్టాలో ఉన్న 29.45 చదరపు కిలోమీటర్ల ప్రాంతం నష్టం పడడం జరుగుతోంది. దీనికి రక్షణ కావాలంటే మనము నాన్ డెల్టా యేరియా మీద కూడా సెస్సు విధించాలి. అక్కడ ప్రయోజనదారులు మురుగుపారుదల సెస్సు విధించడానికి సుముఖంగా ఉన్నారు. ఈ పథకం వల్ల ప్రయోజనం చేకూరి వారి నుండి సంవత్సరానికి హెక్టారుకు రు. 50 లు చొప్పున మురుగుపారుదల సెస్సు విధించి వసూలు చేయబడుతుంది. ఈ విధంగా నిధులు మనము వసూలుచేసి, కృష్ణా, గోదావరి, పెన్నా డ్రయినేజ్

స్కీమును పూర్తి చేసినాము. అదేవిధంగా యీ నల్లమడ నాన్ డెల్టా యేరియాలో రైతుల నుంచి వసూలు చేసిన సెస్సును సిధిగా యేర్పాటు చేసి కృష్ణా, గోదావరి, పెన్నా డ్రయినేజ్ నిధికి జమ చేసి, యే నాన్ డెల్టా యేరియామీద సెస్సు వసూలు చేసినామో ఆ ప్రాంతం వారికే దీనిని ఖర్చుపెడితే ఉపయోగపడుతుంది. అప్పుడు రైతులు వారి పంటను యెక్కువగా పండించుకోవడానికి వీలుపడుతుందని తెలియజేస్తూ యీ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, యీ డ్రయినేజ్ సెస్సు యిదివరకు డెల్టా ప్రాంతంలో వసూలు చేయబడింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని నాలుగున్నర కోట్ల రూపాయలు వసూలుచేసి మూడున్నర కోట్లవరకు ఖర్చు చేసినారు. దీని ఫలితంగా యెట్టి మురుగునీటిపారుదల సదుపాయాలు కల్పించినట్లు కనపడడం లేదు. డబ్బు మాత్రం ఖర్చు అయిపోయింది. ఇప్పుడు యీ వసూలు చేయబోయేది యీ బిల్లు ఆధారంగా యిప్పుడున్న పరిస్థితిని బట్టి పరిశీలిస్తే వారు చెప్పిన 10,000 ఎకరాలకేనా? ఇది ముఖ్యంగా యీ నాగార్జునసాగర్ యేరియాలో మొత్తం యేరియాకు వర్తిస్తుందా? లేకపోతే కొన్ని ఎకరాలకే వర్తిస్తుందా? ఇక్కడ యన్ని ఎకరాలలో వసూలు చేస్తారనే స్పష్టత లేదు. ఈ లబ్ధి పొందేవారు వరకు అయితే రూ. 2 లక్షలు వస్తాయి. ఈ వసూలు చేసేది అంతా అక్కడ పని చేసేవారికే పోతున్నాయి. ఇక్కడ ఉదహరించిన దానిని బట్టి పరిశీలిస్తే యే పనిని మనము చేయాలని అనుకున్నామో ఆ పనికి పూనుకున్నప్పుడు ఆ పని తాలూకు డబ్బు అందుకు ప్రయోజనం పొందేవారిమీదనే ఖర్చు చేయాలనేది చాలా పొరబాటు. అది అయితే యిప్పటివరకు వసూలు చేస్తున్న పన్నులన్నీ ధర్మారావుగారు చెప్పినట్లు కమర్షియల్ టాక్సెస్ ఉన్నాయంటే, అది ఆ వసూలు చేసేవారికే ఉపయోగమించమంటారా? అలాగయితే అది న్యాయం కాదు. ఇదివరకు వసూలయిన డ్రయినేజ్ సెస్సు ఆ పనులు చేయడంలో దుర్వినియోగం అవుతున్నాయి. గుంటూరు జిల్లాలోని ఒకానొక ముఖ్య కాలువకు సంబంధించిన డ్రయినేజ్ పనులు గురించి యింతవరకు ఫైనలైజ్ కాలేదు. దీనిని గురించి అన్ని మీటింగ్సులో చర్చించబడుతోంది కాని పని జరగడం లేదు ఇదివరకు మనకు వస్తున్న నిధులు సద్వినియోగం కాలేదు. దానితో యీ డ్రయినేజ్ పని చేయడానికి అవకాశం ఉంది. పెద్ద అవకాశాలను పెట్టుకోవడానికి చిన్న కారణాలను చూపి యీ పనులు చేయడం భావ్యం కాదు. రైతు మీద యిప్పటికే ఉన్న భారం చాలు. ఇంకా యెక్కువగా భారం వేయడం మంచిది కాదు. కనుక యీ బిల్లును ఉపసంహరించుకుంటే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట) :— కృష్ణా, గోదావరి, పెన్నా డెల్టా ప్రాంతాలలో మురుగునీటి తీరువ పెంచినందువల్ల అక్కడ రైతులకు

యిప్పటికే భారంగా ఉంది. ఇప్పుడు యీ నల్లమడ డ్రియినేజ్ సెస్సువల్ల అక్కడ రైతాంగానికి అదనపు భారం పడుతుంది. ఇప్పటికే రైతులు కరువు కాటకాల వల్ల సతమతమవుతున్నారు. ఇప్పుడు యీ క్రొత్త సెస్సు విధించడం 12-15 p.m. సరియైనది కాదు. ఈ పన్నులు పెంచే పద్ధతి ఏమీ బాగా లేదని మనవిచేస్తున్నాను. ఒక ప్రక్కన రైతులు రసాయనిక ఎరువులు పెరిగి నానా అవస్థలు పడుతున్నారు. పురుగు మందులు పెరిగినవి. ఈ పరిస్థితులలో మీరు నల్లమడలో రైతులు కోరినారని చెప్పి నీటి పన్ను పెంచడము అనేది ఆ ప్రాంతానికి ఎంతో దెబ్బ అని మనవి చేస్తున్నాను. ఈ కరువు కాలములో రైతులు ఈ అదనపు భారము వేయడమనేది చాలా విచారకరమని నేను మనవి చేస్తున్నాను. ఇది సరియైన పద్ధతి కాదు. మీరు బిల్లులో ఉదహరించినట్లు 1908, 1864 చట్టాలు ప్యూడల్ రాజులు చేసినటువంటి చట్టాలు. మీరు ఒక ప్రక్కన రైతే రాజు, రైతే అన్నదాత, రైతే దేశానికి వెన్నుముక అని రైతు గురించి చెబుతూ అదే రైతు మీద యిటువంటి పన్నులు వేసి ఈ బిల్లును తీసుకుని రావడం అనేది సరియైన పద్ధతి కాదని నేను మనవి చేస్తున్నాను. రైతుల మీద డ్రైనేజి సెస్సు వేయడం అనేది మంచి పద్ధతి కాదు. ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నామని మా పార్టీ తరపు నుంచి ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— గత రెండు మూడు సంవత్సరాలుగా రైతుల పరిస్థితులు చాలా దైన్యంగా, హృదయ విదారకంగా ఉన్నాయి. వారు పండించే పంటకు గిట్టుబాటు ధర లేక సతమతమవుతూ ఉంటే, వారికి గిట్టుబాటు ధర లభింపచేయడం ఎట్లాగు అనే ఆలోచన చేస్తున్న ఈ సమయంలో నాన్ డెల్టా ఏరియా అని చెప్పి డ్రైనేజ్ సెస్సును రైతుల మీద విధించడం చాలా శోచనీయం. దేశములో 100 కి 80 మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్న రైతాంగం మీద ఈ పన్నులు భారము వేయడం అనేది ఎంతవరకు సమంజసము అనేది ఆలోచించాలి. రైతాంగము పండించినటువంటి పంటలకు కనీసము గిట్టుబాటు ధర లేని పరిస్థితులలో ప్రభుత్వం ప్రకటించినటువంటి సపోర్టింగు ప్రయిస్ లేని పరిస్థితులలో ఈ విధంగా పన్నులు భారము మోపడం ఏవిధంగా సమంజసమని అడుగుతున్నాను. యిటు రాష్ట్రప్రభుత్వము గాని, అటు కేంద్ర ప్రభుత్వం గాని రైతులను ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. ఈ ప్రభుత్వాలు వైఖరి గమనించినట్లయితే మనకు స్పష్టముగా తెలుస్తూనే ఉంది. పార్లమెంటులో తెలుగుదేశం సభ్యులు రైతులు వట్ల వ్యవహరిస్తున్న వైఖరి ఏమిటో మనం గమనిస్తూనే ఉన్నాము. కాటన్ ప్రయిస్ విషయం తీసుకుంటే 580 రూపాయలు కేంద్రప్రభుత్వము యివ్వలేని పరిస్థితిలో ఉంటే రాష్ట్రప్రభుత్వము మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయించాలని ఆలోచన చేసినా కదలలేని పరిస్థితులో ఉన్నప్పుడు ప్రత్తి పండించిన రైతులు 100 కోట్ల రూపాయలు దాకా నష్టపోయిన పరిస్థితులు కలిగినవి 800 రూపాయలు క్వింటాలు అమ్మినటువంటి మిర్చి ఈ సంవత్సరము క్వింటాలు 400 రూపాయలకు కూడా అమ్ముడు కాని పరిస్థితులు ఏర్పడి ఆ పండించినటువంటి మిర్చి పెంట మీద

పోసుకునే పరిస్థితి ఏర్పడినది. ఈ రైతాంగం మీద – నాన్ డెల్టా ఏరియా రైతాంగం మీద డ్రైనేజ్ సెస్సు వేయడం అనేది చాలా శోచనీయం. మొదటి దశలో నల్లమడ మురుగు పారుదల పరివాహక ప్రాంతం క్రింద అభివృద్ధి పనులకు చేపట్టడానికి అయిదు సంవత్సరాల కాలం పాటు క్లాజు మూడులో చెప్పిన ప్రకారం హెక్టారు ఒక్కింటికి 50 రూపాయలు చొప్పున వసూలు చేయాలని మీరు చెబుతున్నారు. ఈ విధంగా విధించిన సెస్సువలన 50 లక్షల రూపాయలు వరకు రావచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ 50 లక్షల రూపాయలు ఆ రైతాంగాం మీద వేయాలని ఆలోచన ప్రభుత్వం చేయడం చూస్తే రైతులను ప్రభుత్వము పిల్చి, పిప్పి చేసే విధానంగా కనపడుతోంది. వారి మీద డ్రైనేజ్ సెస్సు వించడమనేది చాలా విచారకరమైన విషయమని భావిస్తున్నాను. ప్రభుత్వము ఇది అవసరమని అనుకుంటే దీని మీద సరియైన అవగాహన కావాలని ప్రభుత్వము అనుకుంటే ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించిన తరువాత దీని మీద ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను

డా. యస్. చంద్రమౌళి :—అధ్యక్షా, నాన్ డెల్టా ఏరియాలో రైతుల మీద డ్రైనేజ్ సెస్సు విధిస్తూ మైనర్ ఇరిగేషను మినిష్టరుగారు ప్రవేశ పెట్టిన బిల్లును నేను హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాను నల్లమడ ఏరియాలో ఉన్నటువంటి అంటే దిగువ నల్లమడ ఏరియాలోని రైతులు సంగతి మనకు తెలుసు. అక్కడ ఉన్నటువంటి రైతులు దాదాపు రెండు శతాబ్దాలుగా యకరానికి 1000 రూపాయలు ఖర్చు పెట్టినా యింటికి ఒక రూపాయి విలువ చేసే పంట పట్టుకుని వెళ్లలేకపోతున్న దుర్గతి మనకు తెలుసు. 1969 సంవత్సరములో నవంబరు నెలలో నల్లమడ క్రింద కలిగినటువంటి దుర్ఘటన చూసినట్లయితే మన కళ్ళు చెమర్చిన విషయం మనకు తెలుసు. అక్కడున్నటువంటి నల్లమడ, కొమ్మూర్రు అప్పాపురం ఏరియాలు సముద్రమయం అయిపోయింది. ఆ రైతులు శాపగ్రస్తులు, వారిని ఆదుకోవాలని అనుకోవడంలో, వారికి సహాయం చేయాలని అనుకోవడంలో ఎవరికి ఎటువంటి బేధాభిప్రాయము ఉంటుదని నేను అనుకోవడం లేదు. ఇది నిర్వివాదాంశమైన విషయం నల్లమడ దిగువ ఏరియాలో అంటే పెద్దనందిపాడు, కొమ్మూర్రు, అప్పాపురం చానల్సు కట్టుదిట్టము చేయవలసిన అవసరం ఉంది. పెద్దనందిపాడు రోడ్డు పొడవునా బ్రీచెస్ లేకుండా అప్పాపురం వరకు బ్యాంక్సు కట్టుదిట్టము చేసి వరదలు వచ్చినా బ్రీచెస్ పడకుండా తట్టుకునే పరిస్థితులు కల్పించాల్సిన అవసరం ఉంది. డెల్టా ఏరియాలలో డ్రైయిన్స్ సరిగా లేని కారణంగా బ్రీచెస్ ఏర్పడుతున్నాయనే విషయం గమనించవలసి ఉంటుంది. నాన్ డెల్టా ఏరియా దానివలన నష్ట పోతున్నదనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. కాబట్టి నాన్ డెల్టా ఏరియాలో కూడా డ్రైనేజ్ సెస్సు వసూలు చేయాలని వారి పరిస్థితులు బాగు చేయాలని అనుకోవడంలో ఎటువంటి తప్పులేదు. అక్కడున్నటువంటి రైతులు

కడు పేద పరిస్థితులలో ఉన్నారన్న మాట వాస్తవమే. వారు కష్ట పడుతున్న మాట వాస్తవమే. అక్కడున్నటువంటి రైతులు పరిస్థితులు చూసినప్పుడు—వారికి ఏవిధంగా సహాయం చేయగలుగుతామా అని ఆలోచన చేసినప్పుడు అక్కడ రైతులు మేము ఖర్చు పెట్టుకోవడానికి సిద్ధంగా ఉన్నామని వారు ముందుకు వచ్చారు. ఎకరానికి ఎంత వసూలు చేయాలని అనే విషయం ఆలోచన వచ్చినప్పుడు 20 రూపాయలు వసూలు చేయాలని ఆలోచన చేస్తే అది పెద్ద మాట కాదు వారు ప్రతి సంవత్సరం యకరానికి 1000 రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపడుతున్నారు. అటువంటిది వారు యకరానికి 20 రూపాయలు కట్టి వారు సహాయం చేసుకోవడం మంచిదే. స్టేట్ గవర్నమెంటు గాని సెంట్రల్ గవర్నమెంటుగాని దీని గురించి వేరే ఫండ్సు ప్రొవైడు చేయాలని కోరుతున్నాను. రైతుల దగ్గర యకరానికి 20 రూపాయలు వసూలు చేస్తున్నటువంటి మొత్తాన్ని ఆ పనులకే ఖర్చు పెడుతుందని నేను నమ్ముతున్నాను. స్టేట్ గవర్నమెంటు ఫండ్సు ప్రొవైడు చేసి ఆ ఫండ్సుతో ప్రభుత్వ యంత్రాంగానికి ఖర్చు పెట్టాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మీరు యిచ్చినటువంటి ఫైనాన్షియల్ మెమోరాండంలో దీని గురించి మీరు యిచ్చినటువంటి వివరణ చూసి నేను యిటువంటి సూచన చేయవలసి వస్తున్నది. మీరు ఆ విధంగా ఫండ్సు ప్రొవైడ్ చేయకపోతే రైతుల దగ్గర నుంచి వసూలు చేసినటువంటి సొమ్మును స్టాఫ్ జీతభత్యాలు, డి. ఏ. లు క్రింద వినియోగపడు
12-25 p. m. తుందనే భయం నాకు కలుగుతుంది. ప్రభుత్వ ఖజానాను పూరికే ఖర్చు చేసే విధంగా వుండకూడదు. ఈ బిల్లును సమర్థిస్తూ, నేను చేసిన సూచనలను అమలు చేస్తూ అందుకు తగిన ఎమెండ్ మెంట్స్ తీసుకొనివచ్చి, రైతులకు తగిన సహాయం చేయాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :—అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ మరియు డ్రయినేజీ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమగ్రంగా సమర్థిస్తూ ఈ బిల్లు ఎంత అవసరమో, ఎంత ఉపయోగకరమో కొన్ని విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. మిత్రా కమిటి డెల్టాతోపాటు, నాన్ డెల్టాలో కూడా శిస్తు వసూలుకు రెకమెండ్ చేశారు. ఇంప్లిమెంటేషన్‌లో కొన్ని లోపాలు జరగడం వల్ల రైతులు కొన్ని నష్టాలకు గురవుతున్నారు. బుడమలేరు, పెదనందిపాడు, కొమ్మమూరు వంటి ప్రాంతాలు మురుగునీరు పారు ప్రదేశాలుగా వున్నాయి. ఇవి వర్షాకాలంలో చిన్న చిన్న వాగులు, నదులు పొంగి ఒక్కసారి ఫ్లాష్ అవడం వల్ల ఆ ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. రైతులు పంటలుపోయి నష్టపోతున్నారు. అప్‌ల్యాండ్ మురుగునీరు పోకపోవడంవల్ల దెబ్బతింటున్నది. అప్‌ల్యాండ్ డెవలప్ చేయాలంటే ప్రత్యేకంగా ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేసి, అందుకు ప్రభుత్వము సెస్ వసూలు చేయడం ఈ బిల్లు ద్వారా ఆ అవకాశాన్ని కలుగజేయడం జరిగింది, అందువల్ల ఈ బిల్లును సమర్థిస్తున్నాను. ఫ్లడ్ బ్యాంక్స్‌ను

ఏర్పాటు బుడమేరు, తమ్మిలేరు, మున్నగు మురుగునీరు పారుదల ప్రాంతాలలో కొందరు ఎన్‌క్రోచ్ అయి, వ్యవసాయం చేస్తున్నారు. ఆ ఎంక్రోచర్సును తీసివేసి వదులను స్ట్రెయిట్ లైన్ చేస్తే, తప్పకుండా అప్‌ల్యాండ్ సాగుచేయటానికి వీలు ఏర్పడుతుంది లిఫ్టు ఇర్రిగేషన్ లేకపోవడంవల్ల ఈ డ్రెయినేజి మూలాన రైతులు యిబ్బంది పడుతున్నప్పుడు, ఈ బిల్లు ఎంత అవసరమో చెప్పనవసరము లేదని భావిస్తున్నాను. మురుగు నీరువల్ల బాధపడే రైతులకు ఈ బిల్లువల్ల సౌకర్యము కలుగుతుందని మనవిచేస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—అధ్యక్షా, ఈ బిల్లుద్వారా ఇప్పటికే యిబ్బందికి 12.30 p. m. గురవుతున్నటువంటి రైతులకు ఇంకా భారాన్ని మోపేటటువంటి ఈ బిల్లును తీసుకొని రావడం దురదృష్టకరము. రైతు కుటుంబము నుండి వచ్చిన సభ్యులే రైతులకు మరింత భారాన్ని మోపేవిధంగా ఈ బిల్లును తెచ్చారు. కొందరు సభ్యరాండ్రు, ఇందిరాగాంధి ప్రభుత్వములో ఇంప్లిమెంట్ చేయనిది ఈ ప్రభుత్వము ఇంప్లిమెంట్ చేస్తున్నదని అన్నారు. వారిని ఆ విధంగా బదనాం చేస్తున్నారు. వారు భారంమోపే కార్యక్రమాలు అమలు పెట్టలేదు. డ్రెయినేజి మినిష్టరు గాని, మరొక మినిస్టరుగాని వారు ప్రజలకు చేసిన వాగ్దానాలను మరచి అధికారంలోకి వచ్చిన తరువాత....

మిష్టర్ డిప్యూటి స్పీకర్ :—సభ్యులవైపు తిరిగి మాట్లాడకూడదు. చైర్‌ను ఉద్దేశించి మాట్లాడాలి.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :—వారు కొత్తగా మంత్రిగా వచ్చారు. ఇపుడు ప్రధానంగా రైతుపైన భారం మోపుతున్నారు. ఈ ప్రభుత్వము తీసుకొన్న నాన్ డెల్టా ప్రాంతములో డ్రెయినేజి సెస్ యివ్వాలని ప్రతిపాదించే ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలెనని కోరుతున్నాను. రైతులకు సబ్సిడీ యిచ్చే మరొక కార్యక్రమాన్ని తీసుకోండి. నాన్ డెల్టాలోని రైతులను ఆదుకొనే కార్యక్రమాన్ని తీసుకోండి. బాధపడేవాళ్ళ దగ్గరనుంచే సెస్సు వసూలు చేసి, వాళ్ళకే పంచి పెడతామంటే అది జరిగే పనికాదు. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోకపోతే వ్యతిరేకిస్తామని మనవిచేస్తున్నాను. సంఖ్యాబలం వుందనిచెప్పి పాస్ చేసుకొంటారు. అది న్యాయం అనిపించుకోదు. దీన్ని ఉపసంహరించుకోవాలని, ఈ ప్రభుత్వాన్ని, ప్రజల ప్రభుత్వమని, ప్రజలయొక్క వాక్కులతో గెలిచిందనే వాళ్ళలో నేనొకడినని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, ఇంత కాలానికి డ్రెయినేజి సెస్సును నల్లమడ ప్రాంతములో వసూలు చేయాలని ఈ ప్రభుత్వానికి వచ్చినందుకు సంతోషంగా వుంది. కాని ఈవాళ ముఖ్యమంత్రిగారు హౌస్‌కు సమర్పించిన వేతన సంఘము చేసిన సిఫారసులవల్ల ఉద్యోగస్తులకు జీతాలు పెంచడంవల్ల 138 కోట్లు రూపాయలు అదనపు భారమైంది. రైతుల దగ్గర నుండి 10 లక్షల

రూపాయలు వసూలు చేయడం 133 కోట్లలో అతి చిన్న ఎమౌంటు. అందువల్ల ఇంత చిన్న ఎమౌంటుకు రైతులను ఎందుకు అవస్థ పెట్టాలి? ఇప్పటికే అనేక రకాలుగా పరోక్షంగా రైతాంగము నుండి ఆదాయం తీసుకొంటున్నాము. సేల్స్‌టాక్స్ వసూలుచేయడంలో ఉద్యోగస్తులు కాజేసే డబ్బును బిగపడితే 10 లక్షలు పూడుతాయి. దానికోసము ఇంతమంది రైతులను బాధపెట్టవలసిన అవసరం లేదు, రైతులు 'మేము డబ్బులు ఇస్తాము పని చేయండి' అని అంటున్న మాట వాస్తవము. కొన్ని దశాబ్దాలుగా జీవన్మరణ సమస్యగా వున్న ఈ సమస్యను అప్పటి ప్రభుత్వాలు అమలు చేయలేదు; కనీసము మేమైనా డబ్బు ఇస్తాము అని చెప్పి గత్యంతరములేక డిమాండు చేశారు. ఇప్పటికైనా పునరాలోచనచేసి ఈ భారాన్ని తీసివేయాలని కోరుతున్నాను.

రైతులపైన ఇంత పన్నుభారం వేస్తారని నేను అనుకోలేదు. కనీసము పేదవారిపైన అయినా ఈ భారం లేకుండా చేయండి. 2 1/2 ఎకరాలు భూమి వున్న వారిని మినహాయించండి. తతిమ్మ వారిపైన వేయండి ఆ విధంగా నేను సవరణ కూడా చేశాను. ఐదు సంవత్సరాలలో నిర్ణయిస్తామని ఇందులో ఏమి చెప్పారంటె —

"Th^re is need for taking up improvements and forming flood banks on either side of the Nallamada drain above Appapuram Channel upto Pedanandipadu road bridge."
అని అన్నారు. భౌగోళిక పరిస్థితి తెలియదు. కాని దీనితో సరిపోతుందా? 1978–79లో పుచ్చలపల్లి సుందరయ్య గారు డ్రెయినేజి బోర్డు చైర్మన్‌గా వున్నపుడు రైతులు 4–5 గంటలు చర్చించారు. 78–79 నాడు 50 లక్షలకు పైన డబ్బు వసూలు అయిందితప్ప, పనిమాట లేదు. ఆ రోజులలో 50 లక్షలకు
12-35 p.m. పైన ఉన్న అంచనాలో మరి ఈ 10 లక్షల రూపాయలతో ఈ రోజున ఈ స్కీము ఎలా చేయగలుగుతారు? స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో చెప్పినట్టుగా ఇది కాంప్రహెన్సివ్‌గా చేబోతున్నారా? సరిగా లెక్క కడితే 10 లక్షల 1180 రూ.లు వస్తుంది. జీతాలకు సంవత్సరానికి రెండు లక్షలు అవుతుంది. జీతాలు పోను మిగిలింది ఎంత? పంచాయతీరాజ్ వ్యవస్థ మాదిరిగానే ఈ డ్రయినేజి బోర్డుకూడా ఉంటుందా? దీని విషయంలో స్పష్టత ఉండవలసిన అవసరం ఉన్నది. ఈ డ్రయినేజి స్కీము కొరకు అందులో నల్లమడ ప్రాంతంలో రైతులు నిత్యము ఆందోళన చెందుతూనే ఉన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం పుట్టినప్పటినుంచి దీనిని ప్రధాన సమస్యగా తీసుకుని ఆందోళన చేసింది. మిగతా వారు కూడా చేస్తూనే ఉన్నారు. డ్రయినేజి సమస్య మొదటినుంచి ఒక విపరీతమైన సమస్యగా ఉంది. అయితే ఈ సమస్యను మీరు జాగు చేయకుండా ఈ 5 సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసేటట్లు చూడండి, ఇది ఐదు సంవత్సరాలలో పూర్తి అవుతుంది అని నేను అనుకోవడం లేదు. రేపు రాబోయే పంచాయతి ఎలక్షన్సుకి నల్లమడ ప్రాంతంలో ఉండే ప్రజలను జోకొట్టడానికి ఇది చేస్తామని అంటున్నారని

అనుకుంటున్నాను. ఇది పేదవారి మీద పడకుండా ధనికుల మీదనే పడేట్లు చూడండి. దీనికి మా సవరణలు కూడా ఉన్నాయి. వాటిని కూడా చూడమని కోరుతున్నాను.

Sri Md. Mukarramuddin (Charminar) :- Sir, the avowed object of this Bill is to provide for a drainge system in certain of the rivers. In 1985 also a similar legislation was undertaken and this piece-meal legislation is just intended to multiply the Acts. In fact, in the Andhra Pradesh Krishna, Godavari and Pennar Cess Act itself this provision could have been made for all the areas. One thing which in particular I want to bring to the notice of the House is there are certain other rivers like Manjira which also needs similar drainage system. On the river Manjira three Projects are coming up. One Project is already there viz., Nizamsagar which has got silted. There are other two Projects which are coming up at Sangareddy and Singur which are also getting silted. The point is the State Government should take up drainage schemes in all the areas wherever the rivers flow. This sort of piece-meal legislation is not desirable. This is one submission which I want to make before the House.

The other one is that it is the duty of the State Government to implement such schemes. Certainly, the ryots who do not get much benefit they do cultivation but nobody knows that these days cultivation is not profitable. If more cess is levied and more taxes are imposed, certainly it will be against the interests of the ryots. It is the duty of the State Government to provide the requisite monies for the implementation of the schemes. therefore, my submission is that this Bill should be withdrawn and no taxes should be levied on the ryots who are already not working in profitable conditions. It is in the interest of agriculture that this Bill be withdrawn.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :— అధ్యక్షా, ఈ బిల్లును ప్రవేశ పెట్టడం ప్రభుత్వం యొక్క తెలివి తక్కువ తనమని భావిస్తున్నాను. ఎందుకంటే ఈ బిల్లుకు సంబంధించినంతవరకు ఆ ఏరియా యొక్క స్వరూప స్వభావాలు తెలియనటువంటి వారు చేసినటువంటి వత్తిడివల్ల ఈ బిల్లును ప్రవేశ పెట్టారు అని భావిస్తున్నాను. ఈ నల్లమడ ప్రాంతం నాగార్జునసాగరు 10, 11 బ్లాకులలో వుంది. మొట్టమొదటలో ఈ బ్లాకులో పొగాకు పండించేవారు, పొగాకు తీసివేస్తే వారికి నష్టము జరుగుతుందని దీనిని ఆయకట్టు నుంచి తీసివేయడం జరిగింది. కాని కొన్ని సంవత్సరాలకు సెలినీటి రావడం జరిగింది. అప్పుడు పొగాకు పండించడం మానేశారు. ప్రత్తి పండించడం మొదలు పెట్టారు. డెల్టావారి మీద వేయవలసిన పన్ను వాన్ డెల్టా వారి మీద వేయడం వారు చేసిన తప్పుకు వీరిని

శిక్షించడం సరికాదు. దానికి బదులుగా ఫ్లడ్సును కంట్రోలు చేయడానికి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు గాని డైవర్షన్ స్కీమ్సు గాని పెట్టి పెర్క్యులేషన్ టాంక్సు ఏర్పాటు చేస్తే తొందరలో భూమి పదును కావడానికి అవకాశం ఉంది. అటువంటిది చేస్తే నల్లమడ ప్రాంతంనుంచి ఫ్లడ్సు కంట్రోలు చేయడానికి అవకాశం ఉంది. అంతేకాని ఆయకట్టునుంచి వేరుచేసిన ప్రాంతానికి సరిగా పంటలు పండని దానికి నేను చెప్పిన స్కీమ్సు తీసుకోడానికి బదులుగా వారి మీద పన్నులు వేసి రైతులు ఆహ్వానిస్తున్నారు అని చెప్పడం మంచిది కాదు. ఈ విధంగా రైతుల మీద పన్నులు వేసి వారికి మేలు చేస్తున్నాము అనడం తెలివి తక్కువ. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. నాగార్జునసాగరు ప్రాజెక్టు వచ్చిన తరువాత లక్షలాది మంది రైతులకు ప్రయోజనం వచ్చిన మాట వాస్తవమేగాని నల్లమడ ప్రాంతరైతులకు చాల ఇబ్బందిగా ఉందని ఆ నల్లమడ ఒడ్డున ఉన్న ఒక వ్యవసాయదారుడుగా మనవి చేస్తున్నాను. 1970–71లో కాలేజి నుంచి బయటకువచ్చి మూడు సంవత్సరాలు ఆ ప్రాంతంలో నేను వ్యవసాయం చేశాను. ఆ మూడు సంవత్సరాలలో నాకు మిగిలినవి అప్పులే. ఎందుకంటే అక్కడ గట్టులుగాని మురుగునీరు సౌకర్యముగాని లేక పంటలు సర్వనాశనం అవుతూ ఉండేవి. ఆ పరిస్థితిలో నేను ఆ గ్రామం వదలి వ్యవసాయం మానుకుని ఏదో వ్యాపకం వెతుక్కోవలసిన అవసరం వచ్చింది. అప్పుడు ఆ ప్రాజెక్టు వ్యయంలోనే కొంత మొత్తం కాలువలకు వెచ్చించి ఉంటే కొంత ఖర్చు పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. అనేక సార్లు ముఖ్యమంత్రిగారితో చెప్పి అనేక ప్రయత్నాలు చేసి కొంతవరకు మేము కట్టలు వేయించిన తరువాతనే రైతులకు కొంత మేలు జరిగింది. అనేక ప్రాంతాలలో వర్షకాలంలో వరదలు వచ్చి పంటలు పండించలేని పరిస్థితి ఉండేది.
12-45 p.m. అదేవిధంగా కొమ్మమూరు కాలవనుండి లోతట్టు ప్రాంతాలకు నీరు ప్రవహించడం వల్ల గ్రామాలలోని ప్రజలను తరలించవలసిన పరిస్థితి వస్తున్నది. ఈనాటికి అక్కడ గట్లు నిర్మించి మురుగునీటిని పారుదల చేయడానికి వీలును కల్పించాలి. దానికొరకు ప్రభుత్వమే నిధులు వసూలు చేయాలి. 1985 సంవత్సరం ముందు డ్రయినేజ్ సెస్సు వసూలు చేయడంజరిగింది. ఇపుడు ప్రజాప్రతినిధులుగా ఉండే వారు అందరూ కూడా యీ మురుగునీటి పారుదల విషయంలో శ్రద్ధ వహించి రైతులకు మేలు చేయాలి. గత 1984 సంవత్సరంలో వచ్చిన వరదలవల్ల తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా ఎగువ భాగాలకు విపరీతమైన నష్టాలు వచ్చిన సంగతి అందరికీ తెలుసు. దానికి ఆనకట్టలు నిర్మించడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యంగా నల్లమడ రైతుల విషయంలో చాలా బాధలు పడుతున్నారు. కొమ్మమూరు కాలువకు అండర్ టన్నెల్ కూడా కట్టాలని కోరుతూ యీ బిల్లును సమర్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటరావు (మల్లేశ్వరం) :—ఈ మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ యీ నాన్‌డెల్టా ఏరియాలో నల్లమడ ప్రాంతంలో 15,000 ఎకరాలు ముంపుకు గురి అవుతున్నందువల్ల యీ కాల్వకు చుట్టూ గట్లు వేయడం కోసము యీ బిల్లులో పొందుపరచడం జరిగింది. ఈ నాన్ డెల్టా ఏరియాలో సుమారుగా వేల ఎకరాలు నష్టపోతున్నాయి. ముఖ్యంగా పెదనంది పాడు - కొమ్మమూరు కాలవకు గట్టు కట్టనందువల్ల చాలా యిబ్బందిపడుతున్న రైతులు యీ సెస్సు కట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చినారు కాబట్టి యీ బిల్లు ద్వారా నాన్ డెల్టా ఏరియాలలో పన్నులు వసూలుచేసి ఆ విధంగా ఒక నిధిని ఏర్పాటుచేసి రైతుల శ్రేయస్సు కొరకు ఖర్చుపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. నల్లమడ ప్రాంతంలోనే కాకుండా నాన్‌డెల్టా ఏరియాలలో అన్ని ప్రాంతాలలో కూడా యీ డ్రయినేజి పనులు నిర్వహించడానికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకునే విధంగా యీబిల్లు తీసుకువచ్చింది కాబట్టి దీనిని సమర్థిస్తూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :—ఈనాడు మైనర్ ఇరిగేషన్ శాఖా మంత్రి యువకుడు అయిన వారు యీ నాన్‌డెల్టా ఏరియాలలో మురుగునీటి సెస్సును విధించడంవల్ల ఆంధ్ర ప్రాంతం రైతాంగానికి మేలు చేయకుండా వారిపట్ల అమానుషంగా ప్రవర్తించడంవల్ల వారి జీవిత చరిత్రలో యీ బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా ఒక చరిత్రను సృష్టించారు. నాన డెల్టా ఏరియాలలో మురుగునీటి పారుదల చర్యలు తీసుకోవడం తప్పనిసరే. కాని రైతాంగంపట్ల ఒకనాడు మన తెలుగు దేశం అధ్యక్షులు యీనాడు మన ముఖ్యమంత్రి అయిన శ్రీ రామారావుగారి వాగ్దానాలు చూసుకుంటే రైతులపట్ల యీ బిల్లుద్వారా ఏ విధంగా ఉన్నారో అర్థం అవుతుంది. వారు దేవుడు యిచ్చిన భూమిని, నీటిని వాడుకోవడానికి పన్నులు ఏమిటని అన్నారు. అదేవిధంగా 80 సంవత్సరాలనుంచి పాలించిన ప్రభుత్వాలు యీ పన్నులు ఏవిధంగా వేసినవి ఎత్తి చూపారు. ఇక్కడ ఉన్న అపోజిషన్‌వారే కాకుండా ఆంధ్రదేశంలో ఉన్న రైతాంగం పెట్టుకున్న ఆశలకు విరుద్ధంగా యీ బిల్లును తీసుకువచ్చారు. రైతులు పండించే పంటను వారు కష్టపడి సంపాదించిన డబ్బును ఏవిధంగా రాబట్టాలని చూస్తున్నారో యీ బిల్లు ద్వారా తెలుస్తుంది. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడల్లా రైతుల పేరుమీద ఖర్చుపెట్టినట్లు చూపించి అధికారులు భవనాలు కడుతున్నారు. మనం యిపుడు ప్రభుత్వ యంత్రాంగం క్రిందఉన్న ఉపాధ్యాయులకు, ఉద్యోగస్తులకు, ఆర్.టి.సి కార్మికులకు కోటానుకోట్ల రూపాయల్లు జీతాలక్రింద ఖర్చు పెడుతున్నాము. మన రైతాంగాన్ని దృష్టిలోపెట్టుకుంటే మురుగునీరు పారుదల లేకుండా పంటలు పండక, తినడానికి వారికి తిండిలేక ఉన్నవారివద్దనుంచి యీ సెస్సు రూపంలో ఎకరానికి 10 రూపాయల వంతున తీసుకోవడం జరుగుతున్నా, యీ డబ్బు తీసుకున్న తరువాతకూడా ప్రభుత్వం రైతుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా నెరవేర్చగలరా ? ఇపుడు యీ బిల్లుద్వారా చేపట్టే పనులు ఎన్నాళ్లలో పూర్తి చేయగలరో తెలుపకుండా డ్రయినేజి బోర్డు లేకుండా ఏ విధంగా చేయగలరో

తెలియదు. ఇపుడు రైతులు పండించే చెరుకు నగరు ప్రక్కన ఉన్న బెంగుళూరులో అమ్ముకోవడానికి వీలులేకుండా చేస్తున్నారు. చెరకు రైతులకు కూడా అన్యాయం జరుగుతోంది. ఈ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో ఎం.డిలుగా పనిచేసేవారు అనేక కోట్ల రూపాయలు నష్టాలు తీసుకువచ్చినా మరల వారికే యీ ఫ్యాక్టరీలను అప్పగిస్తున్నారు. రైతులకు మాత్రం కోఆపరేటివ్ మూవ్‌మెంటు పేరుతో ఫ్యాక్టరీలు అప్పులతో ఉన్నవాటిని అప్పచెబుతున్నారు. నేను ఎసంబ్లీ మీటింగ్సుకు వచ్చేటపుడు ఒక పేద రైతు కలిసి "మీరు ఎసంబ్లీకి వెడుతున్నారు అంటే మరల మామీద ఏ గుదిబండ పన్నుల రూపంలో వేస్తారో" అని బాధపడం జరిగింది. కాంగ్రెసువారినే కాకుండా మన అన్నగారిని నమ్మి వారికి ఓట్లు యిస్తే వారు యీ విధంగా సెస్సులు వేస్తున్నారు. ఇదివరకు డ్రయినేజీ సెస్సులు తీసివేయమని వారు ఆందోళనలు చేసారు. కోర్టులకు కూడా వెళ్ళారు. ఇపుడు నల్లమడ ప్రాంతం అంతా కూడా మురుగునీటితో నిండి పంటపొలాలకు నష్టం వస్తున్నది కాబట్టి వెల్‌ఫేర్ స్టేటుగా చెప్పుకుంటున్న యీ ప్రభుత్వం యీ డ్రయినేజీలను బాగు చేయాలి. తరువాత యీ సెస్సులు, పన్నుల పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న నిధులు కూడా దుర్వినియోగం అవుతున్నాయి. అట్లా దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నాను. నిర్జీవంగా ఉన్న రైతు నుంచి 10 రూపాయలు

12-55 p.m. తీసుకుని, డబ్బులు ఇస్తామంటేనే ఆసుపత్రిలో ఆపరేషన్ చేస్తామనే విధంగా ఉంది. నాలుగువైపుల నుంచి రైతు పరిస్థితిని తీసుకోండి. మా వైపు నుంచే కాదు. అన్ని వైపుల నుంచి తీసుకోండి. మనం రైతు కుటుంబం నుంచి వచ్చాము. గ్రామాలు పూర్తిగా నాశనం అయి ఈనాడు రైతులు చిన్న రైతులు, పెద్ద రైతులకు తేడా లేకుండా పోయింది. పెద్ద రైతు పూర్తిగా అప్పుల ఊబిలో దిగిపోతున్నాడు, చిన్న రైతు లేవలేక పోతున్నాడు. రైతు గురించి పునరాలోచించండి మిమ్మల్ని క్షమించేది లేదు. ఎలక్షన్ స్టంట్‌తో వేళ, భాషలతో మోసం చేసి పేద రైతులకు దెబ్బ కొట్టినట్లయితే ఇది మీ పార్టీకి, ఎవరికి కూడా మంచి విషయం కాదు. మనసారా చిత్తశుద్ధితో యువకుడైన మంత్రిగారు పార్టీ నాయకున్ని బ్రతిమాలి అయినాసరే ఈ బిల్లు ఉరితాడుగా ఉందని నేను ప్రప్రథమంగా మంత్రిగా రావడంతో ఇటువంటి బిల్లును ప్రవేశ పెట్టలేననే చిత్తశుద్ధితో ఈ బిల్లును పూర్తిగా ఉపసంహరించుకోవాలని. మరి ఈ బిల్లు నల్లమడలకే కాకుండా ఇతర ప్రాంతాలు అయిన నాన్ డెల్టాలో ఉన్న ఏరియాలకు వర్తిస్తుందా? అధికారాలు కూడా తీసుకున్నారు. పేజీ 10లో 'లేటర్ ఆన్ ది ప్రపోజల్ మెజర్ మె బి ఎక్స్‌టెండెడ్ టు అదర్ నాన్ డెల్టా ఏరియాస్' అని ఉంది. ఇది తీవ్రమైనది. మీరు ప్రతి బిల్లులో పొందుపరచడం మాకు అర్థం కావడం లేదు. కలక్టరు దగ్గరికి పోయినప్పుడు మీరే ఫోను చేస్తున్నారు. మళీ ఈ విషయాలన్నీ కూడా చెప్పుతున్నారు అని అంటారు. దీన్ని పూర్తిగా ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

Andhra Pradesh (Non-Delta Area) Drainage
Cess Bill, 1986 (L. A. Bill No. 6 of 1986)
Passed.

శ్రీ అన్నాబత్తుల సత్యనారాయణ :— అధ్యక్షా, ఇరిగేషన్ శాఖా మాత్యులు డ్రయినేజీ సెస్సు బిల్లును ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషం. నేను దీన్ని బలపరుస్తున్నాను. కొంత మంది మిత్రులు రైతుల మీద పెద్ద బరువు పడుతుందని చెప్పడం జరిగింది. ఈ సెస్సు వేసినందువల్ల ఏవిధమైన అభ్యంతరాలు లేవు. కొద్దిపాటి డబ్బును చెల్లించడానికి ఎక్కడా అభ్యంతరం లేదు. మురుగు పారుదల అయ్యేటట్లుగా మురుగు కాలువలు త్రవ్వడానికి ప్రభుత్వం అతి సాధారణమైన పద్ధతిలో చేస్తే సంతోషమే కాని, వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. 1969–79 వరకు డ్రయినేజీ సెస్సు కొన్ని కోట్ల రూపాయలు కలెక్టు చేసి ఎక్కడా మురుగు కాలువ త్రవ్వకుండానే ఆ డబ్బును ఎక్కడ జమ కట్టుకున్నారో, ఎక్కడ ఖర్చు చేశారో తెలియని పరిస్థితులున్నాయి, ఇవాళ మీ ప్రభుత్వం అయినా సరే కలక్టు చేసిన ప్రతి రూపాయిని కూడా రైతుకు పనికి వచ్చేటట్లుగా మురుగు కాలువలు త్రవ్వాలని రైతులు కోరుతున్నారు కనుక నేను ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు:— అధ్యక్షా, ప్రస్తుతం ప్రవేశ పెట్టిన బిల్లు మొత్తం రాష్ట్రంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవడానికి, రైతుల సమస్యలను తీర్చడానికి, రైతుల ఇబ్బందులను దూరం చేయడానికి ప్రవేశపెట్టబడినది, నిరాహార దీక్షలు చేయడానికి వీలు లేకుండా, నిస్వార్థ పరంగా ప్రజాసేవ చేయాలనేటటువంటి పెద్దలు, విజ్ఞులు, రాజకీయ వేత్తలు రైతుల యొక్క ఈతి బాధలు గుర్తించినటువంటి పెద్దలు, గ్రామాలలో ఏ రైతులు అయితే ఇబ్బందులు పడుతున్నారో ఆ రైతుల కొరకు ఈ సభలో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది కావాలి, ఈ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆశించినటువంటి పెద్దలు కూడా ఈ బిల్లును ఈ రోజున విమర్శించడం జరిగినది. వారు మురికి కూపంలో పడుతున్నటువంటి కష్టాలను, ఇబ్బందులను తొలగించడానికి ఇంకా సమర్థవంతంగా, పటిష్టంగా దీన్ని ప్రభుత్వ పరంగా తీసుకోవలసిన చర్యల కోసం, తత్ఫలితంగా అక్కడ ఇబ్బంది పడుతున్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో రైతుల యొక్క కోరిక మేరకు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్లుమీద పెద్దలు బాలకృష్ణయ్యగారు, వెంకటపతిగారు, యాదగిరిరెడ్డిగారు, శ్రీరాములు గారు, రజ్జా చంద్రమౌళిగారు, సత్యనారాయణగారు, నాయని నర్సింహారెడ్డి గారు, ఓంకార్ గారు, ముఖరముద్దీన్ గారు, సాంబయ్యగారు, బుచ్చయ్యచౌదరి గారు, సుబ్బారెడ్డిగారు, అన్నాబత్తుల సత్యనారాయణగారు సవివరమైన వారి 1-00 p.m.
అమూల్యమైనటువంటి, రైతుల పట్ల వారికున్నటువంటి సానుభూతి వ్యక్తం చేసినందులకు అభినందనలు తెలియచేస్తున్నాను. పార్టీ రహితంగా రైతుల సంక్షేమం కోరుతున్నటువంటి అభివృద్ధికర శక్తులు మొత్తం ఈ బిల్లును ఏకగ్రీవంగా సమర్థిస్తాయని భావించాను. రైతుల యొక్క కష్టాలు, వారి యొక్క

ఇబ్బందులను తొలగించాలని తలచేటటువంటి పెద్దలందరూ దీనిని వ్యతిరేకించడం శోచనీయంగా నేను భావిస్తున్నాను. ఏది ఏమైనప్పటికీ ...

శ్రీ ఎం. ఓంకార్.—రైతులందరూ ఒకే స్థాయిలో లేరు కదా? ఒకే స్థాయిలో ఉంటే వేరే రకంగా ఉంటేది.

(ఇంటరప్షన్)

శ్రీ టి. నాగేశ్వరరావు:—ఏమి అయినప్పటికి మిత్రులు నిజంగా, రైతుల యొక్క సమస్యలు తెలుసుకునేటటువంటి పెద్దలు దీన్ని సానుభూతి పరంగా, సిద్ధాంతపరంగా వ్యతిరేకించినప్పటికీ దీన్ని సామాజికపరంగా, వారి యొక్క విశాల హృదయంతో రైతుల ఇబ్బందులకు అర్థం చేసుకొని సమర్థించవలసిన అవసరాన్ని గుర్తిస్తారని, పైకి మాట్లాడుతున్నటువంటి....

(ఇంటరప్షన్)

అందరూ సంతోషంగా రైతుల యొక్క ఇబ్బందులను గమనించి సమర్థించవలసిందిగా కోరుతున్నాను. రైతుల యొక్క ఇబ్బందులను ప్రభుత్వం తీర్చడానికి ఈ విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తత్ఫలితంగా ఇప్పుడు కోరుతున్నటువంటి నల్లమడ ప్రాంతంలో దీన్ని ప్రవేశ పెట్టడం కాకుండా వచ్చే కాలంలో ఇంకా ఎక్కడైనా రైతులు ముందుకు వచ్చి, వారికి ఇబ్బంది జరుగుతుందని ఈ బిల్లు ద్వారా మమ్మల్ని కూడా అడగకోవాలని కోరినట్లయితే దీనిని తీసుకోవడానికి అభ్యంతరం లేదని తెలియ చేస్తున్నాను. అదే విధంగా ఇంకా అనేకమైన కార్యక్రమాల ద్వారా అనగా, లిఫ్టు ఇరిగేషన్ ద్వారా, డ్రైనేజి, డైవర్షన్ స్కీముల ద్వారా, మురుగు కాలువలు మళ్లించడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలియ చేస్తున్నాను. ఈ బిల్లు ద్వారా సంకల్పించేటటువంటి సదుపాయాన్ని రాష్ట్ర ప్రజలకు కలిగించడానికి ఈ శాసన సభ దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీ అందరిని కోరుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :—దీంట్లో మీరు ప్రతిపాదించినటువంటి మొత్తం నల్లమడ డ్రైనేజి స్కీమ్ కవర్ అయినదా? లేక పాక్షికంగా కవర్ అయినదా? మొత్తం సమగ్రంగా ఉందా?

శ్రీ టి. నాగేశ్వరరావు :—మొత్తం సమగ్రంగానే ఉంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా, బిల్లు స్టేట్ మెంట్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో చెప్పింది ఏమిటంటే, ఈ నాడు డ్రయినేజ్ సెస్సు ఎట్లా ఉందంటే, ఏ డివిజన్‌లో కలక్టు చేసిన ఎమౌంట్ ఆ డివిజన్‌లోనే ఖర్చు పెట్టడం జరుగుతుంది తప్ప ఇంకో డివిజన్‌లో ఖర్చు పెట్టడం జరగదు దానిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరగదు. ఇదివరకు మనం పాత డ్రైనేజి సెస్సు బిల్లును పాసు చేశాము. అదే విధంగా ఈ నాన్ డెల్టాలో కలక్టు చేసిన ఎమౌంట్,

ఆ పర్టికులర్ ఏరియాలోనే ఖర్చు చేస్తామని ఖచ్చితంగా చెప్పగలుగుతారా? రెండవది, రు. 50 లు హెక్టారుకు అని అంటున్నారు. సేమ్ అనాలజీ వేరే చోట్ల వీలుపడదు. అక్కడ ఉండే సర్ కంస్టాన్సెస్‌ను బట్టి, క్వాంటుమ బట్టి, ఎక్స్‌పెండిచర్‌ను బట్టి, మనం కలక్టు చేసేటటువంటి సెస్సు డిఫర్ అవుతుంది. ఇవి రెండూ క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. నాగేశ్వరరావు :— ఏ ప్రాంతంలో, ఏ రకంగా అయితే మనం పర్టిపోర్షనేట్‌గా ఖర్చు చేయడానికి అవకాశం ఉందో ఆ ఎమౌంటును ఆ ఏరియాలో ఫిక్సు చేయడం జరిగింది. అదే విధంగా ఏ ప్రాంతంలో వసూలు చేసినటువంటి సెస్సును ఆ ప్రాంతంలో ఖర్చుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ ఎ. ధర్మారావు :— డెప్యూటీ స్పీకర్ సర్, క్లాజ్–2 (బి)లో 1.05 p.m.
యిచ్చిన డెఫినిషన్ ప్రకారం, నాన్ డెల్టా ఏరియా అంటే మాకు అర్థం అయేది "Non delta area means the area comprising all the lands other than the lands in the deltas of the Krishna, Godavari and Pennar rivers irrigated whether by flow or lift under the net work of canals from any drain;" డ్రెయిన్స్ ద్వారా నీరు తీసుకొని సాగు చేసే పొలాలకు దీన్ని అప్లయ్ చేస్తారు కదా. డ్రెయిన్స్ ద్వారా నీరు తీసుకొని వాటికి వీటిని అప్లయ్ చేయరు కదా, డ్రెయిన్స్ ద్వారా నీరు తీసుకొని పొలాలకు దీనిని అప్లయ్ చేస్తారా ?

శ్రీ టి. నాగేశ్వరరావు :— ఎక్కడయితే డ్రయినేజ్ లేక యిబ్బంది పడుతున్నారో, ఎక్కడ డ్రయినేజ్ అవసరం వున్నదో, ఆ ప్రాంతంలో దీన్ని విధించడం జరుగుతుంది.

Sri A. Dharma Rao :- The cess should be levied on the area which takes water from these rivers but the areas which does not take water from these rivers will not come under this. The Minister cannot go beyond the scope of the definition. ఇది చాలా తీవ్రమయినది. బిల్లులో వున్న యిలాంటి లొసుగులను క్లారిఫై చేయాలి.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి :— ఈ శిస్తును వసూలు చేస్తారా, లేదా ? హామీ యివ్వమనండి, అధ్యక్షా.

శ్రీ టి. నాగేశ్వరరావు:— డ్రయిన్ వల్ల ఉపయోగం ప్రతివారికి వుంటుంది. ఆ డ్రయిన్ ఆ ప్రాంతం వారికి ఉపయోగమా, కాదా అనే దాని మీద ఆధారపడి నిర్ణయం చేయడం జరుగుతుంది.

కొందరు గౌరవసభ్యులు :— వారు చెప్పేది అర్థం కావడం లేదండి.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి:— ఏ కెనాల్ నుంచి నీరు తీసుకుంటున్నారో, ఆ నీరు తీసుకుంటున్న పొలం కాకుండా ఆ ఏరియాలో వుండే మిగతా పొలాలకు శిస్తు వేస్తామంటున్నారు.

శ్రీ టి. నాగేశ్వరరావు :— ఏ ప్రాంతానికి డ్రయినేజ్ అవసరం వుంటుందో ఆ ప్రాంతంలో తీసుకొని, ఆ డ్రెయిన్ ఉపయోగం లేని ఏరియాలో ప్రవేశ పెట్టే ప్రశ్న లేదు.

(ఇంటరప్షన్స్)

ఒక గౌరవసభ్యుడు :— ఆ డెఫినిషన్ మార్చాలి.

శ్రీ ఎ. ధర్మారావు :— నాన్ డెల్టా ఏరియా డెఫినిషన్‌ను మినిష్టర్ గారిని చెప్పమనండి అధ్యక్షా.

The objects of the Government are not reflecting in the Bill.

శ్రీ తమ్మల నాగేశ్వరరావు :— అధ్యక్షా, డ్రెయిన్ ఎక్కడయితే ఉపయోగంగా వుందో అక్కడ, ఆ డ్రెయిన్‌ను బాగు చేయడం కోసం ఆ ప్రాంతంలోని రైతులపై వేసే శిస్తును ఆ ప్రాంతంలోని డ్రెయిన్‌కు ఉపయోగిస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, అలా ఉపయోగించడానికి ఈ ఆక్టులో ప్రొవిజన్ లేదు. ఎక్స్‌ట్రా పవర్స్‌ను గవర్నమెంట్ ఏమయినా యూజ్ చేస్తుందా ?

(జవాబు లేదు)

శ్రీ కె. బుచ్చయ్య చౌదరి :— వసూలైన సెస్సును మురికి పారుదలకు సంబంధించిన కార్యక్రమాలకే వినియోగించాలని వుంది కదా, అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

Sri Mohd. Jani :— What is meant by non-delta ?

శ్రీ టి. నాగేశ్వరరావు :— కృష్ణా, గోదావరి డెల్టా కాని ప్రాంతాలలో కూడా ఎక్కడయితే రైతులు ఇబ్బందులకు లోనవుతున్నారో, అక్కడ, ఈ బిల్లు ద్వారా న్యాయం చేయండని కోరుకున్న ప్రాంతాలలో ప్రవేశ పెట్టడం జరిగింది.

Mr. Deputy Speaker :— The question is—

"That the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 be taken into consideration."

( Pause )

The motion was adopted and the Bill was considered.

CLAUSE-2

15 p.m. Mr. Deputy Speaker :— There are no amendments to Clause-2.

The question is :

"Clause-2 do stand part of the Bill."

The motion was adopted and Clause-2 was added to the Bill.

CLAUSE-3

Sri P. Venkatapathi :— Mr. Deputy Speaker, I beg to move :

"That in sub-clause (1) of Clause 3 for the words "Rupees fifty" substitute the words "Rupees twenty five".

Mr. Deputy Speaker :- -Amendment moved.

The question is :

"That in sub-clause (1) of Clause 3 for the words "Rupees fifty" substitute the words "Rupees twenty five".

( Pause )

The amendment was negatived.

Sri P. Venkatapathi :- - Mr. Deputy Speaker, I beg to move :

"Add the following proviso at the end of sub-clause (1) of Clause 3.

"Provided that this cess shall not be levied on the ryots who hold less than five acres of land."

Mr. Deputy Speaker :-- Amendment moved.

The question is :

"Add the following proviso at the end of sub-clause (1) of Clause 3.

"Provided that this cess shall not be levied on the ryots who hold less than five acres of land."

The amendment was negatived.

Mr. Deputy Speaker :— The question is :

"That Clause 3 do stand part of the Bill."

( Pause )

The motion was adopted and Clause 3 wss added to the Bill.

CLAUSES 4 to 10.

Mr. Deputy Speaker:— There are no amendments to Clauses 4 to 10.

The question is

"That Clauses 4 to 10 do stand part of the Bill."

( Pause )

The motion was adopted and Clauses 4 to 10 were added to the Bill

CLAUSE–11.

Sri M. Omkar — Mr. Deputy Speaker, I beg to move

"After sub-section (1) of Clause 11 add the following new sub-section (2) and re-number the existing sub-section"

"(2) Notwithstanding any thing contained in sections 3 and 11 (1), all the small land holders who own upto one hectere of dry land shall be exempted from the drainage cess payable"

Mr. Deputy Speaker — Amendment moved

శ్రీ యం. ఓంకార్ :–క్లాజ్ 11 (ఎ) ఎగ్జంప్షన్ ఆర్ రిడక్షన్ ఆఫ్ డ్రెయినేజ్ సెస్ అని వుంది. ఏ సందర్భాలలో ఎవరెవరికి ఎలా ఎగ్జంప్ట్ చేసేది ప్రభుత్వం వారు యిందులో తెలిపారు. ఆ సందర్భంలోనే పేద వారి మీద భారం పడకుండ చేయాలని నేను రెండు సవరణలను ప్రతిపాదించాను. (1) కనీసం ఒక హెక్టార్ వరకు భూమి వున్నటువంటి రైతుల మీద ఈ భారం పడకుండా వారిని మినహాయించాలని. (2) దాన్ని ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను. ఒప్పుకో లేని పక్షంలో కనీసం ఒక్క ఎకరం వున్న వారినైనా మినహాయించండని పెట్టాము. కాబట్టి ఈ విషయంలో గవర్నమెంట్ వారు ఉదారంగా ముందుకు వచ్చి సవరణను అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

(No reply from the Minister)

Mr. Deputy Speaker. —The question is—

"After sub-section (1) of Clause 11 add the following new sub-section (2) and re-number the existing sub-section."

"(2) Notwithstanding anything contained in sections 3 and 11 (1), all the small land holders who own upto one hectere of dry land shall be exempted from the drainage cess payable."

The Amendment was negatived.

Sri M. Omkar then pressed for division and the House divided thus —Ayes-44

Noes-82

Nutral-1

Amendment was then declared lost.

Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 (L.A. Bill no. 6 of 1986) Passed.

Sri M. Omkar:—Sir, I beg to move:—

" After sub-Clause (1) of clause 11 add the following new sub-section (2) and re-number the existing sub-section."

"(2) Notwithstanding anything contained in sections 3 and 11 (1) all the small land holders who own upto one acre of dry land shall be exempted from the drainage cess payable".

Mr. Deputy Speaker :—Amendment moved.

The question is:—

"After sub-clause (1) of clause 11 add the following new sub-section (2) and re-number the existing sub-section."

" (2) Notwithstanding anything contained in sections 3 and 11 (1) all the small land holders who own upto one acre of dry land shall be exempted from the drainage cess payable",

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:—The question is:—

"That Clause 11 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 11 was added to the Bill.

Clauses 12 to 15 and Clause 1 Enacting Formula and Long Title.

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 12 to 15 and Clause 1 Enacting Formula and Long Title.

The question is:--

"That Clauses 12 to 15 and Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 12 to 15 and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri Tummala Nageswara Rao:—Sir, I beg to move :- -

"That the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 be passed."

Mr. Duputy Speaker; —Motion moved.

The question is :—

"That the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Bill, 1986 be passed."

The motion was adopted and the Bill was passed.

The Andhra Aradesh Agricultural Indebtedness (Relief) Bill, 1986. (L A. Bill No. 5 of 1986)

The Minister for Agriculture (Sri R. Rajagopala Reddy):—Sir, I beg to move:—

"That the Andhera Pradesh Agricultural Indebtedness (Relief) Bill, 1986 be taken into consideration."

Mr. Deputy Speaker:- Motion a moved.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు: — పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. ఇప్పుడు మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ ఋణ విమోచన బిల్లుకు సంబంధించి పెట్టిన ఉద్దేశాలు, కారణాలు చూస్తే ఇదివరకే 1977లో ఒక బిల్లు ఆమోదించబడి ఆచరించబడింది. దాని ప్రయోజనాలు వ్యవసాయ కార్మికులకు, ఆర్టిజాన్స్‌కి, సన్నకారు రైతులకు పొందుపరచబడి ఉన్నాయి అన్న విషయం ఒప్పుకున్నారు. ఇప్పుడు దానిని పొడిగిస్తున్నారా? లేకపోతే ఏ కారణం వల్ల మళ్ళీ బిల్లు తీసుకువచ్చారు? ఉద్దేశాలు సరిగా లేవు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:— ఆ విషయం క్లియర్‌గా స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో ప్రస్తావించడం జరిగింది. ఏనాడు ఆక్టు అయిందో, అంతకు పూర్వం 1976 డిశంబరులో ఆర్డినెన్స్ ఇష్యూ చేసి తీసుకు వచ్చామో అంతవరకు ఉన్న డెట్స్ అవన్నీ రిలీఫ్ అయి తరువాత ఉండవని చెప్పి ఒక ఉద్దేశం. అదే విధంగా 1977లో ఆర్డినెన్స్ తరువాత ఏక్టు చేసినా ఆనాటి వరకు ఉన్న డెట్స్ మాత్రమే. ఈ మధ్య కాలములో 10 సంవత్సరాలు ఈ బిల్లులో ఉద్దేశించబడింది.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు:—అది కాదు. 1977 నాటికి పేరుకొన్న కొన్ని వర్గాల అప్పులు.

Sri R. Rajagopala Reddy:—In the Statement of objects and reasons, it is very clearly stated." ... As the Andhra Pradesh Agricultural Indebtedness (Relief) Act, 1977 (Act 7 of 1977) as it stands does not cover the debts incurred by agricultural labourers, rural artisans or small farmers after the commencement of the said Act, it has been decided to apply the said Act of 1977 except section 4

thereof Mutatis Mutandis to the debts discharged as aforesaid and also to empower the Government to make such adaptations and modifications of the said 1977 Act and the rules made thereunder".

శ్రీ నర్రా రాఘవరెడ్డి.—నా అబ్జెక్షన్ రూల్ 94 క్రింద డెలిగేషన్ ఆఫ్ పవర్స్ ఇచ్చే మెమొరాండం ఇందులో లేదు. అందుకని ఈ బిల్లును ఇప్పుడు తీసుకోడానికి లేదు. దయచేసి మంత్రిగారు దీని గురించి చెప్పాలి.

Sri Mohd. Mukarramuddin:—Sir, it is not a correct statement. let the previous Act may be circulated among the Members.

Sri R. Rajagopal Reddy:--In sub-clause (1) of Clause 3, it is stated—

"... every debt borrowed or incurred during the period between the 29th December, 1976 and the date of such commencement including interest, if any, owing to any creditor by an agricultural labourer, a rural arsisan or a small farmer shall be deemed to be wholly discharged." క్లియర్ గా ఉంది. ఏ నాటికి యాక్ట్ అమలులోకి వచ్చిందో, అంత వరకూ ఉండే అప్పులకు ఉంది. ఈ మధ్య కాలంలో నాటికి వర్తించదు. 1–25 P.M.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— అధ్యక్షా, నేను చెప్పిన అబ్జెక్షన్ కి జవాబు రాలేదు. రూల్ 94 క్రింద మెమొరాండం ఇవ్వాలి. అది లేదు. లేకుండా బిల్లు చర్చించడానికి వీలులేదు. తమరు చెప్పండి. నియమావళి క్రింద అబ్జెక్షన్ రైజ్ చేసినప్పుడు దానిని క్లియర్ చెయ్యాలి. 94 సభా నియమం క్రింద...

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :—1977 లో యాక్ట్ చేసినప్పుడు ఆ పవర్స్ చట్టంలో ఉన్నాయి. కొత్తగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఆ డెలిగేటెడ్ ఆఫ్ పవర్స్ దానిలో ఉన్నాయి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—మెమొరాండం దానిలో పెట్టాలి. డెలిగేటెడ్ ఆఫ్ పవర్స్ దీనిలో చేర్చకుండా ఈ బిల్లు తీసుకోవడం కుదరదు.

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :—అధ్యక్షా, All the Provisions of the A.P. Agricultural Indebtedness (Relief) Act, 1977 (hereinafter in this section called "the said Act") exception 4...... అంటే అన్నీ ఎడాప్ట్ చేస్తున్నాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— సరే, మేము చేసిన అబ్జెక్షన్ ఏమంటే 1977 తరువాత 1986 వరకూ ఈ 9 సంవత్సరాలలో ఈ సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు సంబంధించిన పేరుకున్న అప్పులకు చట్టం వర్తించదు కనుక చేస్తున్నాము అన్నారు. పాత చట్టంలో ఏ లోపముంది ...

శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రవేశ పెట్టిన 20 పాయింట్ ప్రోగ్రాం క్రింద శాశ్వతంగాచేయాలని ఇది చేశారు. ఏ సెక్షన్‌లో లోపం ఉంది ? లీగల్ అబ్జెక్షన్ వచ్చిందా? కోర్టు కొట్టివేసిందా ? ఎవరైనా అభ్యంతరం తెలిపారా?

శ్రీ ఆర్. రాజగోపాల రెడ్డి :— అంత వరకూ ఉన్న వాటికి మాత్రమే వర్తిస్తుంది దాని అర్థం అదే.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి :— డిసెంబర్ 29 వ తేదీ, 1976 లో ఆర్డినెన్సు పెట్టి, 1977 లో చట్టం తీసుకొని రావడం జరిగింది. అదే కాకుండా తెలంగాణాకు సంబంధించిన - 1948 లో కానీ, 1956 లో కాని ఉమ్మడి మద్రాసు రాష్ట్రంకు సంబంధించిన చట్టం కానీ వాటిని సవరించి 1976 లో ఆర్డినెన్సు పెట్టి 1977 బిల్లు పెట్టారు. 1977 నుండి రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఫ్రం ద డేట్ ఆఫ్ ఆర్డినెన్స్ ఆ బిల్లు ఉద్దేశము. ఇది అమలులో ఉంది. అమలులో ఉన్న బిల్లును మరల ఈ శాసన సభకు తీసుకొని రావడం రాజ్యాంగ బద్ధం కాదు, ఎందుకు తెచ్చారు? బిల్లు అమలులో లేదా? కోర్టు ఎప్పుడైనా జడ్జిమెంటు ఇచ్చిందా? ప్రస్తుతం కాకున్నా రేపటికి ఏ అడ్వకేట్—జనరల్ ఒపీనియన్ అయినా తీసుకొని చెప్పమనండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఈ చట్టం చేసినంత వరకే ఆ ఫోర్స్ ఉంది. అంతకు ముందున్న అప్పులకే ఇది వర్తిస్తుంది. ఈ మధ్యకాలంలో అప్పులకు వర్తించదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—చట్టంలో ఆ పద్ధతి ఎక్కడ ఉందో చదివి వినిపించమనండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి:-ఇది ఏనాడు చేశారో అంత వరకే, తరువాత కాలానికి వర్తించదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ప్రభుత్వము, లా డిపార్టుమెంట్ సెక్రేటేరియట్ నిరంతరాయంగా పని చేసినది అనడంలో వాదన లేదు 1977 తరువాత 1986 వరకూ వర్తించడం అంటే చట్టంలో ఏ క్లాజు వల్ల వర్తించదు? కాంగ్రెసు పార్టీ వారు పెద్ద పని చేశామన్నారు. వీళ్ళు చేయలేదంటున్నారు? రేపు చర్చించుదాము.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—ఈ మధ్యకాలంలో వాటికి వర్తించదని ఈ బిల్లు తేవడం జరిగింది.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :—1977 కాపీలు సప్లయి చేయండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :—బిల్లులోనే ఉంది.

Sri Ch. Rajeswara Rao :—Sir, I invite the attention of the House to Section 3 (1) of the Bill.

"........ every debt borrowed or incurred during the period between the 29th December, 1976 and the date of such commencement including interest. if any. owing to any creditor by an agricultural labourer, a rural artisan or a small farmer shall be deemed to be wholly discharged" అని అన్నారు. ఆ చట్టంలో అలాగే పెట్టారు. ఆ చట్టంలో డేట్ ఆఫ్ కమెన్స్‌మెంట్ ఏమిటి? 1977లో డేట్ ఆఫ్ ప్రొమల్గేషన్, ఇంప్లిమెంటేషన్ ఏ డేట్? ఏ డేట్ వరకూ రద్దు చేశారు? అది చెప్పమనండి. వాట్ ఈస్ ది డేట్ ఆఫ్ ఎనౌన్స్‌మెంట్?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—దయచేసి వాయిదా వేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—సభ రేపు ఉదయం గం. 8-30 ని. లకు తిరిగి సమావేశం అగుటకు వాయిదా వేయబడినది.

(The House then adjourned till 8-30 a. m. on Wednesday, the 16th July, 1986.)

Appendix

# APPENDIX

## Report On The Decisions Of The Business Advisory Committee Taken At Its Meeting Held On 14th July, 1986

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 14th July, 1986 in regard to the Business to be transacted in the Assembly.

| | |
|---|---|
| 16–7–1986 (Wednesday) | Discussion on Drought situation in the State. |
| 17–7–1986 (Thursday) | -do- |
| 18–7–1986 (Friday) | 1. The Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1986.<br>2. The Andhra Pradesh Labour Welfare Fund Bill, 1986.<br>3. Private Members Business |
| 19–7–1986 (Saturday) | No Sitting |
| (20–7–1986) (Sunday) | Holiday |
| 21–7–1986 (Monday) | Discussion on Muralidhar Rao Commission Report |

The Committee also decided that the Assembly should adjourn at 11-00 a.m. every day for tea-break for fifteen minutes.